వాహిని
గత వారంలోని విశేషాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ f : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 119 పేజీలు: 10+4 వెల: 6.50

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 72.44% పోలింగ్

కాకతీయ కళాతోరణంపై ఎందుకంత చిన్నచూపు: కెటిఆర్

7లో

## లిక్కర్ స్కాం కెసిఆర్‌కు ముందే తెలుసు



### ఢిల్లీ హైకోర్టుకు సంచలన విషయాలు వెల్లడించిన ఇడి

### దళారులను ప్రగతి భవన్‌లో కెసిఆర్‌కు పరిచయం చేసిన కవిత

### కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి తెలంగాణ నాటి సిఎం కెసిఆర్‌కు ముందుగానే అన్ని విషయాలు తెలుసునని ఈడీ వెల్లడించిం ది. ఈ స్కాంకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు దళారులుగా వున్న గోరంట్ల బుచ్చిబాబు, అభిషేక్ నాయర్, సమీర్ మహేంద్రు, అరుణ్ రామచంద్ర పిళ్లైలను అప్పట్లో సిఎం నివాసంగా వున్న ప్రగతి భవన్‌లో కెసిఆర్‌కు కవిత పరిచయం చేశారని ఈడీ తరపు న్యాయవాదులు ఢిల్లీ హైకోర్టుకు వివరించారు. ఇందులో అన్ని విషయాలు నిజమేనని, ఎలాంటి పొరపాట్లు లేవని వీటిని గోపి కుమరన్ అనే నిందితుడు తన వాంగ్మూలంలో వెల్లడిం చినటున ఈడీ తరపు న్యాయవాదులు ఢిల్లీ హైకో ర్టుకు తెలిపారు. లిక్కర్ స్కాంలో కెసిఆర్‌తో భేటీకి సంబంధించిన అన్ని వివరాలను కుమరన్ వెల్లడించా డని న్యాయవాదులు వెల్లడించారు. ఈ స్కాం లో కవిత ము మ్మాటికి నిందితురాలేనని, రెండేళ్ల కాలం లో ఆమె 11 మొబైళ్లు వాడారని, అందులో నాలుగు >>2



కన్యాకుమారిలో

## ప్రధాని ధ్యానం

మూడు రోజులు పూర్తిగా ఆధ్యాత్మికం

**న్యూఢిల్లీ, మే 28:** లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని మోడీ తమిళనాడులోని కన్యా కుమారి వెళ్లనున్నారు. >>2

## హార్డ్ డిస్క్‌లు కెసిఆర్ ఫామ్‌హౌజ్‌లో?

### కెసిఆర్, కెటిఆర్, హరీష్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ ఎందుకు కోరరు?

### కీరవాణితో నాకేం సంబంధం.. అదంతా అందెశ్రీ ఇష్టం!

### తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలు

### ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే28:** అన్నింటికీ సిబిఐ దర్యాప్తు కావాలనే బిఆర్ఎస్ నేతలు కెసిఆర్, కెటిఆర్,హరీశ్‌రావు... ఫోన్ ట్యాపింగ్‌పై మాత్రం సిబిఐ విచారణ కోరరా? అని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీ లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. 'అధికారం మారాక జరిగి న బదిలీల్లో కొన్ని వస్తువులు మాయం అయ్యాయి. ఎవరు బాధ్యు లో తేల్చే క్రమంలో ట్యాపింగ్ అంశం బయటకు వచ్చింది. హార్ట్ డిస్క్‌లు, డేటా బ్యాకప్ ఎక్కడుందో అధికారులే తేల్చాలి. డేటా ఉందో లేదో ఎలా మాయం చేశారో అం తా విచారణలో తేలుతుంది. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్ట్ డిస్క్‌లు ఫామ్‌హౌజ్‌లో ఉన్నాయో. ఇంకా ఎక్కడ ఉన్నా యో విచారణ అధికారులు తేల్చాలని సిఎం అన్నారు. >>2



మంగళవారం ప్రజాభవన్‌లో తనిఖీలు జరిపిన బాంబు స్క్వాడ్

### ప్రజాభవన్‌కు బాంబు

## బెదరింపు

### బాంబు స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు

### ఫోన్ చేసిన వ్యక్తికోసం పోలీసుల అన్వేషణ

ప్రజా భవన్‌కు మంగళవారం బాంబు బెదరింపు వచ్చింది. ప్రజా భవన్‌లో బాంబు ఉందంటూ గుర్తు తెలియని ఆగంతకుడు కంట్రోలు రూమ్‌కు ఫోన్ చేసి చెప్పడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బాంబ్‌స్క్వాడ్,డాగ్ స్క్వాడ్‌లను రంగంలోనికి దింపారు. ప్రజాభవన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ తనిఖీలు నిర్వహించారు. బాంబు ఆనవాళ్లు లభించక పోవడంతో పోలీసులు ఫోన్ చేసిన ఆగంతకుని కోసం అన్వేషణ సాగిస్తున్నారు.

3లో

## ట్యాపింగ్‌లో మరో ఐపిఎస్!

### నాటి నిఘా విభాగం చీఫ్ నవీన్ చంద్ కూడా బాధ్యుడే

### అప్పటి అదనపు డిసిపి నారాయణ కూడా..

### మరో నిందితుడైన అదపు డిసిపి భుజంగరావు వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు

### బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేసిన అందరి ఫోన్లు ట్యాప్

### హైకోర్టు జడ్జిల ఫోన్లనూ వదల్లేదు



అదనపు డిసిపి భుజంగరావు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపిం గ్‌పై వివాదం మరింత ముదిరింది. ఈ కేసులో రెండున్నర నెలల క్రితం అరెస్టయిన నలుగురు నిందితుల వాంగ్మూలంలో రోజుకో సంచలన విష యాలు వెలుగు చూడసాగాయి. సోమవారం టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు వాంగ్మూల ం ఎంతటి సంచలనం రేపిందో తెలిసిందే. ఆయన తన వాంగ్మూలంలో నేరుగా నాటి సిఎం కెసిఆర్, నాటి మంత్రి హరీష్ రావు పేరును ప్రస్తావించడంతో పాటు వారి ఆదేశాల మేరకు తాము ఎవరెవరి ఫోన్‌లు ట్యాపింగ్ చేశామనేది వెల్లడించడం తెలిసిందే. ఇందులో ప్రతిపక్ష నేతల ఫోన్‌లతో పాటు జర్నలిస్టులు, అధికార పార్టీలో ది క్కార స్వరం వినిపించే వారి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆయన వెల్లడించడం దుమారం రేపడం విదితమే. దీంతో పాటు లిక్కర్ స్కాంలో నిందితురాలిగా వున్న తన కూతురు కవితను కాపాడేందుకుగానూ ఎంఎల్‌ఎల కొనుగోలు కేసులో బిజెపి అగ్రనేత బిఎల్ సంతోష్‌ను అరెస్టు చేయాలని రాష్ట్ర పోలీసు లను కెసిఆర్ పురమాయించా రని, సంతోష్‌ను అరెస్టు చేయడంలో పోలీసు లు విఫలమవడంతో కెసిఆర్ పోలీసులపై మండిపడ్డారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో తెలిపారు. రాధాకిషన్ రావు వా ంగ్మూలం రేపిన సంచలనం ఇలావుంటే మంగళవారం నాడు వెలుగు చూసిన మరో నిందితుడు అదనపు డిసిపి భుజంగరావు వాంగ్మూలంలో ఇంతకు మించిన సంచలన విషయాలు బహిర్గతమయ్యాయి. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి భుజంగరావు వాంగ్మూ లంలో అప్పట్లో నిఘా విభాగం అధిపతిగా వున్న నవీన్ చంద్‌తో పాటు సైబరాబాద్ ఎస్ఓటి అదనపు డిసిపిగా వున్న నారాయణ సహా మరికొందరి పేర్ల ప్రస్తావన వుంది. ఫోన్ ట్యాపింగ్ గురించి నాటి నిఘా విభాగం చీఫ్ నవీన్ చంద్‌కు కూడా తెలుసునని భుజంగరావు తన వాంగ్మూలంలో పేర్కొ నడంతో ఈ కేసులో తొలిసారిగా మరో ఐపిఎస్ అధికారి పేరు చేరినట్ల య్యింది. అప్పట్లో తాను నిఘా విభాగంలో రాజకీయవ్యవహారాలు చూసేవా డినని, ఎస్ఐబి విభాగంతో తనకు సంబంధం లేకున్నా ఒకే సామాజిక వర్గం అవడంతో ఆ విభాగం అధిపతి ప్రభాకర్‌రావు తనకు కొన్ని పనులు పురమా యించేవాడని తన వాంగ్మూలంలో వెల్లడించారు. అప్పట్లో తనతో సహా నిఘావిభాగంలో అనేక మంది, ఎస్ఐబి విభాగం సిబ్బంది యావత్తూ బిఆర్ ఎస్ నేతలకు అనుకూలంగా పనిచేశారని భుజంగరావు తన వాంగ్మూలంలో తెలిపారు. తాము సేకరించిన సమాచారంతో అదనపు డిసిపిగా వున్న తిరుపతన్న తన బృందంతో దాడిచేసి ప్రతిపక్ష నేతలకు >>2



### అవతరణ వేడుకలకు

## సోనియా

### ఢిల్లీలో భేటీ అయిన సిఎం రేవంత్

### ఆహ్వానాన్ని మన్నించారని వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే28:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కీ రోల్ పోషించారు. ఈ మేరకు జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకలను రావాల్సిందిగా ఆమెను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈమేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సోనియాగాంధీతో సమావేశమయ్యారు. అనంతరం మీడియా తో మాట్లాడిన ఆయన, రాష్ట్ర అవతరణ వేడుకలకు తెలంగాణ ప్రజల తరఫున సోనియాగాంధీని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వేడుకలకు వచ్చేందుకు సోనియా గాంధీ సూత్రప్రాయంగా అంగీకరించారని, మా అందరి తరఫున సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు పేర్కొన్నారు. సోనియా రాక కోసం కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని వెల్లడించారు. మా రాష్ట్ర అవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రజలకు గొప్ప పండుగ రోజు అని రేవం త్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు తెలంగాణ ప్రజల తరఫున సోనియా గాంధీని ఆహ్వానించానన్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులు అందరినీ వేడుకలకు ఆహ్వానిస్తున్నామని, ఆ జాబితాను రూపొందించాల్సిందిగా కోదండరామ్‌క బాధ్యతలు అప్ప గించామన్నారు. ఉద్యమకారులకు సముచిత గౌరవం దక్కుతుందని, ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి ఆవిర్భావ వేడుకలు అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రధాని నరేంద్రమోడీకి పాకిస్తాన్ గుర్తొస్తుందని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ప్రధాని పుట్టినరోజు వేడుకలకు ఎవరు వెళ్లారని ప్రశ్నించారు. మోదీ ఇష్టం మేరకు వెళ్లి పాక్ ప్రధానని కౌగలించుకున్నారని వ్యాఖ్యానించారు. ధరల పెరుగుదలౌ,నిరుద్యోగం, ఎస్సీ, >>2

### కేజ్రీవాల్ పిటిషన్ అత్యవసర విచారణకు 'సుప్రీం' నో

5లో



ఐజ్వాల్‌లో కూలిన క్వారీ దృశ్యం

## కూలిన క్వారీ

### 17 మంది దుర్మరణం

**ఐజ్వాల్, మే 28:** రాష్ట్రంలోని ఐజ్వాల్ జిల్లాలో ఒక రాళ్లక్వారీనుంచి చరియలు విరిగిపడటంతో 17 మంది చనిపోగా మరో ఆరుగురు ఈ క్వారీ మట్టికింద చిక్కుకు పోయారు. మిజోరమ్‌లో కుండపోతగా వర్షా లు కురుస్తుండటంతో స్టోన్‌క్వారీ కుప్ప కూలింది. మంగళవారం ఉదయం కూడా భారీ వర్షం కురియడంతో జిల్లాలో ఉన్న రాళ్లక్వారీలలో పెచ్చులు ఊడి కిందపడి పోతున్నాయి. ఉదయం ఆరుగంటలకు ఈప్రమాదం సంభవించింది. ఐజ్వాల్ పట్ట ణ దక్షిణం వైపున ఉన్న మెల్‌థమ్, హ్లీమెన్ ప్రాంతాల్లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. రేమాల్ తుపాను ప్రభావంతోనే ఈదుర్ఘటన జరిగిందని పోలీసులు ధృవీకరించారు. మిజోరమ్ డిజిపి అనిల్‌శుక్లామాట్లాడుతూ ఊడిపడిన మట్టిపెళ్లలకింద మరికొందరు చిక్కుకుని ఉంటారని, వారిని వెలికితీసే కృషిజరుగుతుందన్నారు. భారీ వర్షాలు సహాయక చర్యలకు విఘాతం కలిగిస్తున్నా యి. భారీ వర్షాలు రాష్ట్రంలోనిఅనేక చోట్ల కొండచరియలు విరిగిపడటానికికారణం అయ్యాయి. కనీసం ఇద్దరు ఈ వర్షపునీటి లో కొట్టుకునిపోయి ఉంటారని అంచనా వేసారు.క్వారీ కూలిన సంఘట నలో నాలుగేళ్ల బాలుడు, >>2

## బైక్‌ను ఢీకొన్న కర్ణాటక బస్సు

### ముగ్గురు మృతి, మక్తల్‌లో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సమీ పంలోని దండుమూల మలుపు వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువ కులు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే.. మక్తల్ నుంచి ఫొటో, వీడియో గ్రాఫర్స్ రాఘవేంద్రచారి(30), మున్నూరు వెంకటేష్(25) మరో యువకుడితో కలిసి ధన్వాడ మండలం పూసల్‌పాడ్ గ్రామంలో మరో వీడియో వీడియో గ్రాఫర్ రవి తల్లి అంత్యక్రియలకు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. >>2

## ఎసిబి వలలో 'ఆర్టీఎ'లు

### ఉమ్మడి పది జిల్లాల్లోని చెక్ పోస్ట్‌ల్లో తనిఖీలు

### పెద్ద మొత్తంలో నగదు సీజ్

### లారీ డ్రైవర్లుగా మారువేషంలో ఆపరేషన్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ డెకాయ్ ఆపరేషన్ చేపట్టింది. మంగళవారం ఏసీబీ అధికారులు మారువేషాల్లో వెళ్లి తనిఖీలు నిర్వహించారు. లారీ డ్రైవర్లుగా వేషం మార్చు కుని చెక్‌పోస్టుల దగ్గర తనిఖీలు చేపట్టారు. వాహనదారుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఏక కాలంలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలోని చెక్ పోస్టులలో తనిఖీలు నిర్వహించారు. నకిలీ ఇన్సూరెన్స్‌లు, ప్రైవేట్ వ్యక్తుల వసూళ్లపై ఫిర్యాదులు అందుతున్న క్రమంలో ఏసీబీ డీఎస్పీ ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని మలక్‌పేట, పాతబస్తీ బండ్లగూడ, టోలీచౌకి, నాగోల్, అత్తాపూర్, సిద్దిపేట, నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీఏ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో పోలీసులు దరఖాస్తుదారులను నిలిపివేశారు. మహబూబ్‌నగర్‌లోని ఆర్టీఏ ఆఫీసులో తనిఖీలు నిర్వహించిన అధికారులు ఐదుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం జిల్లా అశ్వారావుపేట చెక్ పోస్టు దగ్గర ఏసీబీ అధికారులు సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ల వేషంలో వెళ్లిన ఏసీబీ అధికారులను ఆర్టీసీ చెక్‌పోస్ట్ సిబ్బంది లంచం డిమాండ్ చేశారు. ఒక్కో వాహనం నుంచి అనధికారికంగా వందల రూపా యలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఆర్టీఏ కార్యాలయంలో సిబ్బంది వద్ద అక్రమంగా ఉన్న రూ.35 వేలు స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్‌లో అనధికారికంగా విధుల్లో ఉన్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసు కున్నారు. తెలంగాణ ఏపీ సరిహద్దు ప్రధాన చెక్ పోస్ట్ కావడంతో అశ్వారావు పేట చెక్ పోస్ట్ ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. వచ్చిన ప్రతీ వాహనం నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తిం చారు. అలాగే, ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరాజన చెక్ పోస్ట్ దగ్గర భారీ మొత్తంలో లెక్కల్లో లేని నగదును ఏసీబీ >>7



## ఇంటి పెద్ద ఖాతాలో లక్ష జమ చేస్తాం

### -డిప్యూటీ సిఎం భట్టీ

**హైదరాబాద్,మే28,ప్రభాతవార్త:** అదాని అంబానీల కు రూ.16లక్షల రుణమాఫీ చేశారని పేదల రైతులపై మాత్రం కఠిన తరమైన వ్యవసాయ చట్టాలతో మోడీ విరుచుకుపడుతున్నారని ఇండి యా కూటమి అధికారంలోకి రాగానే ఇంటి పెద్ద ఖాతాలో లక్ష రూపాయలు జమచేస్తామని డిప్యూ టీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు,నిరుద్యోగులకు మేలు చేస్తుందని మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరిద్ కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని కోట్కపుర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభకు భట్టి హజరైనారు. సభకు ముందు ప్రధాన అతిథిగా విచ్చేసిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కు డిప్యూటీ సిఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల కోసం పనిచేస్తుందని బిజెపి మాత్రం కొంతమందికార్పొరేట్ శక్తుల ప్రయోజనా లకోసం పనిచేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పేదల కోసం ఆలోచిస్తుందిబిజెపి ఇప్పటికి ఒక్క రూపాయి పేదలకు ఇవ్వలేదని ఆయన ఆరోపిం చారు. ఆదాని అంబానిలకు 16లక్షల కోట్ల రూపా యలు రుణమఫీ చేశారని ఆయన తెలిపారు.

### ఒక్కొక్క పసికూన రూ. 4.50 లక్షలు!

### 16 మందిని కాపాడి, అంతరాష్ట్ర ముఠాను అరెస్టు చేసిన రాచకొండ పోలీసులు

## అంగట్లో చిన్నారులు!

**హైదరాబాద్ (నేరెడ్‌మెట్) మే28 ప్రభాతవార్త:** చిన్నా రులను విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు రాచకొండ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. మంగళవారం రాచకొండ పోలీస్ కమీషనర్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ పోలీస్ >>2



మంగళవారం చిన్నారులను అప్పగిస్తున్న రాచకొండ సిపి తరుణ్ జోషి



తల్లిదండ్రులకు పిల్లలను అందజేసిన పోలీసులు



భారీ వర్షాల కారణంగా మంగళవారం గువాహతిలో నిలిచిపోయిన బోట్లు

## చంద్రబాబు నేడు విదేశాల నుంచి రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే28:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకోసం అలుపు ఎరగకుండా పనిచేసిన టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలింగ్ తర్వాత ఇటీవల ఆమెరికా తదితర దేశాల పర్యటనకు వెళ్లారు. ఇదే సమయంలో ఆయన తన కంటికి చికిత్స కూడా చేయించుకున్నారని సమాచారం. కాగా, తన విదేశీ యాత్రను ముగిం చుకుని బుధవారం ఉదయం 8-30 గంటలకు శంషాబాద్‌లోని విమానాశ్రయానికి చేరుకుంటున్నారు. రెండు,మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉండి జూన్ 1వ తేదీలోగా మళ్లీఏపికి వెడుతారని సమాచారం. కూటమిగెలుస్తుందని ధీమాతో ఉన్న ఆయన ప్రభుత్వం ఏర్పాట్లపై సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.

# ట్యాపింగ్‌లో మరో ఐపిఎస్!

>> తరలివెళ్లే డబ్బులను పట్టుకునేవాడని భుజంగరావు తెలిపారు. సమాచార సేకరణ తమపనికాగా ఆపరేషన్ అం తా తిరుపతన్నతో పాటు రాధాకిషన్ రావు చూసేవారని ఆయన వెల్లడించారు. ఇక అప్పట్లో సిఎంగా వున్న కెసిఆర్ ఏది చెబితే అదే చేసేవారమని, బిఆర్ఎస్ నేతలకు పూర్తిగా అనుకూలంగా పనిచేసేవారిమని, వారికి వ్యతిరేకంగా వున్న వారు, ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబీకులు, ఆఖరుకు పార్టీలో వుంటూ దిక్కార స్వరం వినిపిం చే వారు, జర్నలిస్టులు, విద్యార్థి నాయకుల ఫోన్లను పెద్ద సంఖ్యలో ట్యాపింగ్ చేశామని ఆయన తెలిపారు.
ట్యాపింగ్ వ్యవహారం అంతా అప్పట్లో ఎస్ఐబి డిఎస్‌పిగా వున్న ప్రణీత్ రావు చూసుకునేవాడని, ఆయనకు కొందరు సహకరించేవారని భుజంగరావు తన వాంగ్మూలంలో తెలిపారు. బిఆర్ఎస్ నేతలకు అనుకూలంగా అనేక భూ సెటిల్మెంట్లు చేశామని, ఆ పార్టీకి అనుకూలంగా పారిశ్రామికవేత్తలను, వ్యాపారులను బెదిరించి వందల కోట్ల రూపాయలను బలవంతంగా వసూలు చేశామని భుజంగ రావు తన వాంగ్మూలంలో తెలిపారు. రియల్టర్ సంధ్యా శ్రీధర్ రావును బెదిరించి అతనిచేత బిఆర్ఎస్‌కు అనుకూలంగా 13 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లను కొ నిపించామ ని భుజంగరావు వెల్లడించారు.
ఇతనితో పాటు పలువురు వ్యాపారులు, రియల్టర్లు, పారిశ్రామికవే త్తలను బెదిరించి భారీగా వసూళ్లకు పాల్పడి వారంతా బిఆర్ఎస్‌కు అనుకూలంగా వుండేలా చూశామని, మాట వినకపోతే తప్పుడు కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేస్తామని హెచ్చరించామని ఆయన తన వాంగ్మూలంలో తెలిపారు.
ఇదే సమయంలో బిజెపి, కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా వుండే వారిపై నిరంతరంగా నిఘా వుండేదని, వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే వారిపై నిఘా వుంచి, దాడులు చేసేవారిమని, వారి వాహనాలను ట్రాక్ చేసేవారమని భుజంగరావు తన వాంగ్మూలంలో వెల్లడించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ల లీకే జి ఘటనలో కెసిఆర్, కెటిఆర్‌లను విమర్శించిన వారి ఫోన్‌లను ట్యాపింగ్ చేసి వారిని బెదిరించామని ఆయన తెలిపారు. ఇక ఇదంతా ఒక ఎత్తయితే ఎన్నికల సమ యంలో ప్రతిపక్ష నేతల ఫోన్‌ల ట్యాపింగ్ కోసం 2023 పోల్ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి గిట్టని వారి ఫోన్‌లను ట్యాపింగ్ చేశామని, ఆఖరుకు హైకోర్టు జడ్జిల ఫో న్‌లను ట్యాప్ చేశామని భుజంగరావు వెల్లడించారు.
2017లో జరిగిన బల్దియా ఎన్నికలతో పాటు ఆ తరువాత రాష్ట్రంలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లోనూ ఫోన్ ట్యాపింగ్ చేశామని భుజంగరావు తెలిపారు. అప్ప ట్లో ప్రతిపక్ష నేతలు అందరి ఫోన్లను ట్యాపింగ్ చేశామని, ఈ విషయంలో మీడియా అధినేత శ్రవణ్ రావు ఇచ్చిన నంబర్లను కూడా ట్యాపింగ్ చేయడం జరిగిందని భుజంగరావు తన వాంగ్మూలంలో తెలిపారు. శ్రవణ్ రావు ను పోలీసు అధికారులకు నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు పరిచయం చేశారని, అతను ఇచ్చిన ఫోన్లను ట్యాపింగ్ చేయాలని ఆయన చెప్పేవారని భుజంగరావు తెలిపారు. హుజూరాబాద్, దుబ్బాక ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయిన తరువాత మునుగోడులో ఎలాగైనా గెలవాలని నాటి సిఎం కెసిఆర్ నిర్ణయించడంతో అప్పట్లో బిజెపి నేతలతో పాటు కాంగ్రెస్ నేతల ఫోన్‌లను వరుసగా ట్యాపింగ్ చేయడంతో పాటు వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసి, వారికి డబ్బులు అందకుండా చూశామని, ఇదే సమయంలో పోలీసు వాహనాలలో ఓఆర్ఆర్ మీదుగా బిఆర్ఎస్ నేతలను నగదు అందించామని భుజం గరావు తెలిపారు. ఈ వ్యవహారమంతా నాటి నిఘా విభాగం అధిపతి నవీన్ చంద్‌కు కూడా తెలుసునని ఆయన తన వాంగ్మూలంలో తెలిపారు. ఇక దీని తరువాత మొయినాబాద్ ఫాం హౌస్‌లో జరిగిన ఎంఎల్ఎల కొనుగోలు వ్యవహారం అంతా ముందుగా పక్కా పథకం ప్రకారం చేశామని, ఈ ఆపరేషన్ సైబరాబాద్ ఎస్ఓటి పో లీసుల కనుసన్నలలోనే జరిగిందని, దీనికి అప్పటి అదనపు డిసిపి నారాయణ నేతృత్వం వహించాడని భుజంగరావు తన వాంగ్మూలంలో వెల్లడించారు. ఇక బిఆర్ఎస్‌ను మూడవసారి ఎన్నికల్లో గెలిచేలా అన్ని అడ్డదారులు తొక్కామని, ఆఖరుకు కామారెడ్డిలో కెసిఆర్ గెలుపొందాలని నానా చండాలం పనులు చేశామని భుజంగరావు తన వాంగ్మూలంలో తెలిపారు. అప్పట్లో కామారెడ్డిలో కెసిఆర్‌ను విమర్శించిన వారు, వ్యతిరేకించిన వారిని ఎవరినీ వదలలేదని, అందరి ఫోన్లను ట్యాపింగ్ చేసి ఇబ్బంది లకు గురిచేశామని ఆయన వెల్లడించారు. ఇక అసెంబ్లీ ఎన్నికల సమయం వేళ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న రాధాకిషన్ రావును ఎన్నికల సంఘం బదిలీ చేసి ఆయన స్థానంలో నితికా పంత్‌ను నియమించిందని, ఆమెపైనా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఒత్తిడి చేశాడని, అయి తే ఆమె వీటిని ఖాతరు చేయలేదని భుజంగరావు తన వాంగ్మూలంలో తెలిపారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్ బిఆర్ఎస్ నేతల సిఫార్సులతో పాటు ప్రభాకర్ రావు ఒత్తిడిని పట్టించుకోక పోవడంతో సైబరాబాద్ ఎస్ఐటితో పనులు చక్కబెట్టామని ఆయన వెల్లడించారు.

# లిక్కర్ స్కాం కెసిఆర్‌కు ముందే తెలుసు

>> ఫోన్ల ఆధారాలను ధ్వంసం చేశారని ఈడీ తరపు న్యాయవాదులు తెలిపారు. లిక్కర్ స్కాంలో ఈడీ, సిబిఐ కేసుల్లో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో మంగళవారం వాదనల స ందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు ఢిల్లీ హైకోర్టులో తమ వాదనలు వినిపిస్తూ ఈ గోల్‌మాల్‌లో కవిత పాత్ర గురించిన అన్ని వివరాలను కోర్టు ముందుంచారు. కాగా తనపై ఈడీ, సిబిఐ నమోదు చేసిన కేసుల్లో వెంటనే బెయిల్ ఇవ్వాలని కవిత వేరు వేరుగా దాఖలు చేసిన రెండు పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో రెండు రోజులుగా వాదనలు జరుగుతుండడం తెలిసిందే. దీనిపై కవిత తరపు న్యాయవాది సోమవారం నాడు వాదనలు వినిపించడం తెలిసిందే. కవితపై ఈడీ, సిబిఐ నమోదు చేసిన కే సుల్లో ఎలాంటి ఆధారాలు లేవని తన క్లయింట్‌కు వెంటనే బెయిల్ ఇవ్వాలని ఆయన వాదించారు. కాగా మంగళవారం నాడు ఈడీ తరపు న్యాయవాది జోహెబ్ హు స్సేన్‌తో పాటు ఇతర న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ లిక్కర్ స్కాంలో కవిత ప్రధాన నిందితురాలని, ఆమెకు అన్ని విషయాలు తెలుసునని, దీనికి సంబం ధించిన వివరాలు ఆమె తండ్రి కెసిఆర్‌కు కూడా తెలుసునని, అయితే తనకేమి తెలియదన్నట్లు కవిత నటిస్తున్నారని వాదించారు. ఈ స్కాంలో అక్రమంగా వచ్చిన సొ మ్ములో కవితకు కూడా కొంత భాగం చేరిందని, దీనికి సంబం ధించిన అన్ని ఆధారాలు దర్యాప్తు సంస్థల వద్ద వున్నాయని వారు కోర్టుకు తెలిపారు. దీనికి సంబంధి ంచిన వాట్సాప్ చాట్స్‌ను ఆయన కోర్టుకు సమర్పించారు. లిక్కర్ స్కాంలో సంపాదించిన సొమ్మును కవిత ఇండియా హెడ్ ఛానల్‌లో పెట్టుబడిగా పెట్టారని, ఫోన్లలో డేటాను ధ్వంసం చేశారని, విచారణకు ముందే ఫోన్‌లలోని సాక్ష్యాలను ధ్వంసం చేశారని ఈడీ తరపు న్యాయవాదులు తెలిపారు. డిజిటల్ డేటా ధ్వంసంపై పొంతనలేని స మాధానాలు ఇచ్చారని, విచారణకు ఆమె ఎంతమాత్రం సహకరించలేదని వారు తెలిపారు. ఇక కవిత అరెస్టు సూర్యాస్తమయానికి ముందుగానే జరిగిందని, ఎక్కడా నిబంధనల ఉల్లంఘనలు జరగలేదని, ఈ కేసులో ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదని వారు వాదించారు. కాగా ఇదే కేసులో సిబిఐ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ మద్యం విధానంపై కవితను కలవాలని కేజ్రీవాల్ మద్యం వ్యాపారులకు చెప్పారని, ఈ స్కాంలో వచ్చిన సొమ్ము భూములు, హవాలా మార్గం ద్వారా బదిలీ అయ్యిందని కోర్టుకు తెలిపారు. ఈ స్కాంలో కవిత పాత్ర వుందనడానికి అనేక ఆధారాలు వున్నాయని, అందుకే ఆమెను అరెస్టు చేశామని, ఆమె తరపు న్యాయవాది వాదనల్లో ఎంతమాత్రం పసలేదని సిబిఐ తరపు న్యాయవాది వాదించారు. కేవలం రాజకీయ నాయకురాలు, మహిళ అయినంత మాత్రానా బెయిల్ ఇవ్వాల్సిన అవస రం లేదని, ఈ కేసులో ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, ఆధారాలను ధ్వంసం చేస్తారని సిబిఐ తరపు న్యాయవాది వాదిం చారు. ఈ వాదనల తరువాత కవిత బెయిల్ పిటిషన్లపై న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పు రిజర్వ్ చేశారు.

## కవిత బెయిల్ కేసులో కెసిఆర్ ప్రస్తావన లేదు
### -న్యాయవాది మొహిత్‌రావు



న్యాయవాది మొహిత్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే28:** ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటీషన్‌పై వాదనల సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కెసిఆర్ పేరును ప్రస్తావన తేలేదని కవిత తరపు న్యాయవాది మోహిత్‌రావు తెలిపారు. ఈడీ రిపోర్ట్‌లో ఎక్కడ కూడా కెసిఆర్ పేరు రాయలేదని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం కేసులో కొందరు కావాలనే కెసిఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వాదనల సందర్భంగా ఈడీ మాగుంట రాఘవ వాంగ్మూలాన్ని ప్రస్తావించిందని, రాఘవ తన తండ్రి గురించి ప్రస్తావించారని, వాంగ్మూలంలో తండ్రి శ్రీనివాస్‌ల రెడ్డికి లిక్కర్ కేసులో ఉన్న వారిని పరిచయం చేశారని చెప్పారని తెలిపారు. శ్రీనివాసులు రెడ్డిని కెసిఆర్ పేరుకు అన్వయించి వార్తలు ప్రసారం చేయడం సరికాదని హితవు పలికారు.

# హార్డ్ డిస్కులు కెసిఆర్ ఫామ్‌హౌజ్‌లో?

>> జాతీ వ్యతిరేక శక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేయవచ్చునని పేర్కొన్నారు. కాగా, ఎలాపడితే అలా తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని, ఇంకా రివ్యూ చేయలేదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ ట్యాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు ఆయనతో చర్చించేది ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రాచరిక వ్యవస్థకు తావులేదు. తెలంగాణ అంటే త్యాగాలు,పోరాటాలు... అవి గుర్తుకు వచ్చేలా రాష్ట్రం చిహ్నం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి రూపకల్పన బాధ్యతను అందెశ్రీకి అప్పగించామని తెలిపారు. ఎవరితో సంగీతం సమకూర్చుకుంటారనేది ఆయన నిర్ణయానికే వదిలేసామని తెలిపారు. కీరవాణి వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వెల్లడించారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీదేనని పేర్కొన్నారు. తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర చిహ్నంలో రాచరిక పోకడలు ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అందుకే రాచరికం ఆనవాళ్లు లేకుండా తెలంగాణ అధికార చిహ్నం ఉంటుందన్నారు. సమ్మక్క,సారక్క,నాగోబా జాతర స్ఫూర్తి ప్రతీకలకు అద్దం పట్టేలా ఈ చిహ్నం ఉంటుందన్నారు. రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా పాలన కొనసాగుతోందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ పాలనలో ప్రత్యర్థి పార్టీలకు విమర్శించే అవకాశం కూడా ఇవ్వడం లేదని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యలపై నిపుణుల సలహాలు తీసుకుంటామని, ఆ నేవదిక ఆధారంగానే ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం అక్కడ నీటిని నిల్వ చేసి విడుదల చేసే పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, 52 టిఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయని, వాటి విద్యుత్ బిల్లులన్నీ మా ప్రభుత్వం చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరిగింని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. విద్యుత్ కోతలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవాంతరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత విద్యుత్‌కు సంబంధించిన అన్ని విషయాలు వివరిస్తామని సిఎం రేవంత్ తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీస్ అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదన్నారు.




మంగళవారం న్యూఢిల్లీలోని ఔటర్ రింగ్‌రోడ్డులో జరిగిన ప్రమాదంలో ధ్వంసమైన బస్సు

# అంగట్లో చిన్నారులు!

>> కమీషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ మేడిపల్లి ఫీర్జాదీగూడకు చెందిన శోభారాణి, చెంగిచెర్ల ప్రాంతానికి చెందిన హేమలత అలియస్ స్వప్న, మేడిపల్లి ప్రాంతానికి చెందిన షేక్ సలీమా, ఘట్‌కేసర్ ప్రాంతానికి చెందిన బండారి హరి హరచేతన్ అలియస్ హరి, బండారి పద్మ, విజయవాడకు చెందిన బలగం సరోజ, ముదావత్ శారద, పాతన్ ముంతాజ్ అలియస్ హసీన, అనురాధ, కుషాయిగూడ ప్రాంతానికి చెందిన యాట మమతలు కలసి చిన్నారులను విక్రయించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. వీరిలో కొంతమంది చిన్నారులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు తెఇపారు. నాలుగు రోజుల క్రింద ఫీర్జాదిగూడలో రూ. 4.50లక్షలకు ఆర్.ఎం.పి డాక్టర్ శోభారాణి ఒక శిశువును విక్రయించడంతో అనుమానం వచ్చిన పోలీసులు ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠా గుట్టు బండారం బయటపడింది. మొత్తం 16మంది చిన్నారులను విక్రయించినట్లు తెలిపారు. ఈ ముఠాతో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లును మొత్తం 8మందిని ఆరెస్టు చేసినట్లు సీపి తరుణ్ జోషి పేర్కొన్నారు. సంతానం లేని వారినే టార్గెట్ చేస్తూ చిన్నారులను విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతర రాష్ట్రాలైన ఢిల్లీ, పూణె నుంచి చిన్నారులను తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ, పూణెలో ఉన్న ముఠా సభ్యులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంపినట్లు తెలిపారు. చిన్నారులను వారి తల్లిదండ్రుల నుండి రూ. 50వేలకు కొనుగోలు చేసి రూ. 1.80లక్షల నుండి రూ. 5.50లక్షలకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. నెండ నుండి రెండున్నర యేళ్ళ పిల్లలను విక్రయించడం జరుగుతుందన్నారు. తమ చిన్నారులను దొంగిలించి విక్రయానికి పాల్పడ్డ ముఠా సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.తమ చిన్నారులను తమకు ఇవ్వాలంటూ పోలీస్ కమీషనరేట్ కార్యాలయం ముందు ఆందోళన చేసారు. పిల్లలని ఫోటోలు తీసుకొని ఇస్తామని చెప్పిని పోలీసులు వినకుండా చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించారని పిల్లలను పెంచుకున్న తల్లిదండ్రులు విలపిస్తున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/05/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 277804
2nd Prize Rs.7000/- 93705
3rd Prize Rs.3500/-
10669 25160 26712 43050 58369
60129 76455 78282 84461 96707
4th Prize Rs.200/-
0147 0922 1409 2060 3511 4704 5579
7102 8861 9162
5th Prize Rs.100/-
2232 2630 3959 4040 6070 6986 7739
8507 8586 8973
6th Prize Rs.50/-
0145 1238 2949 4365 6516 7624 9018
0269 1263 2980 4375 6585 7686 9049
0285 1337 2995 4377 6714 7721 9370
0399 1416 3315 4466 6715 7741 9516
0465 1475 3368 4477 6815 7808 9544
0565 1583 3406 4505 6859 7877 9649
0582 1594 3500 4724 6928 7980 9697
0709 1819 3656 4776 6950 8084 9865
0731 1934 3678 5322 7186 8146 9869
0866 2190 3735 5739 7270 8206 9882
0937 2234 3755 5801 7331 8417
0941 2463 3868 6040 7403 8731
1226 2640 4068 6075 7451 8811
1228 2699 4113 6085 7555 8821
1232 2852 4281 6312 7576 8892

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 598497
2nd Prize Rs.7000/- 47244
3rd Prize Rs.3500/-
44918 46019 46503 47416 55920
62748 71493 72698 78839 98753
4th Prize Rs.200/-
1582 1761 1849 2614 2886 3866 4360
7411 7827 8405
5th Prize Rs.100/-
0205 0206 0298 1909 2004 4237 5369
6347 6718 9512
6th Prize Rs.50/-
0028 1831 3437 4301 6130 7502 8985
0406 2082 3453 4511 6185 7563 9017
0608 2119 3467 4757 6273 7661 9202
0678 2241 3604 4935 6371 7966 9224
0912 2271 3624 4980 6391 8018 9563
1024 2542 3651 5063 6420 8067 9572
1025 2670 3683 5125 6508 8224 9789
1028 2686 3691 5177 6598 8272 9811
1132 2713 3806 5306 6709 8279 9823
1229 3060 3821 5333 6856 8302 9883
1288 3084 3972 5774 7003 8404
1430 3210 3981 5801 7017 8528
1548 3289 4093 5855 7125 8663
1724 3306 4101 5912 7315 8899
1780 3416 4251 5985 7334 8930

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/05/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 145146
2nd Prize Rs.7000/- 54590
3rd Prize Rs.3500/-
01448 09133 17643 20936 21173
22782 29436 50022 63660 86800
4th Prize Rs.200/-
0318 2828 3003 3512 4791 5194 5266
7563 8144 8781
5th Prize Rs.100/-
1674 4919 4966 5371 6606 7013 8837
9211 9552 9683
6th Prize Rs.50/-
0013 0720 1810 3344 5361 7063 9314
0088 0791 1900 3354 5602 7162 9423
0141 0811 1904 3420 5707 7406 9428
0226 0861 1932 3530 5931 7585 9472
0301 0896 2093 3570 6232 7593 9481
0383 1121 2317 3607 6357 7960 9572
0399 1139 2356 3999 6419 8059 9694
0409 1180 2521 4141 6585 8229 9699
0421 1336 2543 4194 6636 8260 9762
0454 1436 2648 4376 6746 8459 9977
0522 1555 2690 4790 6759 8650
0548 1563 2691 4802 6782 9065
0635 1668 2826 4804 6925 9168
0692 1706 2986 5067 6936 9205
0702 1776 3225 5232 7040 9300

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 679612
2nd Prize Rs.7000/- 19404
3rd Prize Rs.3500/-
04274 22283 23641 30620 35360
39284 48242 62800 74326 78553
4th Prize Rs.200/-
0130 2784 3883 3975 4028 4313 4977
5103 6971 8699
5th Prize Rs.100/-
0917 1239 1621 2381 5598 6796 7451
7487 9112 9836
6th Prize Rs.50/-
0377 2003 2735 4148 5428 6389 8374
0445 2005 2753 4174 5505 6404 8377
0539 2080 2804 4382 5565 6440 8883
0836 2188 2923 4441 5569 6530 8930
1038 2221 3214 4448 5643 6531 9010
1087 2409 3262 4643 5712 6631 9281
1135 2437 3397 4871 5752 6736 9313
1172 2459 3402 4909 5788 6766 9564
1189 2475 3412 5001 5867 7055 9565
1332 2499 3628 5029 5908 7106 9820
1592 2511 3773 5217 6113 7145
1659 2588 3832 5223 6284 7257
1720 2628 3849 5291 6290 7288
1751 2661 3985 5347 6315 7657
1872 2670 4095 5384 6356 7691

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/05/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 556710
2nd Prize Rs.7000/- 96736
3rd Prize Rs.3500/-
04435 06595 09844 48788 61731
69168 74872 77183 77550 96291
4th Prize Rs.200/-
0028 0422 1081 1990 3378 4553 4821
5620 6874 8116
5th Prize Rs.100/-
0367 0391 1101 3056 3301 5268 7844
8983 9365 9740
6th Prize Rs.50/-
0085 2106 3204 4711 6383 8022 8995
0123 2152 3310 4882 6451 8037 9192
0326 2213 3452 4896 6470 8060 9446
0478 2318 3576 5005 6581 8072 9469
0633 2431 3600 5083 6645 8241 9516
0806 2523 3670 5090 6867 8257 9557
0900 2602 3822 5274 6941 8401 9691
1070 2627 3861 5783 7131 8479 9787
1144 2634 3900 5911 7287 8541 9807
1161 2769 3993 5974 7405 8651 9839
1283 2836 4453 6074 7410 8695
1360 2867 4612 6109 7586 8841
1590 2912 4635 6119 7737 8874
1879 3062 4645 6147 7807 8891
2069 3185 4677 6282 7893 8973

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 859277
2nd Prize Rs.7000/- 03193
3rd Prize Rs.3500/-
01071 08297 23933 30125 44801
48579 49350 62541 80564 98400
4th Prize Rs.200/-
0053 0136 0539 0982 2741 3194 4335
4601 7218 8008
5th Prize Rs.100/-
2817 2898 3919 4036 4847 6389 8900
9374 9498 9507
6th Prize Rs.50/-
0134 2041 2807 3653 6112 7802 9017
0140 2122 2827 3735 6171 7841 9128
0212 2164 2854 4265 6343 7877 9245
0401 2199 2867 4301 6360 7886 9575
0489 2243 3040 4360 6518 7903 9585
0702 2247 3131 4466 6559 7940 9670
0760 2430 3209 4469 6754 7983 9682
0782 2478 3268 4519 6834 8295 9743
0788 2485 3303 4720 7049 8307 9900
0900 2535 3352 5049 7264 8403 9912
1073 2557 3463 5647 7294 8541
1503 2628 3478 5769 7417 8637
1753 2682 3481 5789 7508 8712
1914 2712 3519 5797 7524 8783
1986 2739 3573 6045 7587 8930

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/05/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 219254
2nd Prize Rs.7000/- 24889
3rd Prize Rs.3500/-
15405 26975 27469 39034 39175
59263 62557 67938 74425 87144
4th Prize Rs.200/-
1064 1779 2592 4213 4256 6276 7081
7741 8005 9900
5th Prize Rs.100/-
0650 0691 1090 4871 4985 6039 6443
7291 8092 9088
6th Prize Rs.50/-
0089 1420 3116 4569 5859 7306 9007
0363 1430 3199 4583 5869 7397 9408
0402 1575 3217 4858 5911 7509 9465
0410 1683 3327 4879 6025 7510 9467
0723 1797 3354 5140 6195 7706 9489
0782 1823 3748 5284 6227 7801 9497
0902 1852 3859 5332 6250 7912 9537
0916 1913 4020 5395 6327 7922 9708
1010 2063 4028 5397 6361 7978 9724
1030 2154 4086 5505 6590 8061 9962
1044 2174 4177 5521 6701 8079
1268 2502 4302 5604 6866 8109
1354 2556 4414 5708 6899 8202
1379 2962 4503 5723 6914 8547
1401 3047 4535 5856 7087 8957

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 672429
2nd Prize Rs.7000/- 28924
3rd Prize Rs.3500/-
00804 00986 37974 47210 59656
67297 81245 87409 88312 92967
4th Prize Rs.200/-
1756 1939 5234 5262 5301 5561 5936
5986 8820 9425
5th Prize Rs.100/-
2511 4745 4951 5041 5289 6378 6582
6726 8799 9606
6th Prize Rs.50/-
0299 1624 2944 4783 5528 6898 8501
0303 1635 2955 4846 5544 7035 8529
0394 1643 2958 4923 5623 7086 8600
0421 2013 2968 4957 5655 7197 8797
0443 2018 3015 5054 5662 7229 9087
0502 2051 3129 5086 5731 7550 9226
0739 2066 3401 5110 5957 7592 9413
0838 2150 3405 5172 6058 7748 9517
0859 2191 3721 5315 6302 7835 9677
0899 2283 3731 5372 6343 7877 9950
0946 2377 4015 5381 6449 8011
1122 2388 4233 5390 6655 8025
1174 2528 4292 5401 6806 8356
1434 2774 4479 5412 6840 8373
1503 2809 4767 5502 6870 8408

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/05/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 622362
2nd Prize Rs.7000/- 36899
3rd Prize Rs.3500/-
14575 21154 28132 50591 55864
67212 82924 92712 93531 99158
4th Prize Rs.200/-
1008 1062 1460 4345 4419 5011 5869
5881 6144 9058
5th Prize Rs.100/-
0592 1831 4484 5325 5412 6224 7283
8005 8063 9127
6th Prize Rs.50/-
0074 2191 3439 5180 6426 8328 9248
0098 2308 3500 5224 6442 8337 9297
0502 2406 3568 5225 6532 8433 9435
0758 2457 3632 5233 6587 8565 9453
0833 2489 3658 5373 6628 8634 9508
0837 2564 3691 5374 6634 8675 9610
1424 2618 3908 5786 6676 8700 9621
1507 2700 3934 5913 7028 8822 9647
1543 2749 4229 6007 7186 8877 9698
1717 2886 4319 6022 7285 8949 9999
1870 2888 4495 6082 7381 9046
1908 3033 4676 6114 7382 9068
2025 3109 4883 6170 7494 9084
2080 3151 4917 6198 7949 9150
2082 3403 5131 6203 8167 9191

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 358815
2nd Prize Rs.7000/- 47601
3rd Prize Rs.3500/-
01342 03893 05924 06350 29035
42518 45392 73716 78185 95535
4th Prize Rs.200/-
2442 2709 3021 3182 3520 4569 4812
5156 6702 9346
5th Prize Rs.100/-
0519 1256 2504 3365 5182 5914 7605
7942 8777 8991
6th Prize Rs.50/-
0047 1226 3388 4398 5728 7405 8623
0096 1244 3623 4461 5734 7413 8766
0206 1268 3625 4601 5739 7416 9082
0448 1334 3659 4702 5896 7496 9121
0483 1363 3703 4958 5941 7563 9209
0607 1432 3722 5044 6075 7730 9278
0634 1807 3750 5181 6077 7748 9362
0722 1880 3780 5242 6178 7799 9642
0815 1997 3792 5277 6278 7959 9659
0867 2148 4152 5296 6829 7973 9839
0885 2175 4197 5329 6845 8045
1050 2263 4244 5397 7093 8199
1095 2393 4302 5436 7248 8241
1171 2733 4333 5475 7325 8395
1214 2754 4390 5698 7392 8443

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/05/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 262141
2nd Prize Rs.7000/- 73825
3rd Prize Rs.3500/-
16307 27401 27831 49301 51463
62783 73230 84310 95123 95807
4th Prize Rs.200/-
1692 2905 3378 3459 4062 4171 7194
7825 8569 9302
5th Prize Rs.100/-
0105 2089 2918 3163 3945 4067 5133
5939 6971 9582
6th Prize Rs.50/-
0002 1444 3135 5118 6975 8302 9157
0480 1673 3161 5131 7007 8358 9185
0579 1733 3216 5215 7264 8445 9229
0636 1741 3332 5290 7275 8507 9310
0662 1831 3433 5503 7307 8519 9469
0810 1839 3575 5515 7341 8582 9519
0891 2098 3629 5595 7391 8655 9539
0929 2225 3658 6041 7414 8737 9661
0969 2275 3725 6164 7494 8790 9854
1111 2281 3809 6313 7875 8791 9952
1147 2307 4242 6455 7888 8818
1197 2333 4257 6472 8177 8830
1211 2659 4680 6678 8180 8860
1228 2930 4721 6743 8225 8904
1314 3000 5080 6915 8266 9081

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 859899
2nd Prize Rs.7000/- 94971
3rd Prize Rs.3500/-
15337 15519 26896 37638 48954
59153 61757 72732 83715 94382
4th Prize Rs.200/-
0494 0858 2365 2531 3075 4444 4974
6283 8173 9070
5th Prize Rs.100/-
1740 3184 3652 4133 4982 6002 7014
8677 8990 9435
6th Prize Rs.50/-
0157 1123 2960 4223 5412 7546 9388
0386 1130 3109 4254 5413 7569 9406
0533 1135 3128 4264 5532 7641 9626
0588 1143 3168 4292 5737 7705 9642
0613 1165 3283 4453 5895 7720 9813
0625 1751 3402 4477 6148 7725 9821
0628 1814 3434 4811 6273 7851 9832
0633 1883 3603 4857 6334 8036 9906
0699 1936 3721 4871 6350 8129 9921
0846 2183 3801 4888 6551 8207 9986
0851 2618 3851 5004 6576 8251
0900 2780 4018 5006 6621 8310
0935 2790 4078 5054 6780 8714
0981 2821 4108 5133 6879 8773
1094 2919 4165 5400 7469 8784

## వారం - వర్జ్యం

తేది : 29-05-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి, మ.1.40
శ్రవణం, ఉ.8.38,
వర్జ్యం మ.12.26-1.58,
దు.ఉ.11.47-12.39
శుభసమయం ఉ.9.00-9.20
సా.5.30-5.55
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పనుల్లో విజయంసాధిస్తారు. ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**వృషభం :** మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూలాభాలు పొందుతారు.

**కర్కాటకం :** శ్రమపెరిగినా ఫలితం నిదానంగా దక్కుతుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**సింహం :** సోదరుల నుండి ధనవస్తు, లాభాలు పొందుతారు. పనులలో మిత్రుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కన్య :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :** పనులలో విజయం సాధిస్తారు. ఉద్యోగాలలో ఏదైనా ఆటంకాలు తొలగుతాయి.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా వుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన పెట్టుబడులకు అనుకూలమైనకాలం.

**మకరం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**కుంభం :** విద్య, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. పనులు చకచకా సాగుతాయి. నూతన విద్యలపై ఆసక్తిచూపుతారు.

**మీనం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఉద్యోగాలు, వివాహయత్నాలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధాని ధ్యానం

>> జూన్ 1న జరగనున్న ఏడవ, తుది విడత ఎన్నికల ప్రచారానికి మే 30వ తేదీ సాయంత్రంతో గడువు ముగుస్తుంది. ప్రచారం ముగించుకుని 30న ప్రధాని కన్యాకుమారి చేరుకుంటారు. జూన్ 1 వరకు 3 రోజుల పాటు ఆయన కన్యాకుమారిలోనే ఉంటారు. ఈ పర్యటనలో భాగంగా సముద్రం ఒడ్డున ఉన్న వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ప్రధాని ధ్యానం చేయనున్నారు. ఇదే స్థలంలో స్వామి వివేకానంద ఒకప్పుడు మూడు రోజులపాటు ధ్యానం చేశారు. ఈ పర్యటనలో ప్రధాని కేవలం అధ్యాత్మిక కార్యక్రమాలకే సమయం కేటాయించనున్నారు.

## వేడుకలకు సోనియా

>> ఎస్సీ,ఓబీసి రిజర్వేషన్లు రద్దు చేయడం, రాజ్యాంగాన్ని మార్చడం అంశాలను లేవనెత్తితే,బిజెపికి పాకిస్థాన్ గుర్తోస్తుందన్నారు. క్రమంలోనే 10 ఏళ్ల దేశ పురోగతి ప్రోగ్రెస్ కార్డును భారతీయ జనతా పార్టీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు గాంధీ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి మాటలు వినేందుకు దేశ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. బిజెపిని గద్దె దించాలని దేశ ప్రజలు నిర్ణయించుకున్నా రన్నారు.ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## బైక్‌ను ఢీకొన్న కర్ణాటక బస్సు

>> మక్తల్ పట్టణ శివారులోని దండు వద్దకు రాగానే కర్ణాటకకు చెందిన ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో రఘు, మున్నూరు వెంకటేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్ర గాయాలపాలైన మరో యువకుడు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించినట్లు స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కూలిన క్వారీ

>> ఆరేళ్లబాలిక కూడా ఉన్నారు. ఇద్దరిని క్వారీనుంచి సురక్షితంగా బయటకు తెచ్చామన్నారు. అలాగే ఐజ్వాల్‌లోని సేలం వెంగ్‌ప్రాంతంలోకూడా ఒక కొండచరియ భాగం కూలింది. దీనితో ముగ్గురు వ్యక్తుల ఆచూకి తెలియడంలేదు. రాష్ట్రరాజధాని దేశంలోని ఇతరప్రాంతంతో రాకపోకలు కట్ అయిపోయాయి. ఆరోనెంబరు జాతీయ రహదారిపై హంథార్‌వద్ద కొండచరియలు రోడ్డుపై పడటంతో రాకపోకలుబంద్ అయ్యాయి. అనేక అంతర్‌రాష్ట్ర హైవేలు కూడా ఇలాంటి సంఘటనలతోనే రాకపోకలకు అంతరాయం కలిగింది. సిఎం లాల్దుహోమా అత్యవసర సమావేశం నిర్వహించారు. హోంమంత్రి కె.సప్దాంగా, ప్రధాన కార్యదర్శి రేణుశర్మఇతర అధికారు లతో సమీక్షించి పరిస్థితులను తెలుసుకున్నారు.

# నేటితో ముగియనున్న టెట్ పేపర్-2 పరీక్షలు

## రేపటి నుంచి పేపర్-1

### జూన్ 2 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలను ఈ నెల 20 నుంచి ప్రారంభమై 24 వరకు పేపర్-2 పరీక్షలు కొనసాగాయి. రాష్ట్రంలో సోమవారం(మే 27) నల్గొండ-వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక నేపథ్యంలో 25, 26, 27 తేదిల్లో టెట్ పరీక్షలకు విశ్రాంతినిచ్చారు. సోమవారం ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన నేపథ్యంలో మంగళవారం తిరిగి టెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నేటి (బుధవారం)తో పేపర్-2 పరీక్షలు ముగియనున్నాయి. రేపటి(గురువారం మే30) నుంచి జూన్ 2 వరకు పేపర్-1 పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. టెట్-2024కి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,86,428 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 48,582 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం జరిగిన పేపర్-2 పరీక్షకి 83.02 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ని 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించారు. మంగళవారం జరిగిన రెండు సెషన్‌లలో పేపర్-2 సోషల్ స్టడీస్ పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌కి 55 కేంద్రాల్లో 14,505 మందిని కేటాయించగా వారిలో 11,988 మంది హాజరయ్యారు. మొదటి సెషన్‌కి 82.65 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్ 47 కేంద్రాల్లో నిర్వహించగా.. 13,921 మందిని కేటాయించగా.. వారిలో 111,615 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండో సెషన్‌కి 83.40 శాతం మంది హాజరయ్యారు. ఓవరాల్‌గా రెండోరోజు 28,426 మందికిగాను వారిలో 23,603 మంది హాజరు కాగా.. మరో 4823 మంది హాజరు కాలేదు. మొత్తంగా రెండోరోజు 80.02 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.

# ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు

## ప్రజాభవన్‌సహా పరిసర ప్రాంతాల్లో బాంబ్, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

### ఫోన్‌చేసిన వ్యక్తి కోసం పోలీసుల అన్వేషణ

**హైదరాబాద్ (బేగంపేట) మే 28, ప్రభాతవార్త :** ప్రజాభవన్‌కు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. ప్రజాభవన్‌లో బాంబు ఉందంటూ గుర్తుతెలియని అగంతకుడు కంట్రోలురూమ్‌కు ఫోన్‌చేసి చెప్పడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బాంబ్‌స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దింపారు. ప్రజాభవన్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబు ఆనవాళ్లు ఎక్కడా లభించకపోవడంతో పోలీసులు అగంతకుని కోసం అన్వేషణ సాగిస్తున్నారు. ప్రజాభవన్ ఆవరణలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క నివాసం ఉంటున్నారు. ఉపముఖ్యమంత్రి కుటుంబం నివాసం ఉంటున్న ప్రజాభవన్‌లో బాంబు ఉన్నట్లు అజ్ఞాతవ్యక్తి 100కు డయల్‌చేసి చెప్పడంతో రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ వింగ్, పోలీసు అధికారులను రంగంలోకి దింపింది. హుటాహుటిన బాంబ్, డాగ్‌స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్‌కు చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. పంజాగుట్ట ఏసిపి మనోహర్‌కుమార్ ఘటనాస్థలానికి సిబ్బందితో చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజాభవన్ ప్రారంభం ప్రధాన ద్వారం నుంచి నివాసం లోపలున్న అన్ని గదులను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్‌హాలు, విజిటర్ హాల్స్, ఉపముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా డాగ్ స్క్వాడ్ బృందం గాలించింది. దీంతోపాటు భట్టి విక్రమార్క కాన్వాయ్, కుటుంబసభ్యులు వాడుతున్న వాహనాలను పోలీసులు నిశితంగా పరిశీలించారు. ప్రస్తుతం ప్రజాభవన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు కొన సాగుతున్నాయి, బాంబు పెట్టామంటూ ఫోన్ చేసిన వ్యక్తి కోసం పోలీసులు అన్వేషణ సాగిస్తున్నారు. సెల్‌ఫోన్ సిగ్నలింగ్ ఆధారంగా కనిపెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఫోన్‌చేసిన వ్యక్తి ఆకతాయా, లేక ఉద్దేశ పూర్వకంగా చేసాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రజాభవన్‌లో బాంబు ఉందని ఫోన్ రావడంతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ విషయం ప్రసారమాధ్య మాల్లో చక్కర్లు కొట్టడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే ఫోన్ చేసిన వ్యక్తిని పోలీసులు పట్టుకుంటే అసలు విషయం వెల్లడయ్యే అవకాశం ఉంది.



మంగళవారం ప్రజాభవన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు

# పాట్నాలో యూనివర్సిటీ విద్యార్థి హత్య

## ప్రధాన నిందితుడి అరెస్టు



**పాట్నా, మే 28:** దాండియా నృత్యంలో ఎగిసిన వివాదంతో 22 ఏళ్ల పాట్నా యూనివర్సిటీ విద్యార్థి హత్యకు గురయ్యాడు. అయితే పోలీసులు ఈకేసులో ప్రధాన నిందితుడిని అరెస్టుచేసారు. ముసుగులు ధరించిన వ్యక్తులు కొందరు రాడ్లు, కర్రలతో వచ్చి విద్యార్థిని తీవ్రంగా గాయపరిచారు. బిఎన్‌కళాశాలలో వొకేషనల్ ఇంగ్లీష్ మూడో సంవత్సరం చదువుతున్న హర్ష్‌రాజ్ సుల్తాన్‌గంజ్ లా కళాశాలకు పరీక్ష నిమిత్తం వచ్చాడు. అదేసమయంలోముసుగులు ధరించి ఆయుధాలు, కర్రలతో వచ్చిన కొందరు ఆతడిపై దాడిచేసారు. తీవ్రంగా గాయపడిన హర్ష్‌రాజ్‌ను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగానే విద్యార్థి మృతిచెందాడు. పాట్నా సిటీ ఈస్ట్ ఎస్‌పి భరత్‌సోని మాట్లాడుతూ నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేకబృందాలు ఏర్పాటుచేసామని, ప్రధాననిందితుడిని అరెస్టుచేసామని, ఆతడి పేరు చందన్‌యాదవ్ అని పాట్నా కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నట్లుతెలిపారు. ఆతడు నేరం అంగీకరించాడని, ఇతర నిందితులను కూడా పట్టుకుంటామన్నారు. గత ఏడాది దసరా సందర్భంగా నిర్వహించిన దాండియా నృత్యంలో ఈ ఘర్షణ జరిగింది. రెండుగ్రూపులమధ్య జరిగిన ఘర్షణతో ఉద్రిక్తతచోటుచేసుకుంది. అప్పటినుంచే హర్ష్‌రాజ్‌ను అంతంచేయాలన్న కుట్రలు చేస్తున్నారు. ఐపిసి 302 సెక్షన్‌ప్రకారం హత్యకేసునమోదుచేసామన్నారు. కాగా దాడిలో నిందితులు పదేపదే హతుడిని తీవ్రంగా కొట్టారు. సిసిటివి ఫుటేజి ఆధారంగా పోలీసులు కేసునమోదుచేసి నిందితుడిని గుర్తించి వెంటనే పట్టుకున్నారు. ఇదే సంఘటన మా హయాంలోజరిగితే బిజెపి వీధుల్లోకివచ్చి జంగిల్‌రాజ్ అని నినాదాలుచేసేదని, ఇపుడు వారి ప్రభుత్వమే నడుస్తోందని, ఈహత్యపై ఏం చెపుతారని ఆర్జేడి అధ్యక్షుడు తేజస్వియాదవ్ బిజెపిపై ధ్వజమెత్తారు.

# నాంపల్లి కోర్టులో రెండోసారి బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన భుజంగరావు, తిరుపతన్న

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా చంచల్‌గూడ జైల్లో రెండున్నర నెలలుగా రిమాండులో వున్న మాజీ అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నలు మరోసారి నాంపల్లి కోర్టులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు.
వీరి బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు ఇప్పటి కే ఒకసారి డిస్మిస్ చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరిద్దరు మంగళవారం నాడు మరోసారి బెయిల్ పిటిషన్లను దాఖలు చేశారు. దీనిపై కోర్టు ఇంకా విచారణ చేబట్ట లేదు.

# ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

## రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై పెట్టిన పోలీస్ కేసులను వెంటనే ఎత్తివేయాలని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కెసిఆర్ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను అమాయక ప్రజలు ఇప్పటికీ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కొత్త ప్రభుత్వం వెంటనే ఆకేసులను ఎత్తివేయాలనిడిమాండ్ చేశారు. తెలంగాణ లౌకిక ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. దీనికి జస్టిస్ చంద్రకుమార్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ అనుభవజ్ఞులుగా గత ప్రభుత్వాలకు సలహాలు సూచనలు ఇచ్చాం..అలాగే మీకుకూడా ఇస్తున్నాం ఉపయోపకరం అనుకుంటే వాటిని వినియోగించుకోవచ్చు అని సిఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. తాను చేసిన ఉద్యమంతోనే తెలంగాణ వచ్చిందని కెసిఆర్ అంటున్నాడి తాను నిజమైన ఉద్యమకారుడైతే ఉద్యమకారులపై కేసులు ఎందుకు ఎత్తివేయలేదని ప్రశ్నించారు. అలాగే ఎక్కడో అడవుల్లో ఉండి పోరాటం చేస్తున్నాం అని అంటున్నారు ..అడవులను వదిలి ప్రజాజీవితంలోకి వచ్చి ప్రజల సమస్యలపై పోరాడాలని ఈసందర్భంగా అన్నలకు పిలుపునిచ్చారు. ఉద్యమ కారుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, అలాగే ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. పృథ్వీరాజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపి అజీజ్‌పాషా, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, అంబురాథోడ్, సొగరా బేగం, ఇంద్రవల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి గురుకులాల్లో తక్షణమే పరిశుభ్ర వాతావరణం కల్పించాలి

## సమస్యలను పరిష్కరించకుంటే నిరసన చేపడతాం

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులకు ఆనంద్‌గౌడ్ వినతి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బిసి గురుకులాలలో తక్షణమే భవనాల పరిశుభ్రత, అవసరమైన బాత్‌రూంల ఏర్పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ, మంచిభోజన వసతి ఏర్పాటు వీటి అన్నింటి మీద వెంటనే అన్ని ఏర్పాట్లు చేయాలని బిజెపి ఓబిసి మోర్చా తెలంగాణ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులను కోరారు. మంగళవారం ఈమేరకు వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన అనంతరం ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, ఉపాధ్యక్షులు చింతా సురేందర్‌యాదవ్, కార్యదర్శి శరత్, తాతారవి, రాజు, వెంకటేష్, శ్రీనివాస్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడు నెలలలో రాష్ట్రంలోని వివిధ గురుకుల పాఠశాలలో చాలా మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురి అయ్యాయన్నారు. మంచినీటి వసతి లేక కలుషితమైన ఆహారం తినడంతో వందల సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గరయ్యారనాననరు. దీనిపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. కుళ్లిన కూరగాయలు వండి పెట్టడంతో విద్యార్థులు అనారోగ్యాలుపాలు అవుతున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు లేకపోవడం విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధ, మంచి భోజన వసతి ఏర్పాట్లు చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో సమస్యల పరిష్కారానికి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.


भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुड़गाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ P-6,7,8, సెక్టార్-5, IMT మనేసార్, గుర్‌గావ్, హర్యానా-122050
ఇ-మెయిల్: roc.cpace@mca.gov.in

ఫారం నం. STK-6
బహిరంగ ప్రకటన
(2013, కంపెనీల చట్టం యొక్క సెక్షన్ 248 యొక్క ఉప సెక్షన్ (4) మరియు ఉప సెక్షన్ (2)కు అనుసరించి మరియు కంపెనీల యొక్క నిబంధన 7 (కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి కంపెనీల యొక్క పేర్లు తొలగింపు) నిబంధనలు, 2016)

బహిరంగ ప్రకటన: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/141 తేది :- 13.05.2024

రిఫరెన్స్ :

1) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248 క్రింద తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీలు (30) యొక్క పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం విషయంలో. వాటికి సంబంధించి:

| క్ర.సం. | పని ఐటమ్ | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA7218507 | U51909TG2022PTC158604 | NVANCE క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA7067388 | U70109TG2022PTC161471 | క్వాంబియయంట్ సివిల్‌డెన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA7625856 | U51909TG2021PTC154676 | ESATVIC సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA7805431 | U70200TG2021PTC152624 | అల్-ఫునియ్యే ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA7815026 | U24299TG2021PTC154013 | ఇన్నొవేటివ్ కెమికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 6 | AA7826803 | U72900TG2020PTC143421 | ఐనిట్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AA7676233 | U15123TG2020PTC145805 | సౌందర్యలహరి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AA7676747 | U92490TG2020PTC145443 | తనికెళ్ల భరణి స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 9 | AA7448144 | U24236TG2020PTC140655 | ఫార్మా నోవా ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AA7677775 | U15549TG2019PTC137239 | తనికెళ్ల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 11 | AA7859350 | U72900TG2019PTC135033 | యాక్సిల్‌అప్ ఇన్నొవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 12 | AA7540517 | U74999TG20190PC136269 | అమిత్ విక్రమ్ సెక్యూరిటీ సర్వీసెస్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 13 | AA7723253 | U74999TG2019PTC133271 | ట్రోపికల్ సెంట్ డిటెక్షన్ డాగ్స్ ఇంటర్నేషన్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 14 | AA7672882 | U74999TG2018PTC126933 | ఆర్బ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 15 | AA7736509 | U74999TG2017PTC120687 | క్వాల్‌టైమ్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 16 | AA7453212 | U92490TG2017PTC116914 | వాల్ పోస్టర్ సినిమా ప్రైవేట్ లిమిటెడ్ |
| 17 | AA7615446 | U74999TG2017PTC114306 | NEDH మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 18 | AA7814986 | U52190TG2015PTC099905 | ఇన్నొవేటివ్ కెమికల్ ఇంటర్ ఛేంజ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 19 | AA7213397 | U72300TG2014PTC095103 | TY ఎనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 20 | AA7559979 | U27109TG1994PTC017387 | ESPEE స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 21 | AA7743116 | U46102TS2023PTC171359 | కార్బోన్‌టెల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 22 | AA7859581 | U72200TG2002PTC039748 | నివిస్టా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 23 | AA7473572 | U40108TG2009PTC065758 | గ్రాండ్ విల్లే ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 24 | AA7659208 | U62012TS20230PC171686 | సాచెత్ క్లౌడ్ కంప్యూటింగ్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్ |
| 25 | AA7201422 | U29253TG2010PTC070916 | కోస్టల్ ప్రొఫైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 26 | AA6948900 | U01400TG2010PTC069650 | శ్రీనివాసా నర్సరీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 27 | AA7686946 | U72200TG2010PTC069086 | JMR నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 28 | AA7211723 | U45400TG2008PLC059917 | కోస్టల్ రియాల్టీ లిమిటెడ్ |
| 29 | AA7700520 | U55101TS2023PTC175929 | ఫస్ట్ యూరో ఫుడ్స్ అండ్ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 30 | AA7463213 | U72900TG2022PTC166754 | కోక్యాప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |

2) పైన పేర్కొనబడిన కంపెనీల నుండి కంపెనీల యొక్క రిజిస్ట్రార్‌కు కంపెనీల చట్టం 2013 యొక్క 248(2) సెక్షన్ క్రింద కంపెనీల యొక్క రిజిస్టర్ నుండి వారి పేరు(లు) తొలగించడానికి దరఖాస్తులు అందాయని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది. వారి కంపెనీ ఇన్‌కార్పొరేషన్ తర్వాత ఒక సంవత్సరంలోపుగా వ్యాపారం ప్రారంభించడంలో విఫలమైన కారణం కానీ లేదా ముందు వెనువెంట వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల కాలానికి ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం కారణం కానీ, మరియు అటువంటి కాలంలో నిద్రాణమైన కంపెనీ స్థితి పొందడానికి కారణంగా కానీ కంపెనీల చట్టం 2013 యొక్క 455 సెక్షన్ క్రింద ఎటువంటి దరఖాస్తు(లు) పెట్టకపోవడం కారణంగా కానీ లేదా కంపనీ(లు) నిద్రాణ కంపెనీ/చందాదారులుగా నిద్రాణ స్థితి పొంది మెమొరాండంకు కంపెనీ ఇన్ కార్పొరేషన్ సమయంలో చెల్లించవలసిన చందా చెల్లించకపోవడం వలన కారణంగా కానీ మరియు దాని ప్రభావం కలిగించే డిక్లరేషన్ ఇన్ కార్పొరేషన్ నుండి ఒక వంద మరియు ఎనభై రోజులలోపుగా ఫైల్ చేయకపోవడం వలన కానీ సెక్షన్ 10A/యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ నిర్వర్తించకపోవడం వలన గానీ, సెక్షన్ 12 యొక్క సబ్ సెక్షన్ (9) క్రింద భౌతికంగా తనిఖీ తెలిపిన ప్రకారం ఎటువంటి వ్యాపారం లేదా నిర్వహణ చేయకపోవడం వలన కానీ, వారికి దాని/వారి కంపెనీలుగా రిజిస్ట్రేషన్ కొనసాగింపునకు ఒక కోర్కెలేదని మరియు తొలగింపు/కొట్టివేయడానికి అర్థించారని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

3) ఆ ప్రకారం, కంపెనీల యొక్క రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లు, కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించుట/కొట్టివేయడం ప్రతిపాదిస్తున్నారు.

4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగింపు లేదా కొట్టివేయడం ప్రతిపాదనపై ఏ వ్యక్తికైనా అభ్యంతరం ఉంటే అతడు లేదా ఆమె అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ముప్పై రోజులలోగా పైన పేర్కొనబడిన కార్యాలయం చిరునామాకు పంపవచ్చును.

హరిహర సాహూ
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0101/2425


# ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నమంటూ రేవంత్‌రెడ్డి ట్వీట్

## జయంతి సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ట్వీట్

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: ఎక్స్ వేదికగా మెగాస్టార్-చిరంజీవి పోస్ట్

## గొప్ప సంస్కరణవాది: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నివాళులు

## పార్టీలకతీతంగా బిజెపి, కాంగ్రెస్ నేతలు, వివిధ ప్రముఖుల నివాళులు





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా పలువురు నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ తదితర తెలంగాణ నేతలు కూడా ఆయనను స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఎన్టీఆర్.. తెలుగుజాతి చిహ్నం. ఆ మహనీయుడి 101 జయంతి సందర్భంగా ఘన నివాళి' అంటూ సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ప్రముఖ చలనచిత్ర నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టి రామారావు జయంతిని పురస్కరించుకుని వారికి ఘన నివాళులు అ ర్పిస్తున్నాను అంటూ కిషన్‌రెడ్డి ట్వీట్ చేశారు. తన నటనతో దేశ సినీరంగంలో చెరగని ముద్ర వేసిన ధీశాలి.. ఏ పాత్రలోనైనా అవలీలగా పరకాయ ప్రవేశంచేసి ప్రజలను మెప్పించిన బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెలుగుతనానికి తేనియలద్దిన తేజోవిరాళి, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సుమాంజలి అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఎన్ఆర్‌ను స్మరించుకుంటూ ఎక్స్ వేదికగా స్పెషల్ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా చిరు.. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొందరరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం, భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావును గుర్తు చేసుకుంటూ వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నానని తెలిపారు.
తెలుగువారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్ప మన్నిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాళులు అర్పించారు. గొప్ప సంస్కరణ వాది అని రాజకీయాల్లో నవ శకానికి నాంది పలికారని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ అంటే తెలుగు వారి గుండె చప్పుడు అని, పురాణ పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించిన మహానటుడని కొనియాడారు. దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని, నిరంకుశ రాజకీయాలకు ఎదురొడ్డి నిలిచారని పేర్కొన్నారు.

# ఎన్నికల్లో నోటాకు పవర్ తీసుకురావాలి

## పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి వేలం ఆపాలి

### ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి




**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఎన్నికల్లో నోటాకు పవర్ తీసకురావడంతోపాటు పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి వేలంను ఆపాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు పద్మానాభరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "పంచాయతీ ఎన్నికలల్లో నోటా అమలుపై చర్చ "అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులపై ఇష్టంలేనివాళ్లు నోటాకు ఓటు వేస్తున్నారని దీంతో ఆఓటు ఎందుకూ పనికిరాకుండా పోతుందన్నారు. అందుకే నోటాకు ఎన్నికల సంఘం పవర్ తీసుకురావాలన్నారు. ఇటీవల కాలంలో హర్యానాలో అక్కడి ప్రభుత్వం నోటాకు ప్రాధాన్యత ఇచ్చిందని తెలంగాణలో కూడా స్థానిక సంస్థల ఎన్నికలల్లో నోటాకు అంతే గుర్తింపు తీసుకురావాలన్నారు. అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఆఎన్నికను రద్దుచేసి కొత్త అభ్యర్థులతో మళ్ళీ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘానికి ,ప్రభుత్వానికి సూచించారు. అలాగే కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లను వేలం ద్వారా పెత్తందారులు కొటున్నారని, అప్పుడు సామాన్యుడు ఓటుహక్కును వినియోగించునే అవకాశాన్ని కోల్పోతాడని కావున అలాంటి వాటిని ఆపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నాగిరెడ్డి, ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్సీ కార్యదర్శి సోమ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, లోక్‌సత్తా ఉద్యమ సంస్థ తెలంగాణ అధ్యక్షులు బండారు రామ్మోహన్‌రావు ,సంస్థ కోశాధికారి శ్రీదేవి, హన్మంతరావు, అబ్దుల్ కరీం ,విద్య, వివిరావ్ తదితరులు పాల్గొన్నారు.

ఏదో ఒక పనిలో నిరంతరం నిమగ్నమయిన వారికి కన్నీళ్లకు చోటు లేదు.

-బైరన్

# అవయవాల వ్యాపారం!

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో ఆడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్రప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమిచేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అది అనికాదు ఎక్కడ బడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడం లేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత వ్యక్తులను హతమార్చి డబ్బు కాజేసే కార్యక్రమం గూర్చి వింటుంటే ఆశ్చర్యం కలగక తప్పదు. ఇలాంటి కేసుల్లో పోలీసులకు పట్టుబడుతున్నారు, కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. ఆ మధ్య నిజామాబాద్ జిల్లాలో జరిగిన సంఘటన ఆశ్చర్యమేకాదు ఆవేదన కలిగించింది. రోజువారీ నిరుపేద అయిన వ్యక్తికి ఏకంగా నలభైఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ తర్వాత ప్రమాదంలో చనిపోయినట్లు రికార్డులు సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బులను భోంచేసేందుకు రంగం సిద్ధంచేశారు. స్థానిక పోలీసులకు సందేహాలు తలెత్తడంతో మొత్తం కథ బయటపడింది. అక్కడే కాదు సొంత మనుషులను కూడా డబ్బుకోసం హత్యలు చేసిన సంఘటనలు తరచూగా చోటు చేసుకుంటున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసి దాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరో దుర్మార్గం మరొకటి ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలోనూ అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరగనే జరుగుతున్నాయి. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసు దృష్టికి వచ్చింది. కొందరు మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీపత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాల్లో బాగా పెరిగిపోయింది. కొన్ని సందర్భాల్లో కిడ్నీకి నలభై నుండియాభై లక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణకాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. దాదాపు పదిలక్షల వరకు మూత్రపిండాల మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చే దాతలు ముందుకు రావడంలేదు. ఒక్క తెలుగురాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షల రూపాయల వరకు వ్యయం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లోలేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్నవారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు కానీ వసతులు కానీ లేవనే విషయం మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో బయటపడింది. సమయానికి ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరో కరోనా రోగుల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పు వచ్చినట్టు కన్పించడంలేదు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటుచేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవని చెప్పొచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమేకాక ఇటుప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మాగాంధీ

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్


# ప్రైవేటు బడులలో ఫీజుల మోత!

**విద్య,వైద్యం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నాయి. అందరికీ ఉచితనాణ్యమైన విద్య అందేలాచూడాలి. తద్వారా ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించబడాలి. విద్య వ్యక్తికి వ్యక్తిత్వాన్ని, జీవనోపాధిని కల్పించాలి. సంస్కారవంతంగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వం ఉదాసీనత వీడనంత కాలం ఇది సాధ్యపడదు. పేదరికం దూరం చేయనంతవరకు విద్యారంగం ఆశించినంత అభివృద్ధిసాధించలేదు. ఈవిషయంలో నూతనంగా ఏర్పడినప్రభుత్వమైనా కఠినచర్యలతో విద్యను ఒకేగొడుకు కిందికి తెచ్చి' కామన్ స్కూల్‌విధానాన్ని ప్రవేశపెట్టాలి. ప్రైవేట్ విద్యను పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలి. అప్పుడే పేద, మధ్యతరగతి వాళ్లకు న్యాయం జరుగుతుంది.సమాన అవకాశాలు దొరుకుతాయి.**



మేకిరి దామోదర్

ప్రాథమిక విద్య బలంగా ఉంటే ఎంతటి ఉన్నత విద్యనైనా అలవోకగా అభ్యసించవచ్చు. ఇష్టపడి నేర్చుకున్న విషయం ఏనాటికి మరుపురాదు. విద్య బాల బాలికందరి హక్కు. విద్యతోనే బాలబాలికలకు విజ్ఞానం దక్కుతుంది. విశ్వ సౌభాగ్యానికి విద్యార్థి పట్టుకొమ్మ. మన దేశంలో విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. నిధుల కేటాయింపు కూడా ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెచ్చిస్తాయి. అలాగే విద్య ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ రంగాలచే అందించబడుతుంది. ప్రభుత్వ అజమాయిషీ కొరవడి రెంటికి చెడ్డ రేవడిలా రెండు రంగాల్లోనూ కునారిల్లిపోతుంది. రాజ్యాంగంలో పొందుపరిచిన ఉచిత నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు అందని ద్రాక్షగా మారుతోంది. ప్రభుత్వ విద్యారంగంలో పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, వర్కుబుక్కులు, తదితర సౌకర్యాలు అందింబడుతున్నాయి. అయినా ఏ యేడాదికి ఆయేడాది ప్రభుత్వరంగంలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పడిపోతున్నది. దీనిలో అనేక మేనేజ్మెంట్లలో కుల, మత, లింగ, బేధాలతో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు ప్రభుత్వరంగంలోనే ఒక దానికి మరో సంస్థ పోటీగా ఏర్పడినవి. మౌలిక వసతులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కొరతతో ప్రభుత్వ విద్య కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక ప్రధానంగా కేజి టు పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్య అందిస్తామని, అటెండర్ పిల్లలనుంచి కలెక్టర్ పిల్లలవరకు సర్పంచ్ పిల్లల నుండి సిఎం పిల్లల వరకు అంతా ఒకే బెంచీ (తరగతి గది)లో చదివేలా 'కామన్ స్కూల్' తీసుకొస్తామన్న మాటలు దశాబ్దకాలం గడిచినా అమలుకు నోచుకోలేదు. అంగన్‌వాడీలను సర్కారు బడుల్లో విలీనం చేయకపోగా, ఆరు సంవత్సరాలు నిండిన వారినే చేర్చుకోవాలన్న నిబంధనలు శాపంగా మారినాయి. ప్రభుత్వ విద్యను పరిరక్షించడంలో పాలకుల ఉదాసీనతతో ప్రైవేటు విద్యాసంస్థలకు వరంగా మారింది. తల్లిదండ్రులకు స్తోమత లేకపోయినా భారీగా ఫీజులు పెంచినా భరిస్తూ పంపుతున్నారు. ఇలా ప్రభుత్వాలు విద్యాపరిరక్షణకు నిధులు పెంచడంలో,ప్రజల్లో నమ్మకం కల్పించడంలో విఫలమయ్యారని విద్యావేత్తలు భావిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో ఫీజుల మోత ఆకాశాన్ని అంటుతున్నది. ప్లేస్కూల్, ఎల్‌కెజి, యూకెజి మొదటి తరగతి నుంచి పదోతరగతి వరకు డొనేషన్లు, అభివృద్ధి ఛార్జీలతోపాటు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, బూట్లు, బెల్టులు పేరిట తల్లిదండ్రుల జేబులకు భారీగా చిల్లులు పడుతున్నాయి. పాఠశాలకు ఉన్న డిమాండ్‌ను బట్టి ఫీజులను ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. ప్రభుత్వం రుసుములు పెంచడంపై నియంత్రణ పాటించకపోవడం వాటికి అనుకూలంగా మారింది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి కొన్ని పాఠశాలలు ఏకంగా 25 శాతం వరకు ఫీజులను పెంచేశాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలతోపాటు నగరాల్లో ఇదే పరిస్థితి ఉంది. నగరాల్లో పలు కార్పొరేట్ పాఠశాలలు 45 నుంచి 50 శాతం పెంచేస్తున్నాయి. ఇలా యేటా పాఠశాలల్లో రుసుములు పెంచడం ఆనవాయితీగా మారిపోయింది. దీనికంటూ నిర్ణీత ప్రాతిపదిక ఏమీ లేదు. మరోవైపు యూనిఫాంలు, పుస్తకాలు బ్యాగుల ధరలను పెంచేస్తున్నాయి. రూ. 200లకు లభించే చిన్నారుల బూట్లకు రూ. 500 నుంచి రూ.1000 వరకు, మూడు జతల యూనీఫామ్‌లకు రూ.3000,టై, బెల్టు రూ.300చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు వేడుకుంటున్నా వినడం లేదు. ప్రత్యేకంగా తయారు చేయించామని పాఠశాల చిహ్నం ఉన్నందున ఇక్కడే కొనుగోలు చేయాలని ఖరాఖండిగా చెప్తున్నారు. పుస్తకాలు సైతం బయటి మార్కెట్లో కొనడానికి ఒప్పుకోవడం లేదు. తాము చెప్పిన ముద్రణ సంస్థ పుస్తకాలనే కొనాలని అంటున్నాయి. ఇలా పెంచిన రుసుములు అదనపు బాదుడుతో సామాన్య, మధ్యతరగతుల ప్రజలపై పెను భారం పడుతుంది. కొందరు అప్పులు చేసి మరీ పిల్లల ఫీజు చెల్లిస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుదలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం యాజమాన్యాలకు వరంగా మారింది. తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. పాఠశాలల ఫీజులు వసూలు నియంత్రణ చట్టాన్ని తేవాలని 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రి మండలి సమావేశంలో అప్పటి మంత్రులు 11 మందితో ఉపసంఘం ఏర్పరిచింది. ఆ సిఫారసులు అమలు కావడం లేదు. కొన్నిపాఠశాలల్లో ప్లేస్కూల్‌కు రూ. ఒక లక్ష, తరగతికి రూ. 2.5 లక్షలుగా ఆపై తరగతుల వారీగా పెంచుకుంటూపోతున్నారు. అందరికీ ఉచితంగా అందించవలసిన విద్యను వ్యాపారంగా మార్చారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ బడులు గుర్తింపు, అనుమతి లేని పాఠశాలలు పుట్టగొడుగుల్లా పట్టుకొస్తున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే వ్యాపారం మొదలు పెట్టినారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఏ ఒకటో రెండో బ్రాంచ్లకు అనుమతులు తీసుకొని వేరు వేరు చోట్ల అనేక బ్రాంచ్లను నిర్వహిస్తున్నారు. కనీస రక్షణ లేని బహుళ అంతస్తుల భవనాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎస్టాబ్లిష్‌మెంట్ రికగ్నైజేషన్ అడ్మిషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ స్కూల్ అండర్ ప్రైవేట్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ యాక్ట్ 1993 ప్రకారం నివాసభవనాల్లో తరగుతులు నిర్వహించకూడదు. తరగతుల నిర్వహణకు అనుమతులు ఇవ్వకూడదు. ఈ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఫైర్ సేఫ్టీ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవు. ఆటస్థలం లేకపోవడంతో శారీరక వ్యాయామం, మానసిక వికాసం లేక మెజారిటీ పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా సైన్స్ ప్రయోగశాలలు మచ్చుకైనా కనిపించవు. తాగునీరు సైతం విద్యార్థులే సమకూర్చుకోవాల్సి వస్తుంది. ఇక మరుగుదొడ్లు, మూత్రశాలలు కంపు కొడుతున్నాయి. ఇలాగుర్తింపు, సౌకర్యాలు లేని పాఠశాలను వెంటనే రద్దుచేయాలి. విద్యాసంవత్సరం ప్రారంభంలో విద్యాశాఖ అధికారులు హడావుడి చేసి మళ్లీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోతుంది. కావున ఈ ఫీజుల దోపిడీని ఆపేలా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను వెంటనే కట్టడిచేయాల్సి ఉంది. ఇటు ప్రభుత్వ, అటు ప్రైవేట్, కార్పొరేట్ విద్య కూడా అరకొర సౌకర్యాలతోనే నడుస్తున్నది. కానీ ఫీజులు రాబట్టడంలో మాత్రం జలగల్లా పీక్కు తింటున్నారు. ప్రభుత్వం వెంటనే కట్టడి చేయాల్సి ఉంది. విద్య,వైద్యం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నాయి. అందరికీ ఉచితనాణ్యమైన విద్య అందేలాచూడాలి. తద్వారా ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించబడాలి. విద్య వ్యక్తికి వ్యక్తిత్వాన్ని,జీవనోపాధిని కల్పించాలి. సంస్కారవంతంగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వం ఉదాసీనత వీడనంత కాలం ఇది సాధ్యపడదు. పేదరికం దూరం చేయనంత వరకు విద్యారంగం ఆశించినంత అభివృద్ధిసాధించలేదు. ఈ విషయంలో నూతనంగా ఏర్పడినప్రభుత్వమైనా కఠిన చర్యలతో విద్యను ఒకేగొడుకు కిందికి తెచ్చి'కామన్‌స్కూల్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. ప్రైవేట్ విద్యను పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలి. అప్పుడే పేద, మధ్యతరగతి వాళ్లకు న్యాయం జరుగుతుంది. సమాన అవకాశాలు దొరుకుతాయి. ●



# ఇసుక లారీలతో ప్రజల ప్రాణాలకు ముప్పు!

కామిడి సతీష్‌రెడ్డి

ఇసుక లారీలు ప్రజల పాలిట మృత్యు కుహరాలుగా మారుతూ ఉన్నాయి. పది రోజుల క్రితం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇసుకలారీ అదుపుతప్పి రోడ్డు పక్కన నిల్చున్నవారి మీదికి రావడం వల్ల ముగ్గురు లారీకింద పడి మరణించారు. మరికొంత మంది క్షతగాత్రులు కావడం జరిగింది. కోట్లాది రూపాయలతో వేయించిన రోడ్లు లారీల ప్రయాణం వల్ల ధ్వంసం అవుతూ రోడ్డు ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తూ ఉన్నాయి. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న లారీల డ్రైవర్లు మద్యం సేవించి లారీలు నడిపి అమాయకుల చావుకు కారణంగా నిలుస్తూ ఉన్నాయి. రోడ్ల మీద ప్రయాణించే వారు ప్రాణాలుఅరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తూ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ నేపథ్యంతోపాటు కొంత పారిశ్రామికంగా అభివృద్ధిలో ముందంజలో ఉన్న కొన్ని జిల్లాల్లో ఇసుక క్వారీలు ఉన్నాయి. ఇక్కడ నుండి వేలాది లారీలు, టిప్పర్‌ల ద్వారా ఇసుక నిత్యం వివిధ ప్రాంతాలతోపాటు మహారాష్ట్ర సరిహద్దురహదారులు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ పలు ప్రాంతాలకు అనుసంధానమైన రహదారులు కావున నిత్యం రోడ్లు రద్దీగా ఉంటున్నాయి. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో థర్మల్ విద్యుత్ కేంద్రం, సింగరేణి అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టుల పనులనిమిత్తం వినియోగించబడే వివిధ వాహనాలతోపాటు ప్రజారవాణాకు సంబంధమైన వాహనాలు కూడా ఎక్కువగాఉండటంతో ప్రధాన రహదారులపై రద్దీ ప్రభావం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే బొగ్గు లారీలు జిల్లారోడ్లపై విపరీతంగా నడుస్తున్నాయి. ఇవే కాకుండా వివిధ పట్టణాలకి ఇసుక రవాణాకై కూడా భారీ నుండి అతి భారీ లారీలను, వివిధ రకాల వాహనాలను వినియోగిస్తున్నారు. అధిక లోడ్‌తో కూడిన లారీలు, ఇతర భారీవాహనాలు ఇష్టానుసారంగా అడ్డూఅదుపు లేకుండా వేగంగా వెళ్లడం ద్వారా ప్రమాదాలు తరచుగా జరిగి నెలకు సుమారు ఇరవైకిపైగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లపై మూగజీవులు సైతం వాహనాలు ఢీకొని మరణిస్తున్నాయి. పూర్తిస్థాయిలో అవగాహన లేకుండా ఎలాంటి పర్యవేక్షణ లేక నిర్లక్ష్యపు భావనతో సంబంధిత లారీడ్రైవర్లు హద్దుమీరిన పోకడలతో లారీలను నడుపుతుండడం వల్ల ఇలాంటి సంఘటనలు పదేపదే పునరావృతం అవుతున్నాయి. జిల్లాప్రజలు పలుమార్లు రోడ్డు, రవాణా సంబంధితశాఖ అధికారులకు ప్రజా ప్రతినిధులకు లారీప్రమాదాల సమస్యల గురించి విన్నపాలు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారేతప్ప పూర్తి స్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. రహదారుల ఇరుపక్కలకు క్రాసింగ్‌లవద్ద హెచ్చరికల బోర్డులు, రోడ్డుభద్రతా నియమాలు,ట్రాఫిక్ విధానాలకు సంబంధించిన సూచికలను ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో స్పీడ్‌బ్రేకర్‌లను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్, రోడ్డు రహదారుల శాఖ అధికారులు, పోలీసు యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ లారీలపర్మిట్‌ను, డ్రైవర్‌ధృవీకరణ పత్రాలను పరీక్షించాలి. భారీ వాహనాల కండిషన్‌ను విధిగా తెలుసుకోవాలి. లారీలు, మిగతా భారీ వాహనాలను ప్రధాన రహదారులపై వెళ్లుటకు కొన్ని ట్రాఫిక్ ఆంక్షలతోపాటు సమయానుకూలంగా నిబంధనలు విధించాలి. నిత్యం పోలీసుశాఖ లారీ డ్రైవర్‌లకు మద్యం తాగి లారీలు నడపకుండా ఉండేలా అవగాహన కల్పించి, మద్యం సేవించి పట్టుబడిన వారి లారీలను సీజ్ చేయాలి. ●

# ప్రజావాక్కు



## నకిలీలను అరికట్టాలి

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రుతుపవనాలుఅనుకూలించడంతో రైతన్నలు గంపెడాశలతో ఉన్నారు. అయితే నకిలీ విత్తనాలు, ఎరువుల బెడద కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. నారుమళ్లకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ మరింత ఆందోళన చెందుతున్నారు. నకిలీలను అరికట్టడంలో ప్రభుత్వాధికారులు మీనమేషాలు లెక్కించడం బాధాకరం. రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయి. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయంలో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని నకిలీల బెడద నుండి రైతన్నలను ఆదుకోవాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## జీవ ఇంధనాన్ని పెంచాలి

భారత్ జి20 సాక్షిగా మరో గొప్పముందు అడుగు వేసింది. అదే జీవ ఇంధన కూటమి. ప్రపంచంలో 85 శాతం జీవ ఇంధనం అమెరికా, బ్రెజిల్, భారత్ లాంటి దేశాల నుండి వస్తుంది. మామూలుగా జీవఇంధనం అనేది పంటల వ్యర్థాలనుండి మొక్కలవ్యర్థాల నుండి జంతువులవ్యర్థాల నుండి వస్తుంది. దీనివల్ల రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇథనాల్ ఉత్పత్తి ఊపందుకునే అవకాశంఉంది. అంత మాత్రమే కాదు. విదేశీ నిల్వలు కూడా ఆదా అయ్యే అవకాశం ఉంది. ఇటీవలకాలంలో ఇథనాల్‌ఉత్పత్తి 38మెట్రిక్ టన్నుల నుండి 438 మెట్రిక్ టన్నులకు పెరగడం గమనార్హం. ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ కూడా జీవ ఇంధన ఉత్పత్తి 2030 నాటికి మూడు రెట్లు పెరగాలి.

-భారత అవినాష్, జనగామ

## పొదుపు పథకాలపై అవగాహన అవసరం

భారత తపాలా శాఖకు సుమారు రెండు శతాబ్దాల చరిత్ర ఉంది. అప్పడి నుండే ప్రజలకు పొదుపు అవశ్యకతను, విధానాన్ని మొదలుపెట్టింది. సామాన్య ప్రజలకు అందుబాటులో గ్రామాలలో కూడా అన్ని సదుపాయాలు ఉన్నాయి. పొదుపుకు రక్షణ, భరోసా, జవాబుదారీ గల అతిపెద్ద బ్యాంకు. వాటివిధానాలు చాలా పగడ్బందీగా ఉంటాయి. వడ్డీ మీద అతి ఆశతో చదువుకున్నవారు సైతం బినామీ రకరకాల పేర్లతో నడుస్తున్న స్కీమ్స్, చిట్స్, ప్లాన్స్ పూర్తి భద్రత విధానాల్ని చూడకుండా మోసపోతున్నారు.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## అక్రమ కట్టడాలను నిర్మూలించాలి

తెలంగాణ రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న వివిధ రకాలైనకాలనీలలో ప్రభుత్వంపంచిన ఇండ్లస్థలాలలో కొంత మంది కొన్ని గజాలస్థలాలు దౌర్జన్యంగాఆక్రమించుకొని మరుగుదొడ్లు, స్నానం గదులను నిర్మించడం జరిగింది. ఇట్టి విషయమై పోలీసు స్టేషన్,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా న్యాయంజరగడంలేదు. మధ్యదళారీలు, భూకబ్జాదారులు వారికున్న ఇంటి స్థలం కొలతలతో కన్నా పక్క ఇంటి వారి స్థలాన్ని ఆక్రమించడం జరుగుతుంది. దాదాపుగా 15 గజాల స్థలం ఆక్రమించడం జరుగుతుంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలనీలలో ఉన్నఇంటి స్థలాలలో కొనుగోలుదారులు, అమ్మకందారుల ద్వారా తిరిగి ఫిర్యాదులు స్వీకరించాలి. ఇంటి స్థలాల సమస్యలను అక్రమకట్టడాలను నివారించాలి. కాలనీలలో ప్రభుత్వ రికార్డులప్రకారం ఎవరిస్థలంఎంత ఎవరు ఆక్రమిస్తున్నారు, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారో చూసికూల్చివేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

## జనరల్ బోగీలను పెంచాలి

నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణీకులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. జనరల్‌బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగాఉంది. సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు,గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. రెండో అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్న రైల్వేలు ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. అదే సమయంలో, దూరప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేకరైళ్లలో స్లీపర్‌క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు. ఫలితంగా సీటు లేదా బెర్త్ దొరక్క ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం

సామాన్య ప్రజానీకం జీవన పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం నానాటికీ పైపైకే ఎగబాకుతుండడం తీవ్ర ఆందోళనకరం. కేంద్రప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహారద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పెరుగుదల నమోదైంది. గడిచిన నాలుగు నెలల కాలంలో ఈ స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదుకావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజ్యాంగ సూత్రాలను విస్మరిస్తున్న పాలకులు



డా॥ కత్తి పద్మారావు

భారత ప్రధాని నరేంద్రమోడీ 20-05-2024న భువనేశ్వర్‌లో మాట్లాడుతూ కాషాయ జెండా దక్షిణాదిన కూడా విస్తరిస్తూ ఉంది అని అన్నారు. దానికి ఈ అంశం దక్షిణాది సామాజిక, సాంస్కృతిక, తాత్విక, భాషా చైతన్యాలకు భిన్నంగా ఉంది. కారణం కాషాయీకరణ అంటే హిందూమతోన్మాద భావజాల రాజకీయ వ్యాప్తి అని అర్థం. దీనికి దక్షిణ భారత చరిత్ర పూర్తి భిన్నం. రాజకీయ ఎత్తుగడలతో కాషాయ జెండా అక్కడక్కడా ఎగరొచ్చేమోకానీ మతోన్మాద భావజాలాన్ని దక్షిణ భారతం అంగీకరించదు. ముఖ్యంగా మొత్తం భారతదేశంలోనే దళిత రాజకీయశక్తి, స్త్రీల రాజకీయ చైతన్యం, ఓబిసి రాజకీయ ప్రస్థానం విస్తృతమవుతుంది. కొన్ని సందర్భాల్లో బిజెపికి కొన్ని సీట్లు దక్షిణాదిలో రావచ్చు. అంతమాత్రాన వింధ్య పర్వతాలు దాటి హిందూ మతోన్మాద రాజకీయాలు విస్తరిస్తాయి అనుకోవడమే భ్రమే అవుతుంది. నిజానికి 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం దక్షిణాది 131 లోక్‌సభ స్థానాలకు గాను 29 సీట్లు బిజెపికి వచ్చాయి. ఈసారి అన్ని కూడా రావనేది కనిపిస్తున్న వాస్తవం. ఎందుకంటే అప్పుడు కర్ణాటకలో ఎక్కువ సీట్లు వచ్చాయి. ఇప్పుడు కర్ణాటకలో అన్ని సీట్లు వచ్చే పరిస్థితి లేదు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది. ఇదే సందర్భంలో ఇదే రోజు న్యూఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ దేశంలో మార్పుగాలి బలంగా వీస్తుందని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రజలు సన్నద్ధులయ్యారని చెబుతున్నారు. ఈ ప్రకటనలో తప్పకుండా కొంత వాస్తవం ఉంది. ఎందుకంటే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ సంపాదించిన దగ్గర నుండి రాజ్యానికి తూట్లుపొడవాలని పెద్ద ప్రయత్నం జరుగుతూ వచ్చింది. ఈ మొత్తం భారతదేశంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ముఖ్యంగా పూలే, అంబేద్కర్, లోహియా, పెరియార్ లౌకికవాదులు గమనిస్తున్నారనేది సత్యం. నిజానికి దక్షిణ భారతదేశంలో అంతర్గర్భంగా బౌద్ధసంస్కృతి వికాసంఉంది. అందుకే దక్షిణ భారతంలో మత ఘర్షణలు ఎక్కువగా జరగలేదు. నరేంద్రమోడీ, రాహుల్ గాంధీ బౌద్ధం పేరుఎత్తకపోవడం, మహాత్మాపూలే, అంబేద్కర్ పేర్లు ఎత్తకపోవడంవలన ఈ పరిణామాలకు మేమేకర్తలం అనే భావన వారిలోఉంది. నిజానికి భారతదేశంలో వచ్చిన లౌకిక భావజాలం వెనుక పెద్ద కథేఉంది. ప్రధాని దళిత ఓబిసి గిరిజనుల ఎంపిలకు ఎక్కువసీట్లు ఇచ్చామని చెప్తున్నారు. అయితే భారతదేశవ్యాప్తంగా దళితులమీద ఆదివాసీల మీద ఓబిసిల మీద గతదశాబ్దంలో జరిగినన్ని దాడులు, హింస, అణచివేత, హక్కుల నిరాకరణ ఏస్థాయిలో ఉన్నాయో ప్రపంచ దేశాలే విస్తుపోయే క్రమంలో దళిత హక్కులను కాలరాసిన ఘటనలు భారతదేశం గుండెల మీద నెత్తుటి మరకలు మిగల్చలేదా? అందుకు పునరాలోచించగలరా? నిజానికి బీహార్‌లో ఈరోజు వస్తున్నఓబిసి చైతన్యం హిందు మతానికి అతీతమైనది కాదా? ఓబిసిలుగా చెప్పబడుతున్న బహుజనులు గొప్ప వృత్తికారులు. సమాజ భవితవ్యానికి మతం కంటె, ఆర్థికాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన ముఖ్యం. కాని ఎన్డీయే ప్రభుత్వంలో కార్పొరేట్ శక్తులు విజృంభించి ఆర్థిక స్వావలంబనంపై ఉక్కుపాదంమోపాయి. నిజానికి అంబేద్కర్ భారతదేశాన్ని పునర్నిర్మించేసూత్రాలను రాజ్యాంగంలో పూర్తిగా పొందుపరిచారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 38ని ఆదేశిక సూత్రాలలో చేర్చడాన్ని ఆర్థిక ప్రజాస్వామ్య సాధనా కృషిలో భాగంగానే చూడాలి. 38వ ఆర్టికల్ క్లాజు-2లో పేర్కొన్నట్టు ప్రజల ఆదాయాలలో ఉన్న అంతరాలను నిర్మూలించడానికి, హోదాలు, సౌకర్యాలు, అవకాశాలలో ఉన్నఅంతరాలను నిర్మూలించడానికి రాజ్యంకృషిచేయాలనేది అంబేద్కర్ లక్ష్యం. మన లక్ష్యమైన ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని స్ఫూర్తిగా కలిగిన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు చాలా విలువైనవి. ఆర్థిక రంగంలో సమానత్వం కోసమే రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచాం అన్నమాటలు అంబేద్కర్ ఆర్థిక విధానానికి అద్దంపడతాయి. స్టేట్ సోషలిజం భారతదేశపు సత్వరపారిశ్రామిక అభివృద్ధికి అత్యవసరం. ప్రైవేట్ వ్యాపార వర్గానికి అంతటి సామర్థ్యంలేదు. అసమానతలు పెరిగిపోతున్నాయి. అంబేద్కర్ చెప్పిన పారిశ్రామిక విధానాన్ని, భూపంపక విధానాన్ని, స్త్రీ పునర్జీవన సూత్రా లను విస్మరించిన ఎన్డీయే ప్రభుత్వం భారతదేశాన్ని కార్పొరేట్ కబంధ హస్తాలలో ఇరికించింది. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చాక దళిత బహుజనులలో ఆర్థిక స్వావలంబనం తగ్గుతూవచ్చింది. మానవ వనరులను, ప్రకృతి వనరులను ఉపయుక్తం చేసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ప్రధానంగా రాజ్యాంగంలోని 31వ ఆర్టికల్‌ను దశాబ్ద భావ రాజకీ యాలు పూర్తిగా విస్మరించాయి. పౌరులు, స్త్రీ పురుషులు సమానంగా తమకు కావలసినంతగా జీవనాధార సాధనాలపట్ల హక్కు కలిగి ఉంటారు. కమ్యూనిటీకి చెందిన భౌతిక వనరుల యాజమాన్యం, కంట్రోలు ఉమ్మడి శ్రేయస్సుకు తోడ్పడేలా ఉంటాయి. ఆర్థికవ్యవస్థ పనితీరు సామాన్యులకు హానికలిగించే విధంగా సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీక రణకు దారి తీయదు. స్త్రీ పురుషులిద్దరికి సమాన పనికి సమాన వేతనం చెల్లించబడుతుంది. అంబేద్కర్ తత్వశాస్త్రంలో తొమ్మిది అంశాలు మూడుఅంచెలుగా వచ్చాయి. స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం మొదటిఅంచనా. విద్య సమీకర ణలు పోరాటం రెండవ అంచనా, బుద్ధం, ధర్మం, సంఘం మూడవ అంచనా. మొత్తం తొమ్మిది అంశాలుగా ముందుకువచ్చాయి. అంబేద్కర్ సామాజిక మానవ వాదానికి ఇవి తొమ్మిది మెట్లుగా పేర్కొనబడ్డాయి. అణగదొక్కబడిన ప్రజల అభ్యున్నతికి సంబంధించిన అంశాలు ముందుకువచ్చినప్పుడల్లా వారి అణచివేతనుండి వారిని లేవనెత్త పూనుకొన్నప్పుడల్లా ఈ సూత్రాలను అన్వయించారాయన. ఈ సూత్రాలను భారత సమాజం మొత్తంగా అభివృద్ధి చెందడానికి కూడా ఉపయుక్తంచేశారు. ఇకపోతే అంబేద్కర్ తన సిద్ధాంత సారాన్నంతా కులనిర్మూలన మీద కేంద్రీకృతం చేశారు. హిందూ మతసారాన్ని ఆయన కులవాదంగా అర్థం చేసుకున్నారు. భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా సాంఘిక బానిసత్వం పోనిదే భారతదేశానికి విముక్తి లేదని ఆయన సిద్ధాంతీకరించారు. నిజానికి రాజ్యాంగకర్త ఆలోచనలు భారత సమాజానికి పునాదులు. పునాదులు మరిచి రాజకీయప్రచార ఆర్భాటంతో విధ్వంసాన్ని నిర్మాణాత్మకంగా ప్రచారం చేసుకున్నంత మాత్రాన ప్రజలునమ్మరు. విద్య పెరిగే కొద్దీరాజ్యాంగ సూత్రాలు అర్థమయ్యేకొద్దీ, స్త్రీలలో చైతన్యం పెరిగే కొలదీ, వాగ్దానాలని, నినాదాలను ప్రజలు నమ్మరు. మతాధిపత్యం ఎంత ప్రమాదమో కులాధిపత్యం అంతేప్రమాదం. మతాధి పత్యం, కులాధిపత్యం కంటే ఇప్పుడు కార్పొరేట్ ఆధిపత్యం భారతదేశాన్ని కుదిపివేస్తుంది. కార్పొరేట్‌ల మూలసూత్రం రిజర్వేషన్‌లను రద్దుచేయడం. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులలో ప్రధానమైనవి విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందడం. ముఖ్యంగా సంక్షేమం అనేది ప్రభుత్వానికి కట్టే పన్ను నుండి పేదల అభ్యున్నతికి ఉపయోగపడేది. నల్లడబ్బు, భూస్వాములు, బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు భారతదేశంలో పన్నుకట్టడం లేదు. పన్ను కడుతున్నది మధ్యతరగతిప్రజలు, ఉద్యోగస్తులు. ఉద్యోగ వ్యవస్థనే రద్దు చేశాక ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడ నుండి వస్తుంది అని అంబేద్కర్ ప్రశ్నించారు. నిజానికి కార్పొరేట్ వ్యవస్థకు బానిసత్వం, ఎవరు గెలుస్తారన్నది ముఖ్యంకాదు. పేదరిక నిర్మూలన, అస్పృశ్యతా నిర్మూలన, ఉత్పత్తి పెంపుదలకు రాబోయే ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తూనే భారత రాజ్యాంగ పరిరక్షణకు నిజాయితీగా కట్టుబడి ఉన్నప్పుడే దేశం ప్రపంచదేశాల పంక్తిలో తలఎత్తుకొని నిలబడగలుగుతుంది. ●

# ప్రైవేటు రాకెట్ 'అగ్నిబాణ్' ప్రయోగం మళ్లీ వాయిదా

### శ్రీహరికోటలో అసలేం జరుగుతోంది?

### అగ్నికుల్ కాస్మోస్ ప్రయోగానికి అడుగడుగునా అడ్డంకులు

### ఇస్రో వరమిచ్చినా ఎగరని రాకెట్



శ్రీహరికోటలోని సముద్రతీరం వద్ద లాంచ్‌ప్యాడ్‌పై అగ్నిబాణ్ రాకెట్,ఇస్రో శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), మే 28 ప్రభాతవార్త:** అంతరిక్షంలోకి అలవోకగా అతిపెద్ద రాకెట్లను సైతం చేరవేస్తున్న సమయాన ఒక చిన్న రాకెట్ శాస్త్రవేత్తలను ముప్పుతిప్పలు పెడుతోంది. అయితే ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తయారు చేసినది కాదు. అయినప్పటికీ మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోనే జరపాల్సి ఉంది.ఇందుకోసం షార్‌లో చెన్నైకి చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ వారు ఒక మినీ ప్రయోగ వేదికను నిర్మించుకున్నారు. అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలలో ఇటీవల ప్రైవేటు భాగస్వామ్యం పెరిగింది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్‌వారు మన శ్రీహరికోట నుంచి విక్రమ్-ఎస్ పేరుతో మినీ రాకెట్‌ను విజయ వంతంగా ప్రయోగించగలిగారు. ఆ స్ఫూర్తితో తమిళనాడుకు చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022నవంబర్‌లో తాము రూపొందించే అగ్నికుల్ ప్రయోగం కోసం ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్నడూ లేనివిధంగా శ్రీహరికోటలోని ఒక ప్రైవేటుసంస్థకు ఇస్రో స్థలం కేటాయించింది. బంగాళాఖాతం తీరంలో అగ్నికుల్ కాస్మోస్ వారు సొంతంగా మినీ ప్రయోగ వేదికను నిర్మించుకున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా దీన్ని ప్రారంభించారు. అయితే దాదాపు 20 నెలలుగా ఇక్కడి నుంచి రాకెట్ ప్రయోగం జరగలేదు. పలుమార్లు ఏర్పాట్లు చేయడం, ఇస్రో పెద్దలు సైతం షార్‌ను చేరుకొని ప్రైవేటు సంస్థకు సహకరించడం వంటి సంఘటనలు జరిగాయి. చివరి నిమిషాల్లో చివరి క్షణాల్లో ఈ రాకెట్ ప్రయోగం నిలిచిపోవడం ఇప్పటికి నాలుగుసార్లు జరిగింది. తాజాగా మంగళవారం ఉదయం 5.45 గంటలకు రాకెట్ ప్రయోగం జరపడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు, కాస్మోస్ సంస్థ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ త్రీడీ ప్రింటెడ్ సింగిల్ పీస్ సెమీ క్రయోదశ రాకెట్ నింగికి ఎగిరితే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘట్టానికి చేరువవుతుందని అంతా ఆశిస్తున్న సమయాన ప్రయోగం వాయిదా పడింది. అప్పటిదాకా లైవ్‌లో ప్రసారం చేస్తున్న దూరదర్శన్ కూడా ఈ కార్యక్రమం నిలిపివేసింది. ప్రస్తుతానికి ప్రయోగం వాయిదా పడిందని, మళ్లీ ఎప్పుడు జరుపుతామన్నది త్వరలోనే చెబుతామని అనంతరం ప్రకటించారు. ఈ అగ్నిబాణ్ రాకెట్ చెప్పుకోవడానికి చిన్నదే అయినప్పటికీ అంతరిక్షంలోని 700 కిలోమీటర్ల దాకా ప్రయాణించి అక్కడి వాతావరణ పరిస్థితులను శాస్త్రవేత్తలకు సమాచారం అందించే సామర్థ్యం కలిగి ఉంది. లో ఎర్త్ ఆర్బిట్‌లో 300 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టగలిగిన సామర్థ్యాన్ని ఇటువంటి మినీ రాకెట్ల ద్వారా ఇస్రో కూడా ప్రయోగించ తలపెట్టింది. అంతకు ముందు ఈ పరిశోధనలు, ప్రైవేటు ప్రయోగాలు విజయవం తమైతే భవిష్యత్తులో ఎంతో మేలవుతుందని ఇస్రో పెద్దలు గుర్తించి అగ్నిబాణ్‌కు అన్నివిధాలా సహకరించారు. అయితే కారణం ఏదో కాని ఈ ప్రయోగం ఎప్పటికప్పుడు వాయిదా పడటం, శాస్త్రవేత్తలను కూడా నిరుత్సాహపరుస్తోంది. 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో నిర్మిం చిన ఈ రాకెట్ పదేపదే వాయిదా పడటంతో ఖచ్చితమైన కారణాలపై పలు విధాలుగా విశ్లేషి స్తున్నారు. ప్రైవేటు పెట్టుబడుల కోసం భారతదేశం తన అంతరిక్ష రంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తున్న సమయాన మల్టీ మిలియన్ డాలర్ల మార్కెట్‌కు దారులు తెరిచే ఇటువంటి ప్రయోగాలు పదేపదే జరగాల్సి న అవసరాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

# చొరబాట్లతో తగ్గిపోతున్న గిరిజన జనాభా

### జార్ఖండ్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**రాంచీ, మే 28:** చొరబాట్లకారణంగానే జార్ఖండ్‌లో గిరిజన జనాభా తగ్గిపోతోందని, సంథాల్ పరగణాల్లో మరింత ఎక్కువ తగ్గుతోందని ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తంచేసారు. జార్ఖండ్‌లోని జెఎంఎం ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చొరబాటుదారులకు మద్దతిస్తోందని వారంతా భూఆక్రమణలు చేస్తూ మహిళలను సమస్యల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. దుంకాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ జెఎంఎం కాంగ్రెస్ రెండూ కూడా రాష్ట్రాన్ని లూటీచేస్తున్నాయని, అవినీతికి వ్యతిరేకంగా మరింత కట్టుదిట్టంగా పనిచేస్తామన్నారు. జూన్4వ తేదీ తర్వాత అవినీతి నేతల భరతం పట్టేస్తామని మోడీ ప్రకటించారు. జార్ఖండ్‌లో చొరబాటు దారులనుంచి సంక్షోభం పెరుగుతోందని, సంథాల్ పరగణాల్లో ఈ సవాల్ మరింతగా ఉందన్నారు. అనేక ప్రాంతాల్లో గిరిజన జనాభా వేగంగా తగ్గిపోతోందని, చొరబాటుదారులు పెరిగిపోతున్నారన్నారు. గిరిజన భూములను వీరు లాక్కుంటున్నారని, గిరిజన తల్లులే చొరబాటు దారుల టార్గెట్ అన్నారు. వారిభద్రత, రక్షణ ఇపుడు సమస్యాత్మకంగా మారిందన్నారు. వారి జీవితాలను కూడా పణంగా పెడుతున్నారని ఆందోళనవ్యక్తంచేసారు. 2022లో జరిగిన సంఘటనలను మోడీప్రస్తావిస్తూ గిరిజన పుత్రికలను 50 ముక్కలుగాచేసి చంపేసారని, అంతటితో ఆగకుండా వారిని సజీవదహనం చేసారని ఒకరి నాలుకను కోసేసారని వీరంతా ఎవరని, జెఎంఎం ప్రభుత్వం ఎందుకు వీరికి మద్దతిస్తోందనిప్రధాని ప్రశ్నించారు. జార్ఖండనుంచే లవ్‌జీహాద్ ప్రారంభం అయిందన్నారు. మతపరమైన రాజకీయాలకు జెఎంఎం ప్రాధాన్యం ఇస్తోందని, బ్రిటిష్ హయాం నుంచి ఆదివారం శెలవుదినంగా వస్తోందని, ఒక్క జార్ఖండ్‌లో మాత్రమే శెలవును శుక్రవారానికి మార్చారని ఆశ్చర్యం వ్యక్తంచేసారు. ఆదివారం హిందువులకు కేటాయించింది కాదని, క్రైస్తవ మతం కోసమని రెండుమూడొందల ఏళ్లనుంచి ఆదివారం శెలవుకొనసాగుతోందని, ఇపుడు జెఎంఎం క్రైస్తవులకు వ్యతిరేకంగా కూడా పోరాడుతోందని ఆయన గుర్తుచేసారు. 2014కు ముందు కుంభకోణాలు మామూలయి పోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటలు దోపిడీలోనే పాలుపంచుకుందని, మోడీ అధికారంలోకి రావడంతోనే మొత్తం నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. గిరిజన పుత్రిక అయిన ద్రౌపది ముర్మును ఓడించేందుకు ఇండియా కూటమి శతవిధాలా ప్రయత్నించిందన్నారు. గడచిన పదేళ్లలో సాధించిన అభివృద్ధికంటే రానున్న ఐదేళ్లలో మరింతగా అభివృద్ధి జరుగుతుందని మోడీ హామీ ఇచ్చారు.

# త్వరలో యుఎస్ వాయుసేనలోకి బి-21 రైడర్ స్టెల్త్ బాంబర్

### అగ్రరాజ్య రక్షణకు 'వెన్నెముక'!



**వాషింగ్టన్, మే 28:** ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోవైపు పశ్చిమాసియాలో ఇజ్రాయెల్- హమాస్ పోరు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ ఘర్షణల్లో అణుబాంబు బెదరింపులు తరచూ వినిపిస్తున్నాయి. తమ ఉనికికి ప్రమాదం తలెత్తితే అణ్వస్త్రాల ప్రయోగానికి ఏమాత్రం వెనకాబోమని అటు రష్యా.. ఇటు ఇరాన్ హెచ్చరిస్తున్నాయి. మరోవైపు ఈ రెండు యుద్ధాల్లో అమెరికా తమ మిత్రపక్షాలవైపు గట్టిగా నిలబడుతోంది. ఈ తరుణంలో అగ్రరాజ్యం ఇటీవల ఓ అత్యాధునిక యుద్ధ విమానానికి సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న బి-21 రైడర్ యుద్ధ విమానాన్ని ప్రయోగాత్మకంగా నవంబర్ 2023లో తొలిసారి పరీక్షించారు. తాజాగా దాని ఫొటోలు బయటకు వచ్చాయి. కాలిఫోర్నియాలో ఎడ్వర్డ్స్ వైమానిక స్థావరంలో పరీక్షిస్తున్నప్పుడు తీసిన చిత్రాలవి. రాడార్ సహా శత్రుదేశాల అత్యాధునిక సాంకేతికతకు సైతం చిక్కకుండా ఎగరగలిగే 'స్టెల్త్ బాంబర్' కావడం విశేషం. అమెరికా వాయుసేనకు వెన్నెముకగా, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానంగా దీన్ని అభివర్ణిస్తుండడం గమనార్హం. వచ్చే యేడాది ఇది విధుల్లోకి చేరుతుందని అంచనా వేస్తున్నారు. డిజైన్ చేసేటప్పుడు నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగానే బి-21 రైడర్ పని చేస్తోందని ఇటీవల సెనేట్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ కమిటీ ముందు అమెరికా రక్షణ శాఖ ఉన్నతాధికారి ఆండ్రూ హంటర్ వెల్లడించారు. ప్రస్తుతానికి ప్రయోగాత్మకపరీక్షలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు విమానం ఎన్నిసార్లు, ఎంత సమయం గాల్లో ఎగిరింది? ఇంకా ఎన్నిసార్లు పరీక్షిస్తారనే విషయాలను మాత్రం గోప్యంగా ఉంచారు. ఇది సాధారణ పేలుడు పదార్థాలతోపాటు అణ్వస్త్రా లను సైతం మోసుకెళ్లేలా రూపొందించారు. దక్షిణ డకోటాలోని ఎల్స్‌వర్త్ వైమానిక స్థావరంలో వీటిని ఉంచనున్నారు. మిస్సౌరీలోని వైట్‌మైన్, టెక్సాస్‌లోని డైస్ వైమానిక స్థావరాలు బ్యాకప్ కేంద్రాలుగా ఉండనున్నాయి. మొత్తం 100 విమానాలను ఉత్పత్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అమెరికా వాయుసేన అధికారులు వెల్లడించారు.

ప్రస్తుతానికి ఆరు తయారీదశలో ఉన్నాయన్నారు. వీటిని అమెరికా సహా మిత్రదే శాల రక్షణలోనూ ఉపయోగిస్తామని తెలిపారు. వీటి తయారీని నార్త్‌రాప్ అనేసంస్థకు అప్పగిం చారు. తొలి ఐదువిమానాలనుఎలాంటి లాభాపేక్షలేకుండా అందించనున్నట్లు ఈ కంపెనీ వెల్లడించింది.

# కేజ్రీవాల్ పిటిషన్

## అత్యవసర విచారణకు సుప్రీంనో..



**న్యూఢిల్లీ,మే 28:** ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు వెకేషన్ బెంచ్ తిరస్కరించింది. ఈకేసుపై ఇప్పటికే చర్చలుజరిగాయని, ప్రస్తుతం తీర్పు రిజర్వులో ఉందని బెంచ్ స్పష్టం చేసింది. కేసు లిస్టింగ్‌కు సంబంధించినతదుపరి చర్యలపై చీఫ్‌జస్టిస్ నిర్ణయం తీసుకుంటారని వివరించింది. కేజ్రీవాల్ తరపు న్యాయవాది వేసిన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించింది. గత వారం మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన బెంచ్ అత్యవసర విచారణగురించి ఎందుకు ప్రస్తావించలేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది సంఘ్వీని ప్రశ్నించింది. కేజ్రీవాల్ తన పిటిషన్‌లో బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన పరీక్షలుచేయించుకోడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కోరారు. మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీనితో సర్వోన్నత న్యాయస్థానం మే 10న మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్2వ తేదీ ఆయన లొంగిపోయి జైలుకు వెళ్లాలని ఆదేశించింది.

# కేదార్‌నాథ్ ఆలయంలో కొనసాగుతోన్న భక్తుల రద్దీ

## 18 రోజుల్లో 5 లక్షల మందికిపైగా దర్శనం



**డెహ్రాడూన్, మే 28:** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఆలయ ద్వారాలు తెరిచిన నాటి నుంచి ఇప్పటి వరకు 5 లక్షల మందికిపైగా భక్తులు బాబా కేదార్‌నాథ్‌ను దర్శించుకున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఈ నెల 10న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు తెరిచిన విషయం తెలిసిందే. ఆలయం తెరిచిన 18 రోజుల వ్యవధిలో 5,09,688 మంది భక్తులు బాబా కేదార్‌ను దర్శించుకున్నారు. మరోవైపు భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యాత్ర ఏర్పాట్లను రుద్రప్రయాగ్ జిల్లా మేజిస్ట్రేట్ సౌరభ్ గహర్వార్ నిరంతరం సమీక్షిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని సంబంధిత అధికారులందరినీ ఆదేశించారు. పంచకేదార్‌లోని ప్రధాన క్షేత్రమైన కేదార్‌నాథ్ ధామ్ ద్వారాలకు అక్షయ తృతీయ సందర్భంగా ఈ నెల 10న తెరిచిన విషయం తెలిసిందే. ఆలయ ప్రారంభోత్సవం రోజునే రికార్డు స్థాయిలో 29,030 మంది భక్తులు బాబా కేదార్ దర్శనం చేసుకున్నారు. అప్పటి నుంచి వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు చార్‌ధామ్ యాత్రకు తరలివెళ్తుండటంతో రవాణా సదుపాయాలకు ఇబ్బందులు తలెత్తున్నాయి. దీంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. చార్‌ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు తప్పనిసరిగా ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ తేదీ కన్నా ముందుగా ప్రయాణం పెట్టుకోవద్దని కోరింది. రిజిస్ట్రేషన్ లేని భక్తులకు యాత్రకు అనుమతించబోమని స్పష్టం చేసింది.

# ఎవరెస్ట్ పర్వతారోహకుడు బన్సీలాల్ మృతి

**ఖాట్మండు, మే 28:** ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించేందుకువెళ్లిన బన్సీలాల్ అనే భారతీయుడు ఖాట్మండులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. లాల్‌మృతికి గల అసలు కారణాలు వెల్లడి కావాల్సి ఉంది. మౌంట్ ఎవరెస్ట్‌నుంచి లాల్‌ను విమానం ద్వారా ఖాట్మండుకు తెచ్చినట్లు పర్వతారోహణవిభాగం,



రాకేష్ గురుంగ్ తెలిపారు. పర్వతారోహణలో బన్సీలాల్‌కు తీవ్రస్థాయి అనారోగ్యసమస్యలు తలెత్తడంతో ఆయన్ను ఎయిర్‌లిఫ్ట్‌చేసామని పెంబా షెర్పా తెలిపారు. బన్సీలాల్ మృతితో ఈఏడాది ఇప్పటివరకూ ఎవరెస్ట్ పర్వతారోహకుల్లో మొత్తం ఐదుగురు చనిపోయారు. ఇప్పటికీ మరో ముగ్గురు పర్వతారోహకుల ఆచూకీ తెలియరాలేదు. మృతిచెందిన పర్వతారోహకులను గుర్తించారు. నేపాల్‌కు చెందిన బస్తాకోటి బినోద్ బాబు(37), మంగోలియాకు చెందిన ఉసుక్ జర్గాల్ త్సెడెన్డాంబా(53), ప్యూరెతెరేన్ ఎల్ఖాగవిజావ్(31) కెన్యా పర్వతారోహకుడు జోషుడా చెర్యూయోత్ కిరుయి కూడా ఉన్నారు. మరో ముగ్గురు పర్వతారోహకులు మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. వారు బ్రిటిష్ జాతీయులు. డేనియల్ పాల్ పాటర్‌సన్(40), పాస్ టెంజీ షెర్పా23, నవాంగ్‌షెర్పా 44 ఏళ్ల వయసు వారని పర్వతారోహణచీఫ్ తెలిపారు. రొమేనియాకు చెందిన గ్యాబ్రియేల్ వియొరెల్ టాబారా(48) మూడో శిబిరంలో చనిపోయారు. ప్రపంచంలోని నాలుగో ఎత్తయిన పర్వతాన్నిఅధిరోహిస్తూ ఆయన చనిపోయాడు. ఈ పర్వతానికి ఎవరెస్ట్ పర్వతానికి వెళ్లే మార్గం కూడా ఒకటేనని ఖాట్మండు పర్వతారోహణ పర్యాటక విభాగంవెల్లడించింది. కాగా గత ఏడాది పర్వతారోహకులు సుమారు 18 మందివరకూ మరణించారు. ఈ మరణాలన్నీ ఎవరెస్ట్ సమీపంలో ఎనిమిదివేల మీటర్ల ఎత్తుపరిధిలోనే ఉన్నాయి. దీన్నే డెత్‌జోన్‌గా భావిస్తారు. ఇక్కడ ఆక్సిజన్‌స్థాయి తక్కువగాను, ప్రతికూల వాతావరణంతో ఉంటుంది. అనారోగ్యం ముప్పు పెరుగుతుంది. ప్రపంచంలో ఎత్తైన తొలి పది పర్వతాల్లో ఎనిమిది నేపాల్ లోనే ఉన్నాయి. ఈ ఏడాది 900 మందికి నేపాల్‌ప్రభుత్వం అనుమతులిచ్చింది. వీరిలో 419 మంది ఎవరెస్ట్‌కోసం దరఖాస్తుచేస్తే ఇప్పటికే అనేకమంది పర్వతారోహకులు షెర్పాలు ఈ శిఖరం అధిరోహించారు. మరోవైపు చైనాకూడా టిబెట్ మార్గం మీదుగా ఈ ఏడాది అనుమతులిస్తోంది.

# 'పోల్' పదనిసలు



మంగళవారం కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కలిసిన సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు నరద్‌రాయ్, ఎస్‌బిఎస్‌పి నాయకుడు రాజ్‌బర్‌లు

## బెంగాల్‌లో మెజార్టీ సీట్లు మావే: ప్రధాని మోడీ



**కోల్‌కత్తా, మే 28:** బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ మనుగడకోసం పాకులాడుతోందని, గతఅసెంబ్లీ ఎన్నికల్లో కూడా స్పష్టం అయిందని, తమకు మూడే సీట్లుఉన్నాయని, బెంగాల్‌ప్రజలు మమ్మల్ని మూడునుంచి 80 సీట్లకు పెంచారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లోను, ఈసారి పార్లమెంటు ఎన్నికల్లోకూడా బెంగాల్‌ప్రజలు ఎంతో ఆదరించారని, బిజెపికి దేశంలోనే మంచి పనితీరుచూపించిన రాష్ట్రంగా బెంగాల్ నిలుస్తుందని, ఈరాష్ట్రంలో బిజెపి ఈసారి మెజార్టీసీట్లు సాధిస్తుందని మోడీ ధీమా వ్యక్తం చేసారు. 2019 ఎన్నికల్లో బిజెపి పటిష్టం అయిందని, టిఎంసికి పట్టున్న ప్రాంతాల్లో కూడా బిజెపి జెండా ఎగురవేసామన్నారు. అక్కడ అధికార టిఎంసి 22 స్థానాలు సాధిస్తే మేం రెండోస్థానంలో నిలిచి 18స్థానాలు గెలిచామని మోడీ అన్నారు. ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో కూడా పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు వన్‌సైడ్ అవుతాయని ప్రజలు బిజెపిని ప్రజలు ఆశీర్వదిస్తారని చెప్పారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన అన్ని ఒబిసి సర్టిఫికేట్లను రద్దుచేయాలని హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని మోడీ టిఎంసి ప్రభుత్వంపై మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీపైనా నిప్పులు చెరిగారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడాన్ని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. రాజ్యాంగం ఇలాంటి రిజర్వేషన్లను అనుమతించలేదన్నారు. కోర్టు ఉత్తర్వులను పాటించని మమతా బెనర్జీ వ్యాఖ్యలను తప్పుపట్టిన మోడీ న్యాయవ్యవస్థను కూడా వారు తప్పుపడుతున్నారని ఆరోపించారు. మైనార్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడం అనేక పాపాన్ని మొదట ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారని, సుప్రీం కోర్టు, హైకోర్టులు వీటిని తిరస్కరించాయని, రాజ్యాంగం అనుమతించదని కోర్టులు కొట్టివేసాయన్నారు. ఇపుడు తెరవెనుక కసరత్తులు చేస్తూ అన్ని తెగల ముస్లింలను కూడా ఒబిసి కేటగిరీలోకి తీసుకువచ్చే కుతంత్రాలు చేస్తున్నారన్నారు. హైకోర్టు తీర్పు వచ్చినతర్వాత వారు ఎంత కుట్రలు చేస్తున్నారో తెలిసిందన్నారు. ఇది కేవలం ఓటు బ్యాంకు రాజకీయం మాత్రమేనని ఇపుడు విపక్షాలు న్యాయవ్యవస్థను సైతం విమర్శించే స్థాయికి వెళ్లాయని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా సరే మేం కోర్టు ఉత్తర్వులు సైతం పట్టించుకోమని విపక్షనేతలు చెపుతున్నారని, ఈపరిస్థితులను పరిణామాలను బిజెపి ఎన్డీయే ఎంతమాత్రం అంగీకరిం చబోదని మోడీ అన్నారు. ఆరువిడతల లోక్ సభ ఎన్నికలు పూర్తి అయ్యాయి. తుదివిడత ఎన్నికలు 57 నియోజకవర్గాలకు ఎనిమిది రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాల్లో జరుగనున్నాయి. ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీ వెల్లడి అవుతాయి.

## రిజర్వేషన్లపై 50% పరిమితులు ఎత్తివేస్తాం

### ఉత్తరప్రదేశ్ ఎన్నికల ర్యాలీల్లో రాహుల్ గాంధీ



**లక్నో,మే 28:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని ఎఐసిసి నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఏడో విడత ఎన్నికలకోసం ఆయన ఉత్తరప్రదేశ్‌లో విస్తృతప్రచారం నిర్వహించారు.చ ఎన్నికల ర్యాలీల్లో మాట్లాడుతూ ఇండియా కూటమి రాజ్యాంగంవైపు ఉంటే మరోవైపు రాజ్యాంగాన్నే రద్దుచేసేందుకు మరోవైపు కుట్రలు జరుగుతున్నాయన్నారు. తమ కూటమి రాజ్యాంగపరిరక్షణకే కట్టుబడి ఉందన్నారు. సమాజ్‌వాది పార్టీచీఫ్ అఖిలేష్‌యాదవ్ కూడా ఈ ర్యాలీలోపాల్గొన్నారు. తాను భగవంతుడు పంపిస్తే వచ్చానని చెపుతున్న మోడీ కేవలం ఆదానికి సాయం చేసేందుకే పంపించినట్లున్నారని, నిరుపేదలకు సేవచేసేందుకు కాదని అన్నారు. రిజర్వేషన్లపరిమితిని ఎత్తివేసి గిరిజనులు,దళితులకు ఎంతమేరకు అవసరమో అంతమేరకు పొడిగిస్తామని, ఒబిసి,నిరుపేదలకు మరింత మేలు చేకూరేవిధంగా రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. బిజెపినేతలు రిజర్వేషన్‌హక్కులు దళితులు, గిరిజనులు, ఒబిసిలనుంచి లాగేసుకోవాలనిచూస్తున్నారని అయితే ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 50శాతం రిజర్వేషన్‌పరిమితులను సడలిస్తామని అన్నారు. న్యాయస్థానాలు 50శాతం రిజర్వేషన్ పరిమితులు విధించాయని రాజ్యాంగబద్ధంగా తాము దళితులు, ఒబిసిలు, గిరిజనులు, నిరుపేదలకు ఎంత మేర అవసరమో అంతమేరకు సడలిస్తామని అన్నారు. ఈ ఎన్నికలు రాజ్యాంగపరిరక్షణకు నిర్దేశించినవని, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు మార్పు చేయాలని చేస్తున్న కుట్రలను తిప్పికొడతామన్నారు. రాజ్యాంగమే గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాయని, జల్, జంగిల్‌జమీన్ హక్కులు కూడా కల్పించిందన్నారు. 400సీట్లకుపైగా గెలుస్తామని చెపుతున్న ఎన్డీయే కూటమి రాజ్యాంగాన్ని మార్చేయాలనిచూస్తున్నదని అన్నారు. బిజెపికి 150 సీట్లకు మించి రావని ఆయన జోస్యం చెప్పారు. గడచినపదేళ్లలో నిరుద్యోగం ప్రభలిపోయిందని, రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులను వంచించిందని రాహుల్ దుయ్యబట్టారు. ఉపాధి లేకనే గిరిజనులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని, రైతులకు గిట్టుబాటుధరలు లభించడంలేదన్నారు. రైతులకు రుణమాఫీకి ముందుకరాని ఎన్డీయే సర్కారు 22 మంది సంపన్నులకు మాత్రం 16 లక్షలకోట్లరుణాలు రద్దుచేసిందన్నారు. పెసా చట్టం తెచ్చి మీహక్కులను పరిరక్షించామని, భూసేకరణ, గిరిజన బిల్లులతో మీకు హక్కుల పునరుద్ధరణ చేసామన్నారు. ప్రతి కుటుంబంలోని ఒక మహిళకు సాలీనా లక్షరూపాయలు ఇచ్చి వారిని పేదరికంనుంచి విముక్తికల్పిస్తామన్నారు. యువపట్టభద్రులకోసం పెహ్లీ నౌకరీ పక్కీ పథకం తెస్తున్నామన్నారు. ప్రతి యువకుడికి శిక్షణ ఇచ్చి వారికి లక్ష రూపాయలు సాలీనా భృతి కూడా కల్పిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే 30 లక్షల ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామన్నారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లవేతనాల పెంపుతోపాటు ఎంఎన్‌రేగా వేతనాలు కూడా రోజుకు 400కి పెంచుతామన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను ప్రవేశపెట్టి యువతను వెట్టికార్మికులుగా మార్చివేసిందన్నారు. ఈ వ్యవస్థను రద్దుచేసి యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని రాహుల్ అన్నారు. అంతేకాకుండా రైతుల గిట్టుబాటుధరలకోసం ఎంఎస్‌పికి చట్టభద్దత కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.

## ఒడిశాలో అధిక సీట్లు ఖాయం: అమిత్‌షా



**భువనేశ్వర్, మే 28:** ఒడిశాలో ఈసారి బీజేపీ అధిక స్థానాలు గెలుచుకుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. రాష్ట్రంలో 17 లోక్‌సభ, 75 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని చెప్పారు. మంగళవారం భద్రక్ లోక్‌సభ నియోజక వర్గం పరిధిలోని చాంద్‌బలిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా పాల్గొని మాట్లాడారు. జైన్ 4 తర్వాత నవీన్ బాబు సీఎంగా ఉండరన్నారు. 25 ఏళ్ల తరబడి ఒడిశాకు ఒడియా భాష సంస్కృతి, సంప్రదాయాలు తెలిసిన కొత్త వ్యక్తి సీఎంగా రాబోతున్నారన్నారు. ప్రస్తుతం తమిళ్‌బాబు (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వీకే పాండియన్) తెర వెనుక ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన యువత ఉపాధికోసం ఇక్కడే పరిశ్రమలు స్థాపిస్తామని హామీ ఇచ్చారు.



మంగళవారం రంగారెడ్డి పార్థివదేహం వద్ద టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# రంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన మల్లు రవి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ప్రముఖ ఇంజినీరు సాగునీటి ప్రాజెక్టు సలహాదారుగా గత ప్రభుత్వంలో పనిచేసిన రంగారెడ్డి పార్థివదేహాన్ని మంగళవారం సందర్శించి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి నివాళులు అర్పించారు. కొండపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.
నాగర్‌కర్నూల్ జిల్లా గన్యావల గ్రామానికి చెందిన రంగారెడ్డి కాలు విరిగి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని మల్లు రవి కోరారు. రంగారెడ్డి అంత్యక్రియలు మంగళవారం జూబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో జరిగాయి. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కూడా రంగారెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.
రంగారెడ్డి మృతితో తెలంగాణ సాగు నీటి రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని కోల్పోయిందని వ్యాఖ్యానించారు. ఆయన లేనిలోటు నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగంపై పడుతుందని ఆయన అన్నారు.

# ప్రభాకర్‌రావు స్వదేశానికి రాకుండా బిఆర్ఎస్ నేతల బ్రేక్

## మా ప్రభుత్వానికి ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం లేదు

## మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు పోలీసు అధికారి ప్రభాకర్‌రావును స్వదేశానికి రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన తెలంగాణకు వచ్చి జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పేనే ఈ కేసుకు పురోగతి వస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పెట్టుబడులు పెట్టి విదేశాల నుంచి పరికరాలు తెప్పించుకున్నారని సొంత ఎమ్మెల్యేలపై కూడా నిఘా పెట్టినారని ఆయన ఆరోపించారు. ఫోన్‌ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబం బాగోతం ఒక్కొక్కటి బయటకు వస్తుందని ఆయన వివరించారు. తెల్లచొక్కాలు వేసుకున్న నాయకులకు ఖాకీ బట్టలు వేసుకున్న పోలీసుల నిబద్ధతకు పరీక్ష అని ఆయన అన్నారు. వేల మంది ఫోన్ ట్యాపింగ్ జరిగింది అని ఆయన అన్నారు. ఎప్పుడు అధికారంలో ఉండాలని ట్యాపింగ్ జరిపారు. డిజిపిని కలిసి కూడా నేను మొదట ఫిర్యాదు చేశాను. మా ప్రభుత్వంకు ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరంలేదని బిఆర్ఎస్ తన మంత్రులు ఎమ్మెల్యేల ఫోన్లపై కూడా నిఘా వుంచిందని అన్నారు.

**గువ్వల బాలరాజు ప్రోద్బలంతో నా ఫోన్ ట్యాపింగ్ :అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రోద్బలంతోనే నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు. ఆయనపై చర్యతీసుకోవాలని డిజిపికి డిజిపికి ఫిర్యాదు చేశామనని ఆయన తెలిపారు. పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేశారనిఅంతే కాదు ఆయన కుటుంబసభ్యుల ఫోన్లపై కూడా నిఘా వుంచారని ఆయన ఆరోపించారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన అందరి ఫోన్లు ట్యాపింగ్ చేశారని అన్నారు. యాంటీ సోషల్ ఎలిమెంట్‌పై వాడాల్సిన ట్యాపింగ్ సోషల్ ఎలిమెంట్‌పై వాడారు అని ఆయన అన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌లో 30 మంది పోలీసు అధికారుల పాత్రలో ఉందని ఆయన అన్నారు. వెంటనే విచారణ చేసిదోషులను శిక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరుతా అని ఆయన అన్నారు.

**ప్రత్యేక శాసనసభ నిర్వహించి ట్యాపింగ్‌పై చర్చించాలి: టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్**

ఫోన్‌ట్యాపింగ్ విషయంలో ప్రత్యేక శాసనసభ ఏర్పాటు చేసి చర్చించి చట్టవ్యతిరేకంగా పాలన సాగించిన బాధ్యులను అసెంబ్లీ నుంచి బహిష్కరించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాలన కోసం కాకుండా ఫోన్‌ట్యాపింగ్ మిషన్ తీసుకొచ్చి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రముఖ వ్యక్తుల గోప్యతకు భంగం కలిగించారని ఆయన ఆవేదనచెందారు. కెటిఆర్,హరీశ్‌రావు సూచనల మేరకు ఫోన్‌ట్యాపింగ్ జరిగిందని మాజీ డిసిసివిచారణలో సంచలన విషయాలు తెలిపారని ఆయన తెలిపారు. ప్రతిపక్షనేతగా ఉన్న ఆనాటి టిపిసిసి రేవంత్‌రెడ్డి,ఆయన కుటుంబ ఫోన్‌లను కూడా ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు.

# కీరవాణి, అందెశ్రీని విమర్శించే స్థాయి ఆర్ఎస్ ప్రవీణ్‌కు లేదు

## పెత్తందారుల చేతిలో ఆయన కీలుబొమ్మ: వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో గొప్ప సంగీత దర్శకుడు కీరవాణి, సినిమా పాటల రచయిత అందెశ్రీని విమర్శించే స్థాయి నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి బిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పెత్తందారుల చేతిలో కీలు బొమ్మగా మారినారని ఏనుగు ఎక్కి ప్రగతి భవన్ వైపు పోదామన్న వ్యక్తి ఇప్పుడు కారుఎక్కి దొరలకు వూడిగం చేస్తున్నారని దుయ్య బటారు. స్వేరో అనే సంస్థను పెట్టి దొంగ లను పోషించాడని నాగరాజు విమర్శించారు. ఆర్ఎస్ ప్రవీణ్ మోసపూరిత మాటలు నమ్మొద్దని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు చీల్చడానికి బిఎస్పీలో చేరిండు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరోపించారు. దళితులకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్‌కే సాధ్యం అని అన్నారు.

# మోడీ హయాంలో పెరిగిన దేశ ప్రతిష్ట

## మాజీ మంత్రి ఈటల

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి హయాంలో భారతదేశ ప్రతిష్ట పెరిగిందని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం వారణాసిలో ఈటల రాజేందర్ బృందం ఎన్నికల ప్రచారం నిర్వహించింది. బిజెపిఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్, చాడా సురేష్‌రెడ్డి, దన్‌పాల్ సూర్యనారాయణ, తిరుపతియాదవ్, గంగాధర్‌గౌడ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోనార్పూర్‌లో వారణాసి తెలుగు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులతో సమావేశం అయ్యారు. వీరంతా ఎన్నో సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడ్డారు. మోడి మమ్మల్ని గెలిపిచేందుకు తెలంగాణాకు వచ్చారు, ఇప్పుడు మా అభ్యర్థన ఒక్కటే మోడికి ఓటు వేయాలన్నారు. మేము మీ అందరికి కలుసుకోవడం అదృష్టంగా ఉందని ఈటల రాజేందర్ వారితో పేర్కొన్నారు. మోడి హయాంలో భారతదేశ ప్రతిష్ట పెరిగిందని, ఆయన ప్రపంచంలోన అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారన్నారు. మోడికి సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరారు.

# కుంభకోణాలపై బిఆర్ఎస్, కాంగ్రెస్‌లవి దొంగాటలు

## బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కుంభకోణాలు, నేరాల్లో మరో అతి పెద్దది ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశానికే మాయని మచ్చ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కుటుంబం, వారి సన్నిహిత పోలీసు అధికారుల బృందం నడిపించిన ఈ వ్యవహారం దేశాన్ని కుదిపేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్నే పరిహార చేసే స్థాయిలో సెల్‌ఫోన్ ట్యాపింగ్‌లు చేయించడం చూస్తుంటే రాష్ట్రాన్ని, దేశం ఎంత ప్రమాదంలో పడుతుందో అర్థమ తోందన్నారు. ఇంటలిజెన్స్ మా జీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు, భుజంగరావు, తిరుపతన్న వంటి పోలీసు ఆఫీసర్లతో ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించి రాజీకయ స్వార్థం కోసం వాడుకుని వ్యక్తిగత స్వేచ్ఛను హరించి, దేశ భద్రతకు విఘాతం కలిగే వ్యవహరించే వారిని శిక్షించాల్సింది పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌లు అన్ని అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే చేయించినట్లు ప్రభాకర్‌రావు అంగీకరించినట్లు తెలిసిందన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ధరణి కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్ వంటి వ్యవహారాల్లో సూత్రదారులను కాపాడుతూ, కాంగ్రెస్ అధికారాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. నీకు నేను, నాకు నువ్వు అనే రీతిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొంగాటలు ఆడుతున్నాయన్నారు. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసుల మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసులు మూసివేసే కుట్ర జరుగుతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ భనరదతకు ముప్పు కలిగించేలా, అనేక మంది వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా, కొందరి జీతాలను రోడ్డుపడేసేల వ్యవహరించిన కెసిఆర్ అండ్ కో టీమ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రాహుల్ ప్రధాని కాగానే చట్టాలు మార్చాలి

## ప్రజానమ్మకం కోల్పోతున్న చట్టాలు

## నయీమ్ దాచిన డబ్బులు ఏమయ్యాయి? : పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బ్రిటిషు కాలంలో తెచ్చిన చట్టాలు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కాగానే మార్పు చేయాలని పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంత రావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జ్యుడీషియల్ రిమాండ్‌ను 14రోజులకు మించి పెంచాలని ఢిల్లీ లిక్కర్ కేసులు పురోగతి లేవని వేగిరతం చేసి నిందితులను శిక్షించాలని ఆయనడిమాండ్ చేశారు. అదేవిధంగా ఫోన్ ట్యాపింగ్ కేసు దోషులను కూడా వెంటనే శిక్షలు పడాలని ఆయన కోరారు. ఇందిరాగాంధీ పంచిన భూములు ఇపుపడు దొండలచేతిలోకి పోయాయని ఆయన ఆవేదన చెందరారు.క్రిమినల్ నయిమ్ దాచిన డబ్బులు ఏమైనాయని ఆయన ప్రశ్నించారు. నయిమ్ డైరీ గల్లంతైందని ఆవేదన చెందరాఉ. చట్టాలు సమూలంగా మార్చితే ఇలాంటి లొసుగులు ఉండవని ప్రజలకు చట్టలపై నమ్మకం పోతుందని విహెచ్ బాష్యం చెప్పారు. నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కొత్తగా మూడు చట్టాలు సూచించారని వాటిని స్వాగతిస్తామాని ఆయన అన్నారు. దోషులకు త్వరగా శిక్షపడుతుంది న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. పేద ఇంట్లో ఆడపిల్లలను తీసుకొని వెళ్ళి రేప్ చేసి చంపితే ఇప్పటి వరకు ఆ కుటుంబంకు న్యాయం జరగలేదని అన్నారు. నర్మాదా బచావో రైతులకోసం మేధాపాట్కార్ ఎంతో పోరాటం చేస్తే 23ఏళ్ళకు రైతులకు న్యాయం లభించిందని వి.హనుమంతరావు గుర్తుచేశారు. అందరికి ఉపయోగపడే చట్టాలు తేవడానికి ఎన్నో అడ్డంకులు ఉన్నాయని ఆయన అన్నారు.

# 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** నకిలీ పత్తి విత్తనాలను విక్రయించే ముఠా పట్టుపడింది. వారి నుండి 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఈదులగూడ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలో వీటిని పట్టుకున్నారు. వాటిని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ పత్తి విత్తనాలుగా తేల్చారు. ఈ నేపథ్యంలో 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను ముఠా సభ్యుల నుండి స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా నుండి వాటిని కొనుగోఉ చేసి తీసుకొచ్చినట్లు ముఠ సభ్యులు విచారణలో వెల్లడించారు.

# ఇంజినీరింగ్ సీట్ల భర్తీలో అవకతవకలు జరగనీయొద్దు

## ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రికి బిజెవైఎం అధ్యక్షుడు మహేందర్ వినతిపత్రం



మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రికి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ తదితరులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థుల సీట్ల భర్తీ విషయంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని, డోనేషన్ల పేరు మీద విద్యార్థుల తల్లిదండ్రులపై అధికార భారం మోపుతూ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు స్పాట్ అడ్మిషన్ జరిపే విషయంలో, విద్యార్థులు స్లైడింగ్ పద్ధతిలో గ్రూపులు మార్చుకునే విషయంలో పారదర్శకంగా జరిగేటట్లు చూడాలని కోరినట్లు తెలిపారు.
విచ్చలవిడిగా విద్యామీద వ్యాపారం చేస్తున్న టువంటి ఇంజనీరింగ్ కళాశాలలపై కట్టు దిట్టమైన చర్యలు చేపట్టి వాటిని నియంత్రిం చాలన్నారు. దీని ద్వారా పేద విద్యార్థులకు న్యాయం జరిగేటట్లు చూడాలన్నారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్న టువంటి తెలంగాణ విశ్వవిద్యాలయాల విసిలా నియామకం న్యాయ బద్ధంగా అర్హత కలిగిన వారికి ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విసిల నియామకంపై సరైన నియమ, నిబంధనలు పాటించకపోతే బిజెవైఎం రాష్ట్ర శాఖ తరుపున అన్ని విశ్వవిద్యాలయాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్‌యోగి, సంతోష్, సందీప్, చిత్తరంజన్, తరుణ్‌రెడ్డి, ప్రవీణ్, సుధీంద్రశర్మ, అరవింద్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# సురవరం జీవితచరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

## శాంతా బయోటిక్స్ సంస్థ వ్యవస్థాపకుడు కె.ఐ. వరప్రసాద్‌రెడ్డి



ఉడయవర్లుకు అవార్డును ప్రదానం చేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని శాంతా బయోటిక్స్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ కె.ఐ. వరప్రసాద్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన పేరుమీద సాహిత్య అవార్డులను ప్రతి ఏడాది ప్రదానం చేయాలని, ఆయన రచనలు నేటి తరానికి, భవిష్యత్తు తరాలకు తెలియ జేయాలని చెప్పారు. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సురవరం 128వ జయంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం బషీర్‌బాగ్‌లో సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ పాత్రికేయులు తిరునగరి ఉడయవర్లుకు సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సురవరం పేరు మీది జర్నలిజంలో నిష్ణతులైన ఒకరికి అవార్డు ప్రదానం చేయడం మంచిదేనని, అలాగే సాహిత్య కారులకు కూడా అవార్డ్ును ప్రదానం చేయాలని, ఇందుకు తనవంతు సహకారం అందిస్తానని ట్రస్ట్‌కు తెలియజేశారు. ఉడయవర్లు సురవరం ప్రతాపరెడ్డి అవార్డుకు అన్ని విధాల అర్హుడని చెప్పారు. సురవరం అన్ని రంగాలలో రాణించిన మహాపురుషుడని, అందరిని ప్రోత్సహించారని, గోల్కొండ పత్రికను విజయవంతంగా నడిపించారని, నాటి రాజుల కాలంలోనే తెలంగాణ గళం విప్పిన మహా యోధుడని, గోప్ప చరిత్రను సృష్టించారని ఆయన కొనియాడారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ట్రస్ట్ అధ్యక్షుడు డా.ఏల్లూరి శివారెడ్డి మాట్ాడుతూ ప్రతాపరెడ్డి జర ్నలిజంలో ఎవరికి భయపడలేదని, నిర్భయంగా వ్యాసాలు, కథనాలు రాశారని గుర్తు చేశారు. అవార్డు గ్రహీత ఉడయవర్లు మాట్లాడుతూ ప్రతాపరెడ్డి పేరు మీద తనకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. తెలుగు సాహిత్య లోకంలో సురవరంను మించిన వారు మరొకరు లేరన్నారు. ఈ సభలో టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ, ట్రస్ కార్యదర్శి సురవరం పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# సిఎం హామీ మేరకు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ జారీ చేయాలి

## ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ మేరకు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఉప ఎన్నిక ముగిసినందున ఎన్నిక కమిషన్ అనుమతితో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సడలింపు తీసుకుని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు యుఎస్‌పీసీ, జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జరిపిన చర్చల్లో ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని వంఎటనే షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. కానీ నేటి వరకు ఎన్నికల సంఘానికి ప్రభుత్వం నుంచి లేఖ పంపకపోవడం విచారకరమన్నారు. గత తొమ్మిదేళ్లుగా పదోన్నతులు, ఆరేళ్లుగా బదలీలు లేక ఉపాధ్యాయులకు విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు.
ఉపాధ్యాయుల పదోన్న తులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటం కాలన్నీ తొలగిపోయినందున గత అక్టోబర్‌లో అర్థాంతరంగా నిలిపివేసిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. గత అక్టోబర్‌లో బదలీ అయిన స్కూల్ అసిస్టెంట్స్ అందరినీ రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను కూడా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు.

# రూ.7 వేల కోట్లకు చేరిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** సంక్షేమ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ.7 వేల కోట్లకు చేరుకున్నాయి. బకాయిల కోసం ఇప్పటికే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యా సంవత్సరం త్వరలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో బకాయిలు వసూళ్ల కాలేజీ యామాన్యలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై వత్తిడి తెస్తున్నాయి. పైచదువుల నిమిత్తం ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లు ఇచ్చేందుకు కాలేజీ యాజమాన్యాలు నిరాకరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలువురు పేదవిద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ తదితర చదువుల నిమిత్తం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను చెల్లిస్తోంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయం నుండి నాలుగేళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.5,500 కోట్లతో ఉపకార వేతనాలు కలుపుకొని ఇప్పటి వరకూ మొత్తం 7 వేల కోట్ల రూపా యలకు బకాయిలు చేరుకున్నట్లు సంక్షేమ శాఖల అధికారులు లెక్కకడుతున్నారు.

# సింగరేణిలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** గతంలో ఎన్నడూ లేని విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్న సింగరేణి 70.02 మిలియన్ టన్నుల వార్షిక లక్ష్యాన్ని నమోదు చేసింది. సింగరేణి అధికారవర్గాల సమాచారం ప్రకారం ఇది అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగా, ఆ కాలానికి 2,222 కోట్ల రూపాయల మేర లాభాలను ఆర్జించింది.

# బిసి రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలి

## మంత్రి సీతక్కకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి



మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కులగణన చేసి బిసి రిజర్వేషన్లను 20నుంచి 42శాతానికి పెంచాలని ఆతర్వాతే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తుందని బిసి రిజర్వేషన్లు పెంచకుండా వాటిని నిర్వహించొద్దన్నారు. ఒకవైపు కులగణన చేస్తామని చెప్పి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభల్లో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచి బడ్జెట్ కేటాయిస్తామని బిసి ఎజెండా ఎత్తుకుని బిసిల అభిమానం చూరగొంటుంటే ఇక్కడ బిసిలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బిసిలకు 45శాతం ప్రాతినిథ్యం కల్పించారని జనరల్ స్థానాల్లో కూడా బిసిలకు జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపిపి, చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు ఇస్తుంటే ఇక్కడ రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేయడం తగదన్నారు. కావున ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 42శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంత్రిని కలిసినవారిలో గుజ్జ కృష్ణ, రాజ్‌కుమార్, నిరంజన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మూడోరోజు ఇంటర్ పరీక్షల్లో 27 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

## ప్రథమ సంవత్సరంలో 95 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94 శాతం హాజరు

## 926 కేంద్రాల్లో కొనసాగుతున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో మూడో రోజు భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. మొదటి, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో 27 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.
శుక్రవారం నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. మంగళవారం జరిగిన ఇంటర్ పరీక్షల్లో మొదటి సంవత్సరంలో 18 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. ద్వితీయ సంవత్సరంలో 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.
మంగళవారం ఇంటర్ మొదటి సంవత్సరం గణితం పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షలు జరుగగా .. పరీక్షలకి 1,89,656 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,78,372 మంది హాజరయ్యారు. కరీంనగర్‌లో మూడు, ఖమ్మంలో 12, మెదక్ ఒకటి, నిజామాబాద్ ఒకటి, రంగారెడ్డి జిల్లాలో ఒకటి చొప్పున మొత్తం 18 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.
ఇంటర్ సెకండియర్ గణితం పేపర్-2ఏ, బోటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2 పరీక్షలు జరుగగా .. పరీక్షలకి 68,871 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 64,682 మంది హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, కామారెడ్డి జిల్లాలో 4, హైదరాబాద్ జిల్లాలో రెండు మొత్తం 9 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

# తెలంగాణలో నాటుసారా తయారీపై ఉక్కుపాదం

## మూడు నెలల్లో పూర్తిగా నిర్మూలనే లక్ష్యం

## ప్రాథమిక దశలోనే అణచివేత

## సిఎం రేవంత్ ఆదేశాలతో నార్కోటిక్స్‌పై ప్రత్యేకదృష్టి

## పది రోజుల్లోనే 598 కేసులు నమోదు, 383 మంది అరెస్టు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** తెలంగాణలో నాటుసారాను తుదముట్టించడమే లక్ష్యంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఆగస్టు 31 నాటికి రాష్ట్రంలో నాటు సారాను పూర్తి స్థాయిలో నిర్మూలించడంలో భాగంగా గత పది రోజులుగా నాటు సారా తయారీ, ముడి సరుకుల రవాణాపై యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. నాటు సారా తయారీ కేంద్రాలపై విస్తృతంగా దాడులు నిర్వహించి నాటు సారా తయారీకి వినియోగించే పటిక బెల్లం, స్పటిక (ఆలం)ను భారీ స్థాయిలో సీజ్ చేసింది. అంతేకాకుండా నిందితులపై కేవలం పది రోజుల్లోనే 598 కేసులు నమోదు చేసింది. నాటు సారా తయారీని ప్రాథమిక దశలోనే అణచివేయాలనే అంశంపై ఎక్కువగా దృష్టి సారించిన యంత్రాంగం ముడి సరుకుల రవాణాను అడ్డుకోవడమే లక్ష్యంగా దాడులు చేస్తూ ఆ దిశగా ఫలితాలు సాధించడంలో విజయం సాధించింది.

ఈనెల 17న తెలంగాణలోని అన్ని జిల్లాలలోని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఆగస్టు 31 నాటికి తెలంగాణలో నాటు సారాను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యంగా పని చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఎన్.శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆ శాఖ అధికార యంత్రాంగానికి స్పష్టమైన సూచన చేశారు. ప్రధానంగా నాటు సారా తయారీ కేంద్రాలతో పాటు తయారీకి వినియోగించే ముడి సరుకుల రవాణాపై నిఘా పెట్టాలని ఆదేశించారు. దీంతో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం ఎక్కడికక్కడ నిఘా పెట్టి భారీగా బెల్లం సరఫరా చేసే వాహనాల్ని సీజ్ చేశారు. ఈ దాడుల్లో భారీగా నల్లబెల్లం, స్పటిక పట్టుబడింది. కేవలం పది రోజుల్లో నిర్వహించిన దాడుల్లో 2659 లీటర్ల నాటుసారా, దాని తయారీకి వినియోగించే 19477 కిలోల బెల్లం, 1617 కిలోల స్పటికను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా రూ.10 లక్షల విలువ చేసే బెల్లం, రూ.లక్ష విలువ చేసే ఆలంను సైతం పట్టుకున్నారు. మొత్తంగా పది రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దాడుల్లో 598 కేసులు నమోదు చేసి 383 మందిని అరెస్టు చేయడంతో పాటు 93 వాహనాలను సైతం సీజ్ చేశారు. నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తున్న సమయంలో నాటుసారా తయారీకి వినియోగించే 82,540 లీటర్ల బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు నాటు సారాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ శాఖపై సీఎం నిర్వహించిన సమీక్షా సమావేశం సందర్భంగా తెలంగాణలో ఎక్కడా మత్తు మందుల విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలనీ, మందుల రవాణా సాగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖతో పాటు పోలీసు శాఖను ఆదేశించారు. ఈమేరకు నార్కోటిక్ వినియోగ ప్రాంతాలను గుర్తించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. జూన్ 1 నుంచి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దాడులను మరింత ముమ్మరం చేయడానికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశారు. తెలంగాణలో మత్తు మందుల విక్రయాలతో పాటు నాటుసారా తయారీలు, అమ్మకాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ సమాయత్తమైంది. వీటన్నిటితో పాటు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో మరో విభాగమైన నాన్ లిక్కర్ పెయిడ్ మద్యాన్ని ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణకు తరలకుండా పటిష్టమైన ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు పంచిన బిఆర్ఎస్

## ఆ పార్టీ గుర్తింపు రద్దు చేయాలి

## రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రఘునందన్‌రావు వినతిపత్రం



**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసిందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందర్‌రావు అన్నారు. మంగళవారం రాష్ట్రఎన్నికల ప్రధానాధికారి కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఈసి నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బి ఆ ర్ ఎ స్ న ఇష్టారీతిన డబ్బు లు పంచిందని, దీనికి సంబం ధించిన ఆధారాలు, అకౌంట్ వివరాలు ఈసికి ఇచ్చామని తెలిపారు. దీనిపై విచారణ జరిపి ఆ పా ర్టీపై యాక్షన్ తీసుకోవాలని కోరామని కో రారు. రాష్ట్ర సిఈఓ కార్యాలయం స్పందించకపోతే ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెల్చి చెప్పారు. పాన్ నెంబరు, సంస్థ నుంచి డబ్బులు ఎలా పంపిణీ జరిగిందో సిఈఓకు వివరించినట్లు, నిబంధనలు ఉల్లంఘించిన బిఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు.

# నిషేధిత బిటి 3 నకిలీ విత్తనాల పట్టివేత

## పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## ఇద్దరు నిందితుల అరెస్ట్

## 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం

## వివరాలను వెల్లడించిన రామగుండం పోలీస్ కమిషనర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** కల్తీ, నకిలీ విత్తనాల రూపు మాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకిలీ విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకు రావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ తెలిపారు. కర్ణాటక నుంచి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర నుంచి రామగుండం కమిషనరేట్ మీదుగా కొంత మంది నిషేధిత బిటి 3 నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, ఎస్ఐ లచ్చన్న సిబ్బందితో కలిసి మంచిర్యాల జోన్‌లోని చెన్నూర్ పోలీస్ స్టేషన పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్‌ను ఆపి వారిని తనిఖీ చేయగా, వ్యాన్ వాహనంలో పైన ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని, వాటి క్రింద సుమారు 16.50లక్షల విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత బిటి 3 నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారిని విచారించగా, మంచిర్యాల జిల్లా లక్షెటిపేట్ మండలం కొత్తూర్‌కు చెందిన సొల్లు పెద్దయ్య, సొల్లు హరి కుమార్‌గా తెలిసిందని, పత్తి విత్తనాలు గుంటూరుకు చెందిన సుబ్బారావు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి, అమాయక రైతులకు ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారని చెప్పారు. ఈ మేరకు పట్టుబడ్డ వీరిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, 1.80లక్షల నగదు, మూడు మొబైల్ ఫోన్స్, టిఎస్ 19టి 3447 నెంబర్ గల ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని, తదుపరి విచారణ నిమిత్తం చెన్నూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను, అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్స్ అధికారులకు, సిబ్బందికి సిపి రివార్డ్ అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, అడిషనల డిసిపి అడ్మిన్ సి.రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రవీం దర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, చిన్ను, అగ్రిక్చలర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పెట్టిన పథకాలనే అన్ని పార్టీలు కొనసాగిస్తున్నాయి

## ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చారు

## ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులు అర్పించిన నందమూరి బాలకృష్ణ



మంగళవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న నందమూరి బాలకృష్ణ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు,టిడిపి నేతలు, అభిమానులు నివాళులు అర్పించారు. నగరంలోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయన కుమారులు నందమూరి బాలకృష్ణ,నందమూరి రామకృష్ణ, టిడిపి సీనియర్ నేత బక్కని నర్సింహులు తదితరులు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ అంటే ఒక శక్తి, తెలుగువారికి ఆయన ఆరాధ్య దైవం, సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్... తొలుత చదువుకే ప్రాధాన్యత ఇచ్చారు. ఆ తర్వాత చిత్రరంగంలోకి వచ్చారు. ఎన్టీఆర్ అంటే నటనకు విశ్వవిద్యాలయం. సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందుతున్న సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చారు. ఒకే పంథాలో వెళ్తున్న రాజకీయాలను మార్చారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చాక డాక్టర్లు, లాయర్లు,అభిమానులను రాజకీయాల్లోకి తీసుకొచ్చారని, అధికారినికి దూరంగా ఉన్న బడుగు,బలహీన వర్గాలకు పదవులు కట్టబెట్టారన్నారు. ప్రభుత్వంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని, ఆయన పెట్టిన పథకాలనే ఇప్పుడు అన్ని పార్టీలు అవలంబిస్తున్నాయన్నారు.

**తాతకు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్**

టిడిపి వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో ఆయన మనవళ్లు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్ అంజలి ఘటించారు. తెల్లవారు జామునే ఘాట్ వద్దకు చేరుకుని తాతను స్మరించుకున్నారు.

**ఎన్టీఆర్ ఆశీస్సులు జగన్‌కు మెండుగా ఉండాలి: లక్ష్మీపార్వతి**

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వైసీపీ మహిళా నేత లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు గడిచినా ఆ మహనీయుడి చరిత్ర అజరామరంగా నిలిచిపోతుందని అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయేలా ఆయన స్థిరమైన స్థానాన్ని సంపాదించారు. ఒక నటుడిగా,ఒక రాజకీయ వేత్తగా మహోన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. భారత దేశంలో కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలన్నీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చి, నేషనల్ ఫ్రంట్ కూటమిని స్థాపించి, దేశంలో తెలుగుజాతి గౌరవాన్ని ఇనుమడింప జేసిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ తర్వాత ఏపీ సుభిక్షమైన, శాంతియుతమైన పరిపాలనను అందుకుం టుందని, అందుకు ఎన్టీఆర్ ఆశీస్సులు మెండుగా జగన్ మోహన్‌రెడ్డికి అందాలని కోరుకుంటు న్నానని తెలిపారు.

# కృష్ణాబోర్డు చైర్మన్‌గా అశోక్ ఎస్ గోయల్

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** కృష్ణా బోర్డు చైర్మన్‌గా అశోక్ ఎస్ గోయల్ కేంద్రం నియమించింది. జూన్ 1 తేది నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని జలశక్తి శాఖ కార్యదర్శి అనిల్‌కుమార్ శర్మ ఉత్తర్వులు జారీచేశారు. కేంద్ర వ్యక్తిగత, శిక్షణ వ్యవహారాల శాఖ ఆయనకు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ అధికారిగా తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతి ఇచ్చింది. ఆయన పదోన్నతి అంశం ఢిల్లీ హైకోర్టులో దాఖలైన కేసు తీర్పునకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఉపఎన్నికలో 72.44 శాతం పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 72.44శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. నియోజకవర్గ వ్యాప్తంగా 4,63,839 ఓట్లకుగాను 3,36,013 ఓట్లు పోలయ్యాయని రిటర్నింగ్ అధికారి హరిచందన తెలిపారు. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో 76.35శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి పోలింగ్ శాతం తగ్గింది. జూన్ 5న నల్లగొండలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. తీన్మార్ మల్లన్న (కాంగ్రెస్),రాకేశ్‌రెడ్డి(బిఆర్ఎస్), ప్రేమేం దర్‌రెడ్డి (బిజెపి) బరిలో ఉన్నారు. మొత్తం 53 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

# కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం!

## చార్మినార్ అంటే మీకెందుకంత చిరాకు

## సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 28:** కెసిఆర్ హయాంలో రూపొందించిన రాష్ట్ర అధికారిక చిహ్నంలోని కాకతీయ కళాతోరణాన్ని తీసేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వేదికగా ప్రకటించారు. రేవంత్ నిర్ణయంపై కెటిఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మీకు కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం... చార్మినార్ చిహ్నం అంటే మీకెందుకంత చిరాకు అని రేవంత్‌ను సూటిగా ప్రశ్నించారు. ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అని మండిపడ్డారు. కాకతీయ కళాతోరణం,చార్మినార్ అనేవి రాచరికపు గుర్తులు కాదు. వెయ్యేళ్ల సాంస్కృతి వైభవానికి చిహ్నాలు అని పేర్కొన్నారు. అవి వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కెటిఆర్ గుర్తు చేశారు. జయ జయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా? కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప,గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే... చార్మినార్ వీటన్నింటినీ అధికారిక గీతంలో కీర్తించి...అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా? అని కెటిఆర్ ప్రశ్నించారు. ఇవాళ తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా? గత పదేళ్లుగా... ప్రభుత్వ అధికారిక చిహ్నంపై... యావత్ తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకమూ ఉంది. రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించం అని కెటిఆర్ అన్నారు. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా మీ నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తాం,తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు.

# ఎల్ఐసి లాభం రూ.13,763 కోట్లు

## ఆరోగ్య బీమా సేవల్లోకి ప్రవేశించే అవకాశం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** బీమా కంపెనీ ఎల్ఐసీ నికర లాభం ఈ ఏడాది మార్చితో ముగిసిన నాలుగో క్వార్టర్‌లో వార్షికంగా 2 శాతం పెరిగి 13,763 కోట్ల రూపాయలకు చేరుకుంది. అంతకు ముదు ఏడాది ఇదే క్వార్టర్‌లో సంస్థ 13,428 కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది. దీంతో పాలసీదారులకు ఒక్కో దానికి 6 రూపాయల చొప్పున డివిడెండ్‌గా చెల్లించేందుకు బోర్డు సిఫార్సు చేసింది. గత ఏడాది కూడా ఒక్కో షేరుపై 4 రూపాయల మేర మధ్యంతర డివెండ్‌గా చెల్లించింది. మొత్తం మీద ఒక్కో షేరుపై 10 రూపాయల వరకూ డివెండ్ లభించింది. రిపోర్టింగ్ క్వార్టర్‌లో బీమా సంస్థ మొత్తం ఆదాయం గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2,00,185 కోట్ల రూపాయల నుండి 2,50,923 కోట్ల రూపాయలకు పెరిగిందని ఎల్ఐసీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఎల్ఐసీ మొదటి ఏడాది ప్రీమియం ఆదాయం కూడా గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో 12,811 కోట్ల రూపాయల నుండి తాజా క్వార్టర్‌లో 13,810 కోట్ల రూపాయలకు మెరుగుపడింది. రిపోర్టింగ్ పీరియడ్‌లో రెన్యువల్ ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది క్రితం 76,009 కోట్ల రూపాయలతో పోలిస్తే 77,368 కోట్ల రూపాయలకు పెరిగింది. మార్చి 2024తో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసీకి 40,676 కోట్ల రూపాయల లాభం వచ్చింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో 36,397 కోట్ల రూపాయల మేర ప్రాఫిట్ నమోదైంది. 2023-24లో 2,04,28,937 పాలసీలను విక్రయింది. కాగా సంస్థ ఆరోగ్య బీమాలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్లు సంస్థ ఛైర్మన్ సిద్దార్థ మొహంతి ఈ సందర్భంగా తెలిపారు.

# నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్‌కు అనుమతి

## బిఆర్ఎస్ నేతలు రాజకీయ రాద్ధాంతం మానుకోవాలి: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్‌కు సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తాను గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఈమేరకు మంగళవారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో ఇప్పుడు ఉన్న ప్రొసీజర్ ప్రకారం నిర్ణయాలు తీసుకునే అధికారం బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఉందనీ, ఈ నేపథ్యంలోనే సోమ్ డిస్టిలరీస్‌కు తమ ఉత్పత్తుల సరఫరాకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బేవరేజెస్ కార్పొరేషన్ కార్యకలాపాలు తమ దృష్టికి రావనీ, వాస్తవాలను తెలుసుకోకుండానే కొన్ని పత్రికలు అసత్య వార్తలను ప్రచురించాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో హోల్‌సెల్ మద్యం సరఫరాకు కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చే ప్రక్రియ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని డిమాండ్ సప్లయ్‌ని బట్టి కొత్త కంపెనీలకు అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. రెండు దశాబ్దాలుగా సోమ్ డిస్టిలరీస్ తమ ఉత్పత్తులను విక్రయిస్తుందనీ, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఐఎంఎఫ్ఎల్ సరఫరాదారుగా ఉందన్నారు. దీన్ని కూడా బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారనీ, ఇలాంటి అసంబంద్ధ వార్తలను ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని ఇకపైనైనా ఇలాంటి చర్యలను మానుకోవాలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

# ఆధార్‌కార్డు కోసం వచ్చి అనంతలోకాలకు

## చెట్టును ఢీకొట్టిన కారు.. తల్లిసహా ఇద్దరు పిల్లలు మృతి

## మృతులు బావోజీతండా వాసులుగా గుర్తింపు



చెట్టును ఢీకొట్టిన కారు

**రఘునాథపాలెం, మే 28, ప్రభాతవార్త:** పిల్లల ఆధార్‌కార్డు మార్పించుకోవడం కోసం వచ్చి తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా తల్లి మృతిచెందిన ఘటన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల పరిధిలోని హర్యతండ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని బావోజితండాకు చెందిన ప్రవీణ్ హైదరాబాద్‌లో ఫిజియోథెరఫి డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. కాగా పిల్లల ఆధార్‌కార్డు మార్చుకోవడం కోసం కుటుంబంతో సహా ఖమ్మం వచ్చారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో హర్యతండ వద్ద కుక్క అడ్డురావడంతో కారు ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న బోడ కుమారి(26), కృతిక(2), కృతియానా(2) అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం తెలుసుకుని వెంటనే చుట్టు పక్కల ప్రజలు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఏసిపి ఎస్వీ రమణమూర్తి హుటాహుటిన అక్కడికి చేరుకొని మృతి చెందిన మృతదేహాలను పరిశీలించారు. రాత్రి పొద్దుపోవడంతో రఘునాథపాలెం సిఐ తుమ్మల పల్లి శ్రీహరి అక్కడికి చేరుకొని ప్రమదాలకు గల కారణాలను తెలుసుకున్నారు. ఎస్సై పోగుల సురేష్ ఆధ్వర్యంలో హర్యతండ వద్ద మృతి చెందిన మృతదేహాలను గుర్తించడానికి బావోజితండ కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.

# కెఎల్ వర్సిటీకి ప్రభుత్వ భూమి కేటాయించొద్దు

## ప్రభుత్వానికి ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** కెఎల్ యూనివర్సిటీకి ప్రభుత్వ భూమిని కేటాయించొద్దని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) డిమాండ్ చేసింది. విద్యా వ్యాపారం చేసే ప్రైవేటు యూనివర్సిటీకి ప్రభుత్వ భూమిని కేటాయిస్తే పోరాటం తప్పదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ హెచ్చరించారు. సర్వే నంబర్ 354లో 15.30 ఎకరాలు గల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలు తమ యూనివర్సిటీకి కేటాయించాలని అడగడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.

# ఇంటర్మీడియట్ విద్యలో సాధారణ బదలీలు చేపట్టాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి టిఐజిఎల్ఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదలీలు చేపట్టాలని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్(టీఐజీఎల్ఏ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. జీవో 317 అమలులో భాగంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులను వారి సొంత ప్రాంతాలకు మార్చాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్ ముఖ్యమంత్రిని కోరారు.

ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్య బలోపేతానికి కావల్సిన జూనియర్ లెక్చరర్స్, 26 డీఐఈవోఉ, అడిషనల్ డైరక్టర్, డిప్యూటీ డైరక్టర్, 7 అసిస్టెంట్ డైరెక్టర్లు, 14 సూపరింటెండెంట్ పోస్టులు తక్షణమే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆరు రెగ్యులర్ డీఐఈవోలు పోను మిగిలిన 27 డీఐఈవో, నోడల్ అధికారులను రాష్ట్ర ప్రిన్సిపల్ సీనియారిటీ ప్రకారం కౌన్సెలింగ్ ద్వారా ఇన్‌ఛార్జ్, ఎఫ్ఏసీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటర్ బోర్డులో నిబంధనలు, మరియు జీవో 2, 10లకి విరుద్ధంగా పనిచేస్తున్న ఓడీ మరియు డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని కోరారు. అక్రమ సస్పెన్షన్‌లను ఎత్తివేయాలని, అవినీతి ఆరోపణలు విచారణలో నిరూపణ కాబడిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు.

# కర్ణాటక బస్సు, బైక్ ఢీ : ముగ్గురు దుర్మరణం

## నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సమీపంలోని దండుమూల మలుపు వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే.. మక్తల్ నుంచి ఫొటో, వీడియో గ్రాఫర్స్ రాఘవేంద్రచారి(30), మున్నూరు వెంకటేష్(25) మరో యువకుడితో కలిసి ధన్వాడ మండలం పూసల్‌పాడ్ గ్రామంలో మరో వీడియో వీడియో గ్రాఫర్ రవి తల్లి అంత్యక్రియలకు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. మక్తల్ పట్టణ శివారులోని దండు వద్దకు రాగానే కర్ణాటకకు చెందిన ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో రఘు, మున్నూరు వెంకటేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్ర గాయాలపాలైన మరో యువకుడు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించినట్లు స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎసిబి వలలో 'ఆర్టీఏ'లు

>> అధికారులు సీజ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరాజ్ చెక్ పోస్ట్ దగ్గర భారీ మొత్తంలో లెక్కల్లో లేని నగదును సీజ్ చేశారు. అలాగే, మహబూబాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో ఆర్టీవో గౌస్‌పాషా డ్రైవర్ సుబ్బారావు వద్ద రూ.16,500 నగదు, ఫిట్‌నెస్ పత్రాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసకున్నారు. వారి వద్ద రూ.4,500, నూతన లైసెన్స్‌లు, ఫిట్‌నెస్ యంత్రాలు గుర్తించారు. కౌంటర్లలోని ఉద్యోగుల వద్ద కూడా లెక్కలు చూపని నగదు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు.

**పలుచోట్ల అక్రమాల దందాలు గుట్టురట్టు**

రవాణా శాఖ కార్యాలయాలు, చెక్‌పోస్టులపై ఎసిబి అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల రవాణా శాఖలో జరుగుతున్న అక్రమాల దందాలను ఎసిబి అధికారులు రట్టుచేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన దాడుల్లో ఆయా ప్రాం తాల ఎసిబి అధికారులు పాల్గొన్నారు. రంగారెడ్డి, మణికొండ ఆర్‌టిఎ కార్యాలయాలతో పాటు బండ్లగూడ, టోలిచౌకి, ఆర్టీఏ కార్యాలయంలో ఈ సోదాలు జరిగాయి. ఈ సందర్భంగా అక్కడి అధికారులను ప్రశ్నించి రికార్డులను తనిఖీ చేశారు. ఆర్టీఏ దళారులుగా వున్న వారిని తనిఖీ చేసి, వారి వద్ద వున్న ఫైళ్లను పరిశీలించారు. ఇదే సమయంలో అక్కడ వున్న సామాన్య ప్రజలను ఎందుకు వచ్చారనే దానిపై వాకబు చేశారు. దీంతో పాటు ఖమ్మం, మహబూబాబాద్, కరీంనగర్ సహా పలు జిల్లాల రవాణా శాఖ కార్యాలయాలలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఖమ్మం జిల్లా అశ్వారావుపేట వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ఎసిబి అధికారులు లారీల డ్రైవర్ల మాదిరిగా మారు వేషం వేసుకుని రాగా వారిని గుర్తించని అక్కడి ప్రైవేటు సిబ్బంది లంచం తీసుకుంటూ దొరికి పోయారు. ఎసిబి అధికారులు మాట్లాడుతూ దాడులు ఇంకా కొనసాగుతు న్నాయని, వివరాలు ఇప్పుడే వెల్లడించలేమని తెలిపారు.

# ఇందు క్యారెక్టర్‌లో ఆకట్టుకుంటా- 'భజే వాయు వేగం'లో ఐశ్వర్యమీనన్

స్పై సినిమాలో స్టైలిష్ యాక్షన్‌తో ఆకట్టుకున్న హీరోయిన్ ఐశ్వర్యమీనన్ ..అందుకు పూర్తి కాంట్రాస్ట్ క్యారెక్టర్‌లో 'భజే వాయువేగం' లో కనిపించనుంది. హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ నిర్మిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలక పాత్రను పోషించాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు.



'భజే వాయు వేగం' సినిమాలో ఇందు అనే క్యారెక్టర్ చేశాను. ఆమె బ్యూటీషియన్. బ్యూటీషియన్ అంటే సహజంగానే అందంగా ఉంటుంది. ఈ సినిమాలో హీరో పేరు వెంకట్. ఆయన పర్స్పెక్టివ్‌లోనే సినిమా అంతా వెళ్తుంది. కథలో నేను కీలకమైన పాత్రగా ఉంటాను. ఇది కమర్షియల్ సినిమా అయినా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ అలా వచ్చి ఇలా వెళ్లినట్లు నా క్యారెక్టర్ ఉండదు. వెంకట్ కోసం ఈఅమ్మాయి ఏదైనా చేస్తుంది. అంతగా అతన్ని ఇష్టపడుతుంది. 'భజే వాయువేగం' ఒక రా కంటెంట్ మూవీ. యాక్షన్, ఎమోషన్ ఆకట్టుకుంటాయి. నాకు ఇలాంటి సబ్జెక్ట్ చేయడం, పైగా యూవీ లాంటి పెద్ద బ్యానర్ నిర్మించింది. సో ఆఫర్ వచ్చిన వెంటనే ఈ సినిమా ఒప్పుకున్నా.

ఈ సినిమాలో ట్రెడిషనల్ క్యారెక్టర్‌లో కనిపిస్తా. సినిమా చీరకట్టు లేదా ట్రెడిషనల్ దుస్తులు వేసుకుంటా. నాకు ఇలాంటి క్యారెక్టర్ చేయడం ఇష్టం. ఎందుకంటే రియల్ లైఫ్‌లో కూడా నాకు ట్రెడిషనల్ దుస్తులు ధరించేందుకు ఇష్టపడుతుంటా. స్పై సినిమాలో మోడరన్ డ్రెసెస్, స్టైలిష్ యాక్షన్ ఎపిసోడ్స్ చేశా. 'భజే వాయు వేగం' సినిమాలో నా పాత్ర స్పై సినిమాలోని క్యారెక్టర్‌కు పూర్తి భిన్నంగా ఉంటుంది. ప్రతి సినిమాను ఇష్టపడే చేస్తాం. కానీ ఫలితం మన చేతుల్లో ఉండదు. నా సినిమాలన్నీ సూపర్ హిట్ కావాలని కోరుకుంటా.

'భజే వాయువేగం' సినిమాలో యాక్షన్, ఎమోషనల్‌తో పాటు లవ్, రొమాన్స్ కూడా ఉంటుంది. అయితే లవ్ రొమాన్స్ పార్ట్ తక్కువగానే ఉంటుంది. డబ్బు నేపథ్యంగా కథ ఉంటుందా అనేది తెరపై చూడాలి.

కార్తికేయతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఆయన ఆర్ఎక్స్ 100 సినిమా చూశాను. కార్తికేయతో సినిమా చేయాలని ఉండేది. అతను అందరితో ఫ్రెండ్లీగా ఉంటారు.

యూవీ క్రియేషన్స్ ఎన్నో అద్భుతమైన సినిమాలను నిర్మించింది. ఇలాంటి పేరున్న సంస్థలో హీరోయిన్‌గా సినిమా చేయడం గర్వంగా ఉంది. వంశీ, ప్రమోద్ మా ప్రొడ్యూసర్స్. మంచి కంటెంట్‌తో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేస్తున్నారు. యూవీ సంస్థ తమ సినిమాకు పనిచేసే అందరినీ బాగా చూసుకుంటారు. నేను స్పై మూవీ తర్వాత 'భజే వాయు వేగం' చేసిన ఫస్ట్ సైన్ చేసిన మూవీ మాత్రం 'భజేవాయవేగం' సో నన్ను టాలీవుడ్‌కు పరిచయం చేసింది దర్శకుడు ప్రశాంత్ రెడ్డి అనుకోవాలి. ఆయన ఇందు క్యారెక్టర్ కోసం నేనే బాగుంటానని తీసుకున్నారు.

తమిళనాడులో ఈరోడ్ అనే చిన్న టౌన్ మాది. మధ్యతరగతి కుటుంబం. మా బ్రదర్ డాక్టర్. నేను ఇంజినీరింగ్ చేశా. స్కూల్‌లో చదువుకుంటున్న టైమ్‌లోనే నేను బాగా పాపులర్. కమర్షియల్ యాడ్స్‌లో నటించడం, స్కూల్ కల్చరల్ యాక్టివిటీస్‌లో పార్టిసిపేట్ చేయడంతో బాగా పేరొచ్చింది. ఇంజనీరింగ్ పూర్తయ్యాక నటన మీద ఫోకస్ చేశారు. నేను పరిశ్రమలో తెచ్చుకున్న గుర్తింపునకు గర్వంగా ఉంది.

తెలుగులో ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తున్నా. ఒక సినిమా సైన్ చేశా. త్వరలో ఆ మూవీ అనౌన్స్ చేయబోతోంది. మరో రెండు మూవీస్‌కు డిస్కషన్స్ జరుగుతున్నాయి. తమిళంలో ఓ లవ్ స్టోరీ చేస్తున్నా.

# డిసెంబర్‌లో 'కె.డి:ది డెవిల్స్ వార్ ఫీల్డ్' రిలీజ్..

ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ కె. వి. ఎన్. ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'కె. డి : ది డెవిల్స్ ఫీల్డ్'. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో గ్రాండ్ రిలీజ్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 1970లో బెంగుళూరులో జరిగిన నిజఘటనలను ఆధారం చేసుకుని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ పీరియాడిక్ డ్రామాపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఈ క్రమంలో 'కె.డి : ది డెవిల్స్ వార్ ఫీల్డ్' ఆడియోరైట్స్ రూ.17.70 కోట్ల ఫ్యాన్సీ ఆఫర్‌కు అమ్ముడయ్యాయి. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్' చిత్రంపై మంచి అంచనాలు మొదలయ్యాయి. ఆగస్ట్ ఈ మూవీ నుంచి తొలి సాంగ్‌ను



రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించటంతో ఇవి నెక్స్‌లెవల్‌కు రీచ్ అయ్యాయి. శిల్పాశెట్టికుంద్రా, రమేష్‌అరవింద్, సంజయ్, నోరాఫతేహి, వి రవిచంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించడానికి సిద్ధమవుతుంది. 'కె.డి: ది డెవిల్స్ వార్ ఫీల్డ్' సినిమా ప్రేక్షకులను 1970లోని బెంగళూరు నాటి పరిస్థితులకు తీసుకెళతాయి. అప్పుడు జరిగిన కొన్ని నిజఘటనల ఆధారంగా ఈ యాక్షన్, పీరియాడిక్ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ ఏడాది ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న సినిమాలో ఇదొకటి. కె. వి. ఎన్. ప్రొడక్షన్స్ సమర్పణలో ప్రేమ్ దర్శకుడిగా కె.డి : ది డెవిల్స్ వార్ ఫీల్డ్ తెరకెక్కుతోంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని కన్నడ, తమిళ, తెలుగు, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు.

# గ్రాండ్‌గా అపర్ణ సినిమాస్ లాంచింగ్ ఈవెంట్

అపర్ణ సంస్థ సినిమాస్‌లోకి రావడం సినిమా ఇండస్ట్రీకి శుభపరిణామం. అపర్ణ సినిమాస్ దేశంలో ది బెస్ట్ మాల్ అవుతుంది : నిర్మాత ఎన్వీ ప్రసాద్ సక్సెస్ ఫుల్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ సినిమాస్‌లోకి అడుగు పెట్టింది. ప్రేక్షకులు లార్జర్ దెన్ లైఫ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించేలా మోడరన్ టెక్నాలజీ, అద్భుతమైన యాంబియన్స్, వరల్డ్ క్లాస్ ప్రొజెక్షన్, సౌండ్ సిస్టమ్, సిట్టింగ్, లగ్జరీ సదుపాయాలతో అపర్ణ సినిమాస్ మల్టీపెక్స్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఘనంగా జరిగిన ఈవెంట్‌లో అపర్ణ సినిమాస్ లోగోని లాంచ్ చేశారు.

అపర్ణ సినిమాస్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో అపర్ణ కన్‌స్ట్రక్షన్ అండ్ ఆపరేషన్స్ హెడ్ రామకృష్ణ మాట్లాడుతూ.. 2010లో నల్లగండ్లలో ఏమీ వుండేది కాదు. ఆ రోజుల్లోనే సిటీలో అతి పెద్ద గ్రేటెడ్ కమ్యూనిటీ అపర్ణ సరోవర్‌ని కట్టి ఇవ్వడం జరిగింది. ఇది నిర్మించినప్పుడు మా కస్టమర్స్‌కి మల్టీప్లెక్స్, మాల్ రాబోతుందని చెప్పాం. ఆ ప్రామీస్ పూర్తి చేయడానికి అపర్ణ సినిమాస్ కట్టడం జరిగింది. అపర్ణ ఏదీ చేసినా ది బెస్ట్‌గా వుంటుంది. మాల్, సినిమాస్ కూడా ది బెస్ట్. ఎన్వీ ప్రసాద్ సలహాలతో అపర్ణ సినిమాస్‌లోకి రావడం జరిగింది. ఎక్కడా రాజీపడకుండా అత్యద్భుతంగా మల్టీపెక్స్‌ని కట్టాం. యాంబియన్స్. అలాగే సినిమాతో పాటు మంచి ఫుడ్‌ని కూడా ఆస్వాదించే ఏర్పాటు చేయడం జరిగింది. అపర్ణ సినిమాస్ ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచుతుంది' అన్నారు.



నిర్మాత ఎన్వీప్రసాద్ మాట్లాడుతూ, అపర్ణ సంస్థల ఓనర్, నేను స్నేహితులం. తను ఏదైనా ది బెస్ట్ కోరుకుంటాను. ఎక్కడా రాజీ పడడు. ఈ మాల్‌లో కొత్తస్పెషాలిటీ అండర్ గ్రౌండ్‌లో రెండు కార్లు ఒకేసారి వెళ్లొచ్చు, రావచ్చు. ది బెస్ట్‌సౌండ్ సిస్టమ్ సిట్టింగ్ ప్రొజెక్షన్ వుంది. సినిమాతో పాటు ఫుడ్ కూడా రిజినబుల్ ధరల్లోనే వుంటాయి. అపర్ణ ప్రపంచవ్యాప్తంగా ఓ మంచి బ్రాండ్. దిబెస్ట్‌గా వుండేలా అద్భుతంగా నిర్మించారు. మే31 నుంచి అందరికీ అందుబాటులోకి వస్తుంది.

# డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో 'బాహుబలి క్రౌన్ ఆఫ్ బ్లడ్'

తెలుగు డబ్బింగ్ ఆర్టిస్ట్ సామర్లకోట సాయిరాజ్ మాట్లాడుతూ, 'ఇటువంటి దిగ్గజం వాయిస్, వ్యక్తిత్వాన్ని సరిపోల్చడం ఒక పెద్ద సవాలు' అని అన్నారు. బాహుబలి, మహిష్మతి ప్రపంచంలో వినని, చూడని, సాక్ష్యంలేని అనేక సంఘటనలు, కథలు ఉన్నాయి. డిస్నీ+ హాట్‌స్టార్, గ్రాఫిక్ ఇండియా ఇటీవల భారత దేశంలోని అభిమానుల అభిమాన చిత్ర చైజీలలో ఒకటైన హాట్‌స్టార్ స్పెషల్స్ 'బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్' ఇది మహిష్మతి యొక్క రాజ్యాన్ని, సింహాసనాన్ని రహస్య యుద్ధవీరుడు రక్తదేవ నుండి రక్షించడానికి బాహుబలి, భల్లాలదేవ చేతులు కలిపిన కథ యొక్క యానిమేటెడ్ సిరీస్‌ను ప్రారంభించింది. గ్రాఫిక్ ఇండియా, ఆర్కా మీడియావర్క్ ప్రొడక్షన్, బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్‌ను గొప్ప దార్శనికుడు ఎస్.ఎస్. రాజమౌళి, శరద్ దేవరాజన్ అండ్ శోబు యార్లగడ్డ నిర్మించగా, జీవన్ జె.కాంగ్ అండ్ నవీన్ జాన్ దర్శకత్వం వహించడంతో పాటు, నిర్మాతలుగా వ్యవహరించారు. ఒక పాత్రగా బాహుబలి బలం, గ్రిట్‌లకు పర్యాయపదంగా ఉంటుంది. మీ వాయిస్ స్క్రీన్‌పై అనువదించడం అంత తేలికైన పని కాదు. ప్రఖ్యాత డబ్బింగ్ కళాకారుడు సామర్లకోట సాయిరాజ్ తెలుగులో ప్రముఖపాత్ర - బాహుబలికి తన గాత్రాన్ని అందించిన అనుభవం గురించి తన అనుభవాలను ప్రక్రియ, దీనిని విజయవంతం చేసిన వ్యక్తుల గురించి వెల్లడించారు. దానిని మరింత వివరిస్తూ, డబ్బింగ్ ఆర్టిస్ట్ సామర్లకోట సాయిరాజ్ ఇలా అన్నారు, 'ఇది కొంచెం ఛాలెంజింగ్‌గా ఉంది. అలాంటి ఐకానిక్ వాయిస్, పర్సనాలిటీని మ్యాచింగ్ చేయడం ఒక టాస్క్‌గా ఉంది. ఆ పాత్ర కోసం ప్రేక్షకుల నుండి ఇప్పటికే ఒక నిరీక్షణ ఉంది, కాబట్టి నేను నింపడానికి పెద్ద బూట్లు ఉన్నట్లు అనిపించింది. ఎంపిక కావడం నన్ను ప్రేరేపించింది. ఈ సిరీస్, పాత్రతో నేను మరింత సౌకర్యవంతంగా ఉండటంతో, నేను నా వాయిస్‌ని మార్చుకుని పాత్రలోకి దిగిపోయాను. నాకు సహకరించిన డబ్బింగ్ దర్శకుల వల్ల కథలో ఇన్వాల్వ్ అయ్యాను. సౌండ్ ఇంజినీర్‌తో మంచి డైనమిక్‌ని



కలిగి ఉండటం వల్ల టేక్‌ల సమయంలో పాత్ర, డైలాగుల ప్రవాహంలో మంచి పట్టు సాధించాను'.

బాహుబలి : క్రౌన్ ఆఫ్ బ్లడ్ ఇప్పుడు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మాత్రమే ప్రసారం అవుతోంది.

# 'జయహో రామానుజ' ట్రైలర్ రిలీజ్

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ' ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జోశర్మ, సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్‌పార్ట్ జులై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ,హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

'జయహో రామానుజ' సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణమాచార్యులు మాట్లాడుతూ - దేవుడి ముందు అందరూ సమానమేనని గొప్ప సందేశాన్ని మానవాళికి అందించిన గురువు శ్రీ రామానుజార్యులు. వారు కుల, మత భేదం లేకుండా మనుషులంతా ఒక్కటేనని ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరం పాటించాలి. నిర్మాతలు తుమ్మలపల్లి రావ ఎసత్యనారాయణ మాట్లాడుతూ, నా మిత్రులు లయన్ సాయి వెంకట్ జయహో రామానుజ వంటి సినిమాను రూపొందించడం సంతోషంగా ఉంది అన్నారు.



జయహో రామానుజ దర్శకుడు రేలంగి నరసింహా రావు మాట్లాడుతూ, నా చిన్నప్పుడు ఇలాంటి గొప్ప చిత్రాలు తెరపై చూసేవాళ్లం. ఆతర్వాత ఎందుకో గానీ ఇలాంటి మంచి సినిమాలు కరవయ్యాయి. ఆతర్వాత రాఘవేంద్ర రావు అన్నమయ్య చూశాం. ఇప్పుడు మళ్లీ ఓ గొప్ప ప్రయత్నం జయహో రామానుజ సినిమా చూస్తున్నాం అన్నారు.

# ప్రేక్షకులను మెప్పించే చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన అందాలతార నేహాశెట్టి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**మీరు పోషించిన బుజ్జి పాత్ర గురించి చెప్పండి?**

బుజ్జి అనేది 90లలో ధనవంతుల కుటుంబానికి చెందిన పల్లెటూరి అమ్మాయి పాత్ర. అందంగా కనిపిస్తూనే, ధృడంగా ఉండే పాత్ర ఇది.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

స్క్రిప్ట్ భిన్నంగా ఉంటుంది. ఒక కుటుంబ ప్రయాణం ఉంటుంది. 90లలో రత్న పాత్రతో పాటు రత్నమాల, బుజ్జి పాత్ర చుట్టూ కథ తిరుగుతుంది.

**90లలో జరిగిన కథ అంటున్నారు. బుజ్జి పాత్ర కోసం మీరు ఎలాంటి హోంవర్క్ చేశారు?**

డైరెక్టర్‌గారు నాకు శోభన రిఫరెన్స్‌గా చూపించారు. చీరకట్టు, జుట్టు, కళ్ల కాటుక ఇలా ప్రతి దాని మీద ఎంతో శ్రద్ధ పెట్టాము. 90ల నాటికి తగ్గట్టుగా నా ఆహారాన్ని మార్చుకోవడమే కాకుండా.. అప్పటి నటీనటులు అభినయం ఎలా ఉండేదో తెలుసుకుని హావభావాలు పలికించాను.

**విశ్వక్‌సేన్ గురించి?**

విశ్వక్‌సేన్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. తీవ్రమైన ఎండలో కూడా షూట్ చేశాడు. మేము మంచి స్నేహితులయ్యాం. అందుకే ఎటువంటి సన్నివేశాల చిత్రీకరణలోనూ మేము ఇబ్బంది పడలేదు.

**అంజలి గురించి చెప్పండి?**

మా కాంబినేషన్‌లో ఎక్కువ సన్నివేశాలు లేవు. కానీ ఆమె గురించి చెప్పాలంటే మాత్రం.. నిజ జీవితంలో చాలా సరదాగా ఉంటారు. సెట్ అందరితో మాట్లాడుతూ ఎప్పుడూ నవ్వుతూ ఉంటారు.

**షూటింగ్ సమయంలో ఎలాంటి ఛాలెంజ్‌లు ఎదుర్కొన్నారు?**

వేసవి నుంచి వేసవి వరకు ఏడాది పాటు ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. అధిక ఎండ వల్ల ఇబ్బంది పడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఒకసారి రాజమండ్రిలో షూట్ చేస్తున్న సమయంలో నేను లేను కానీ అప్పుడు అక్కడ ఎండలకి మా చిత్ర బృందంలోని పలువురికి వడదెబ్బ తగిలింది.

**షూటింగ్ సమయంలో స్వీట్ మెమోరీస్ గురించి చెప్పండి?**

స్వీట్ మెమోరీస్ చాలా ఉన్నాయి. గోదావరి పరిసరాల్లో షూటింగ్‌చేసేటప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. రాజమండ్రి ప్రజలు చాలా స్వీట్ పీపుల్.మమ్మల్ని చాలాబాగా చూసుకునేవారు. అలాగే ఫుడ్ బాగుండేది.

**దీనిపై మీ అభిప్రాయం?**

అప్పట్లో వానపాటలంటే శ్రీదేవి గుర్తుకొచ్చేవారు.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?**

సితార సంస్థ అనేది ఇల్లు లాంటిది. వారి ప్రొడక్షన్‌లో సినిమా చేయడం సంతోషంగా ఉంది. మును ముందు సితారలో మరిన్ని సినిమాలు చేసే అవకాశం రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**దర్శకుడి గురించి?**

కృష్ణచైతన్యగారు చాలా నెమ్మదిగా మాట్లాడతారు.చాలా మంచి మనిషి. ఆయన కథ రాసిన విధానంగానీ, దానిని తెరకెక్కించిన విధానం గానీ అద్భుతం.

**మీ సినిమాలో మీ పాత్రకి ప్రాధాన్యత ఏ మేరకు ఉంటుంది?**

విశ్వక్ 50 శాతం, అంజలి 25 శాతం, నాపాత్ర 25శాతంఉంటుంది. అన్నిపాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది.

-నేహా శెట్టి



# మంచి మూవీ 'గం..గం..గణేశా' - వంశీ కారుమంచి

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన 'గం..గం..గణేశా' సినిమాతో నిర్మాతగా టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు నిర్మాత వంశీ కారుమంచి. హైలైఫ్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తన స్నేహితుడు కేదార్ సెలగంశెట్టితో కలిసి ఆయన ఈ సినిమాను నిర్మించారు. యాక్షన్ క్రైమ్ కామెడీ మూవీగా దర్శకుడు ఉదయ్ శెట్టి రూపొందించిన 'గం..గం..గణేశా' ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను, నిర్మాతగా తన అనుభవాలను ఇంటర్వ్యూలో తెలిపారు నిర్మాత వంశీ కారుమంచి. మాది గుంటూరు. యూఎస్ వెళ్లి జాబ్స్, బిజినెస్ చేశాం. లాక్ డౌన్‌టైమ్‌లో ఇండియాకు వచ్చాము. లాక్ డౌన్ వల్ల యూఎస్ వెళ్లలేకపోయా. చిన్నప్పటి నుంచి సినిమాలకు వెళ్లడం అలవాటు. బాలకృష్ణ అభిమానిని. దర్శకుడు ఉదయ్‌శెట్టి ఈ కథ చెప్పినప్పుడు ఆనంద్‌కు బాగుంటుంది అనిపించింది. అయితే ఆనంద్ ఇలాంటి కథ చేస్తాడా లేదా అనే సందేహం ఉండేది. కథ విన్నాక ఆనంద్ కూడా తనకే కొత్తగా ఉంటుందని భావించి మూవీకి ఒకే చెప్పాడు. ఆనంద్ ఈ సినిమాలో ఫంకీ క్యారెక్టర్‌లో కనిపిస్తాడు. కొంత ఆకతాయిగా, జులాయిగా ఉండే పాత్ర ఇది. గణేష్ విగ్రహం, డబ్బుతో ముడిపడిన యాక్షన్ కామెడీ సినిమా గం గం గణేశా. గం గం గణేశా సినిమా నైజాంలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్, ఏపీ కర్ణాటకలో ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా రిలీజ్ చేస్తున్నాం. 400కు పైగా థియేటర్స్ దొరికాయి. నెంబర్ పరంగా మంచి రిలీజ్ అని భావిస్తున్నాం. అమెజాన్ ప్రైమ్‌తో ఓటీటీ డీల్ చేసుకున్నాం. గం గం గణేశా సినిమా ఆనంద్‌కు కొత్తగా ఉంటుంది. ఆయన బేబీ సినిమాతో దీన్ని పోల్చవద్దు. అది లవ్ ఎమోషనల్ మూవీ. ఇది క్రైమ్ కామెడీ యాక్షన్ సినిమా. ముఖ్యంగా కామెడీ ఆకట్టుకుంటుంది. క్రైమ్ కామెడీ జానర్‌లో కథలు చెప్పినంత బాగా దర్శకులు తీయలేరు. కానీ గం



గం గణేశాను కథ నేరేషన్ కంటే బాగా తెరకెక్కించారు. ఉదయ్. కొంత బడ్జెట్ ఎక్కువైంది. అయితే సినిమాలో ఆ క్వాలిటీ తెలుస్తుంటుంది. మా సర్కిల్‌లో సినిమా చూసిన వాళ్లంతా బాగుందని చెప్పారు. ఇతర ఇండస్ట్రీస్‌తో పోల్చితే సినిమా ఇండస్ట్రీ క్లిష్టమైంది. చూసేందుకు చిన్న ఇండ్రస్టీ అయినా లక్షల మంది దీనిమీద ఆధారపడి జీవిస్తున్నారు. ఐటీ సెక్టార్‌లో కనీసం 15 పర్సెంట్ వర్క్ సినిమా ఇండస్ట్రీ నుంచే వస్తోంది.

# 'మహారాగ్ని' టీజర్ లాంచ్

ప్రముఖ నిర్మాత చరణ్ తేజ్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం మహారాగ్ని. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో బాలీవుడ్ స్టార్ నటులు కాజోల్, ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ ప్రధాన సీల్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా టీజర్ విడుదలైంది. ఈ టీజర్‌లో ముఖ్యంగా ప్రధాన క్యారెక్టర్‌లను ఇంట్రడ్యూస్ చేశారు.బ్యూటీ సంయుక్తను మీనన్ కూడా చాలా ఇంటెన్స్ పాత్రలో కనిపిస్తున్నట్లు టీజర్ చూస్తూ అర్థమవుతుంది. ఇక చివరిగా డైనమిక్ లేడీ, బాలీవుడ్ బ్యూటీ కాజోల్ ఎంట్రీనే అద్భుతంగా ఉంది. మహారాగ్ని క్వీన్ ఆఫ్ ట్యాగ్‌లైన్‌తో ముఖ్యంగా టీజర్‌లో విజువల్ అద్భుతంగా ఉన్నాయని చెప్పవచ్చు. ఈ దేశానికి వెన్నముక అనేది టీజర్ చూస్తూనే అర్థమవుతుంది. గైస్‌బంప్స్ తెప్పించే బిజిఎం అందించాడు. టీజర్ కట్ చేసిన విధానం కూడా కట్టిపడేసింది. ఈ విషయంలో ఎడిటర్ నవీన్ నూలి పనితనం కనిపిస్తుంది. మరి ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ప్రొడక్షన్ వాల్యూస్ అండ్ ఆర్ట్ వర్క్ గురించి విజువల్స్ చాలా రిచ్‌గా ఉన్నాయి.కచ్చితంగా పాన్ ఇండియా ప్రేక్షకులు ఒక అద్భుతాన్ని చూడబోతున్నారని టీజర్ చూస్తేనే అర్థమవుతుంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరో బ్రహ్మాండమైన అప్డేట్ వెలువడనుందని సమాచారం. నటీనటులు: కాజోల్, ప్రభుదేవ్, ససీరుద్దీన్ షా, సంయుక్తమీనన్, జిషుసేన్‌గుప్తా, ఆదిత్య సీల్ తదితరులు. కథ-దర్శకత్వం: చరణ్‌తేజ్ ఉప్పలపాటి, స్క్రీన్‌ప్లే: నిరంజన్ అయ్యంగార్, జెస్సికాఖురానా, నిర్మాత: వెంకటఅనిష్ దొరిగిల్లు, బ్యానర్: ఇ7, బవెజ స్టూడియోస్, సంగీత దర్శకుడు: హర్షవర్ధన్ రామేశ్వర్, సినిమాటోగ్రాఫర్: జి.కె. విష్ణు, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, మార్కెటింగ్: సీజన్ డిజిటల్ నెట్ వర్క్, పీఆర్‌వో: హరీష్, దినేష్ తదితరులు.





ఇంట్లో ఒకరికి మించి పిల్లలు ఉంటే చాలు.. తరచూ తగాదాలే. 'అన్ననే నువ్వు బాగా చూస్తావ్'. చెల్లికే నువ్వు అన్నీ కొనిస్తావ్ అంటూ అలకబూనుతుంటారు. ఇది కొంతవరకూ పరవాలేదు కానీ తోబుట్టువులపై ద్వేషం పెంచుకునే వరకూ వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. ఇందుకోసం నిపుణులు ఏం సలహా ఇస్తున్నారంటే..

# పిల్లలని సమానంగానే చూస్తున్నారా?

✦ తల్లిదండ్రులుగా ఇద్దరు పిల్లల్ని వేర్వేరుగా చూడాలన్న పక్షపాతం మీకు లేకపోయి ఉండొచ్చు. కానీ తరచూ ఒకరితో ఒకరు గొడవ పడటం, చిన్నబుచ్చుకోవడం చేస్తుంటే.. వారికి కాస్త మీ ప్రేమ అవసరం అని తెలుసుకోండి. ఇద్దరూ సమానమే అని చెప్పే ప్రయత్నం చేయండి. తనతో మీరు చిన్నప్పుడు ఎంత చనువుగా ఉండేవారో చెబుతూ ఉండండి ఇది తనలోని అభద్రతా భావాన్ని దూరం చేస్తుంది. ఆ జ్ఞాపకాలన్నీ క్రమంగా తన అపోహల్ని దూరం చేయొచ్చు.

✦ అమ్మానాన్నలు వయసులో చిన్నది కదా అని ఆఖరిదానికి అడిగినవన్నీ తెచ్చివ్వడంలో తప్పులేదు. కానీ, అదే సమయంలో పెద్దవాడి ఇష్టాలకూ ప్రాధాన్యం ఇవ్వండి. లేదంటే, మీకూ, తనకీ, మధ్య చెల్లి వచ్చిందనే అభద్రత బాధ తోబుట్టువుతో గొడవలకు దారితీస్తాయి.

✦ పిల్లల్లో అల్లరి, గిల్లికజ్జాలు మామూలే తప్పొప్పులు ఇద్దరివైపూ ఉంటాయి. అలా కాకుండా పెద్దాడే చేసుంటాడు. లేదా చిన్నదే చేస్తుందిలా అనే నిర్ధరణకు వచ్చేయకండి. సమస్య ఏంటో తెలుసుకుని సరిదిద్దినప్పుడు గొడవలు రావు. ఇంకోసారి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకునే పరిస్థితి ఉండదు. □

# మనకు కష్టం విలువ తెలియాలి..



**విజయవంతమైన వ్యాపారం ప్రారంభించడానికి ఏం కావాలి? సరైన ప్రణాళిక, పెట్టుబడి, నిపుణులు అంటూ జాబితా చెబుతారా? అదే పల్లవి మోహదికర్‌ని అడగండి. కష్టం విలువ, అవసరం తెలియాలని చెబుతుంది. నిజమే వాటితోనే ఆమె కోట్ల రూపాయల వ్యాపారల్ని నిర్మిస్తూ వెళ్లింది.**

సూర్యుడు ఉదయిస్తున్నాడో లేదో.. తాత పని మొదలవుతుంది. రాత్రి పొద్దుపోయినా గుడ్డి దీపం వెలుగులో కొనసాగిస్తూనే ఉంటారాయన. పల్లవిది మహారాష్ట్రలోని చిన్న పల్లెటూరు. తాత నేత కార్మికుడు చిన్నతనంలో ఊరికి కరెంటు సదుపాయమే లేదు. దీంతో ఆయన చిన్నదీనం వెలుగులోనూ చీరలు నేసేవారు. నిజానికి వాళ్ల జీవనాధారమే అది. ఒక చీర పూర్తి చేశాక అవతలివాళ్ల మెచ్చుకుంటోంటే వాళ్ల తాత, నాన్న మరింత ఉత్సాహంగా మళ్లీ నేతపనిలో పడేవారట. అది చూసి, పల్లవి తనూ దాన్ని కొనసాగించాలి అనుకునేదట.



కానీ తాత పోయాక వాళ్లా పని కొనసాగించలేదు. పల్లవికి డిగ్రీ పూర్తయ్యాక ఐఐఎం లఖ్‌నవూలో సీటొచ్చింది. తన చదువు ఇంట్లోవాళ్లకి భారమే అయినా కాదనలేదు. అందుకే తన ఖర్చుల కోసం ఏదైనా ప్రయత్నించాలనుకుంది. తమ ప్రాంతంలో చికన్‌కారీ చీరలు బాగా దొరికేవి. వాటిని ఈకామర్స్ సంస్థల్లో అమ్మడం మొదలుపెట్టింది. నాణ్యమైన నేతకారులు నేసిన వాటికే ప్రాధాన్యమిచ్చేది. దీంతో అమ్మకాలు పెరిగాయి. తను సంపాదిస్తూనే నేతకారులకూ ఉపాధి చూపడం పల్లవికీ ఆనందంగా తోచేది. చదువయ్యాక ఎంఎన్‌సిలో మార్కెటింగ్ విభాగంలో చేరినా ఈ అమ్మకాలు కొనసాగించింది.కొన్నాళ్లు చేశాక నలుగురికి సాయపడొచ్చు. తనకీ సంపాదన బాగుంది. ఉద్యోగం మాని వ్యాపారాన్నే కొనసాగిస్తే అన్న ఆలోచన వచ్చిందామెకు. అదే చెబితే అంతా సాకయ్యారు. మంచి జీతం వదులుకోవద్దని సలహానిచ్చారు. తను మాత్రం కొనసాగింది. బనారస్, బాల్‌కోట్, మహారాష్ట్ర, ధర్మవరం మొదలైన ప్రాంతాల్లోనరి నేతకారులతో ఒపనపదం చేసుకొని 2017లో 'కరాగిరీ' ప్రారంభించింది. అయిదుగురు నేతకారులతో ప్రారంభమైన వ్యాపారం కాస్తా 1500 మందికి చేరింది. దేశానికే పరిమితమైన సేవలు విదేశాలకీ విస్తరించాయి. పుణెలో ఆఫ్‌లైన్ స్టోర్‌నీ నిర్వహిస్తున్న ఆమె వ్యాపారం రూ.100కోట్లకు పైమాటే. సినీతారలూ ఈమె కస్టమర్లే గంగూబాయి కాఠియావాడీ సినిమా కోసం ఆలియా భట్ ఈమెను స్వయంగా సంప్రదించి మరీ డిజైన్లు చేయించుకుంది.

**సరదా సంభాషణ.. వ్యాపారమై...**

ఓ సాయంత్రం వేళ.. భర్తతో టీ తాగుతూ కబుర్లు చెబుతోంది పల్లవి. ఆయన ఆరోథపెడిక్ సర్జన్ మాటల్లో 'సర్జరీలో కొందరికీ రాడ్లు వేస్తుంటారు కదా.. అవి తుప్పు పట్టవా? అని అడిగిందట. ఏళ్లపాటు ఉన్నా తుప్పు పట్టడం, పాడవడం అనేది ఉండదన్న ఆయన సమాధానానికి పల్లవి ఆశ్చర్యపోయింది. ఆ తరవాత ఆ సంగతే మర్చిపోయింది. ఓ రోజు వేడుకకి హాజరవుతూ ఫ్యాషన్ జ్యూయెలరీ వేసుకొంది. తిరిగొచ్చాక మెడ దగ్గర అలర్జీ. స్నేహితురాలితో చెబితే తనదీ అదే సమస్య. అప్పుడే ఆ రోజు భర్త చెప్పిన విషయం పల్లవికి గుర్తొచ్చింది. తుప్పు పట్టని, చర్మానికి హాని కలిగించని సర్జికల్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నగలు చేస్తేనో అన్న ఆలోచన వచ్చింది. ఆపై నగల తయారీపై పరిశోధన చేసి, 2022లో పుణెలో 'పల్మోనాస్' ప్రారంభించింది. ఉంగరాలు, నెక్లెస్‌లు, జుంకాలు, నల్లపూసలు.. యువతకు నచ్చే డిజైన్లలో తీసుకొచ్చింది. స్టెయిన్‌లెస్ స్టీల్‌తోపాటు స్టెర్లింగ్ సిల్వర్‌తోనూ నగలు చేసి, వాటికి 18 క్యారట్ల బంగారు పూత పూస్తుంది. దీంతో బంగారు నగల్లానే కనిపిస్తాయవి. వాటిని సొంత వెబ్‌సైట్‌తోపాటు ఈ-కామర్స్ వేదికల్లోనూ అమ్ముతోంది. వ్యాపారం దాదాపు రూ.20 కోట్లు. తన డిజైన్లకు బాలీవుడ్ తారలూ ఫిదా అయ్యారు. నటి శ్రద్ధాకపూర్ కొనడమే కాదు.. రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టి, కోఫౌండర్‌గానూ మారింది. దేశంలో దాదాపు 60 శాతం మంది గిల్టు నగలు కారణంగా చర్మసమస్యలు ఎదుర్కొంటున్నారని ఓ అధ్యయనంలో చదివా. అంటే వాటి వాడకం ఎక్కువగానే ఉంది. కానీ సరైన ఉత్పత్తులే లేవని అర్థమైంది. అందుకే పల్మోనాస్ ప్రారంభించా. నగలైనా, చీరలైనా.. కస్టమర్లకు అవసరం ఉందా? తయారీదారుల కష్టానికి తగిన విలువనిస్తున్నానా అని తప్పక చూస్తా.. అవే నన్ను గెలుపు బాట పట్టించాయి అంటుందీమె. □

# కీళ్ల నొప్పులకు రోజ్‌హిప్‌టీ



అందం, ఆరోగ్యం కోసం.. సంప్రదాయ టీ స్థానంలోకి హెర్బల్ టీలు వచ్చాయి. వాటిల్లోనూ యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే రోజ్‌హిప్ టీ తీసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు.

✦. సాధారణ హెర్బల్ టీలతో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦. రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్లని అదుపుచేసి.. గుండెజబ్బులు రాకుండా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది.

✦. తుంటి, కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతర్గత వాపుల రాకుండా చూస్తుంది. ఈ టీని నిత్యం తాగేవారికి విటమిన్ సి, విటమిన్ ఇలు పుష్కలంగా అందుతాయి. ఈ విటమిన్లు.. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందించి వయసు ఛాయలని వెనక్కి నెడతాయి. □

**చెలి చిట్కా**

చేపలు బురదవాసన, నీచువాసన రాకుండా వాటిని ముక్కలుగా తరగటానికి ముందు ఒక గంటపాటు ఉప్పునీటిలో వేసినతర్వాత శుభ్రమైన నీటితో కడగండి. □

# సంగీతం.. చెవులకే కాదు !



కొన్ని పాటలు శరీరంలో పులకలు తెప్పిస్తాయి. మరికొన్ని చల్లటిగాలేదో చుట్టుముట్టిన భావనని కలిగిస్తాయి. కొన్ని వ్యక్తం చేయలేని శోకాన్నేదో కలిగిస్తే.. మరికొన్ని తెలియని ఆనందాన్ని పుట్టిస్తాయి. ఎందుకు జరుగుతోందిలా? అన్న ప్రశ్నకి సంగీతం మనసులో తెచ్చే స్పందనలే ఇందుకు కారణమని చెబుతూ వచ్చారు ఇంతకాలం. కానీ ఒక్క మనసే కాదు శరీరమూ సంగీతానికి రకరకాలుగా స్పందిస్తోందని తాజాగా తేల్చారు శాస్త్రవేత్తలు. ఇందుకోసం 528 మందితో ఓ అధ్యయనం నిర్వహించారు. వాళ్లకి వినిపించడానికి కొన్ని వాయిద్య సంగీత భాగాల్ని ఎంచుకున్నారు. వాళ్ల ముందు మానవ శరీరభాగాలతో ఉన్న టచ్‌స్క్రీన్ బొమ్మని ఉంచారు. ప్రతిసారీ సంగీతాన్నీ విన్న పది సెకన్ల తర్వాత వాళ్ల శరీరంలో ఏ భాగం స్పందిస్తోందో దాన్ని టచ్‌స్క్రీన్‌లోని బొమ్మని తాకి చెప్పమన్నారు. దాదాపు అందరూ కొన్ని పాటలతో తమ హృదయ స్పందన పెరుగుతోందనీ, మరికొన్నింటితో ఉదరభాగంలో ఏదో కదులుతున్నట్టు భావించామనీ చెప్పారట! దీన్నిబట్టి సంగీతం అన్నది మనసుపైనే కాదు శరీరంమీదా ప్రభవాన్ని చూపుతోందని తేల్చారు శాస్త్రవేత్తలు. ముఖ్యంగా పాట మొదలైనప్పటి నుంచీ చివరిదాకా సాఫీగా సాగే మెలడీ ఉదర(గట్) భాగాల్లో అవ్యక్తానుభూతికి కారణమైతే.. అక్కడక్కడా మలుపులున్న సంగీతం హృదయ స్పందనల్నీ పెంచుతోందని విశ్లేంచారు. □

# కొవ్వును కరిగించాలా?

**శొంఠిపొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోనాలు కూడా ఉన్నాయండోయ్!**



❖ రోజూ కాసింత శింఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠిపొడి వేసిన అన్నం తింటే నొప్పి కూడా తగ్గుతుంది.

❖. కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.

❖ కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడే వారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.

❖. శరీరం లోపలి వాపులకి, కీళ్ల దగ్గర పట్టే సిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది. □

అందా నికీ, ఎంటర్‌టైన్ మెంట్‌కీ హద్దులుండ వుకదూ! అలా మనం అనుసరించే వారిలో కొరియన్లూ ఒకరు. ఆ చిత్రాలకే కాదు.. వారి చర్మతత్వానికీ మన అమ్మాయిలు ఫిదా అవుతుంటారు. అంతటి నున్నటి, మెరిసే **చర్మం కావాలా..** వారి స్కిన్ కేర్ రొటీన్‌ను మీరూ అనుసరించేయండి.

# మెరిసే అందం కోసం..



డబుల్ క్లెన్సింగ్... మేకప్‌తో సంబంధం లేకుండా డబుల్ క్లెన్సింగ్‌కి ప్రాధాన్యమివ్వాలి. ముందు మిసెల్లర్ వాటర్ లేదా ఆయిల్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. **లేదంటారా..** కొబ్బరి, ఆలివ్, బాదం నూనెల్లో నచ్చినదాన్ని తీసుకొని ముఖానికి పట్టించండి. మృదువుగా వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. చర్మరంధ్రాల్లోని మురికి బయటికి రావడమే కాదు. మర్దనా జరిగి రక్తప్రసరణా మెరుగవుతుంది. తర్వాత నచ్చిన లిక్విడ్ సోప్‌తో ముఖానినన శుభ్రం చేస్తే సరి.

టోనింగ్ తప్పని సరి.. ముఖం కడిగేటప్పుడు చర్మ రంధ్రాలు తెరుచు కుంటాయి. వాటిని తిరిగి మూయడంలో దీనిదే ప్రధాన పాత్ర. చర్మానికి తాజాదనంతో పాటు తేమనీ అందిస్తుంది. మీ అవసరాలకు తగ్గట్టు విటమిన్ సి, నిమాసినమైడ్, గ్రీన్ టీ.. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. గ్లాసీ లుక్ కావాలి అనుకుంటే సెరమైడ్స్ ఉన్నవి ఎంచుకోండి. 30 దాటితే కొల్లాజెన్‌ను పెంచేవి వాడితే మంచిది. □

# పిల్లలు సెలవుల్లో సరదాగా..



ముందు ఖాళీ బాటిళ్లను తీసుకోవాలి. క్రాఫ్ట్ స్టోర్‌లో దొరికే కలర్ ఇసుకను తీసుకొచ్చి వాటిల్లో వేయాలి. ఆ తర్వాత ఓ కర్రకు చెక్క లేదా గట్టిగా ఉండే ప్లాస్టిక్ రింగునొకదానినన కట్టి వేలాడదీయాలి. మరో పెద్ద రింగు మధ్యలో బాటిల్‌ను అడ్డంగా ఉంచండి. ఇప్పుడు ఆ కర్ర సాయంతో ముందుగా ఎవరైతే బాటిల్‌ను నిలువుగా నిలబెడతారో వాళ్లు గెలిచినట్టు! ఈ ఆట పిల్లల్లో ఏకాగ్రత, మెంటల్ బ్యాలెన్స్‌ను పెంచుతుంది.

# నలుగురిలో ప్రత్యేకంగా..

ఆరునెలల్లో మనమేంటో తెలిసిపోతుంది. వ్యక్తిగత లేదా వృత్తి జీవితాల్లో నలుగురిలో ప్రత్యేకంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉంటుందా! ఈ గుర్తింపు రావాలంటే ఈ సూత్రాలు పాటించాల్సిందే..

**ఆహార్యంతో:..** పుట్టుకతో వచ్చిన ఛాయ, రూపం.. వంటి వాటిని మార్చలేం. కానీ ఉన్నదాంట్లోనే ఉత్తమంగా కనిపించే అవకాశం మన చేతుల్లోనే ఉంది. అలాగని ఖరీదైన బ్రాండెడ్ దుస్తులు, వస్తువులు వేసుకోవాలనే కాదు. మనం ఏది ధరించినా అందులో మన వ్యక్తిత్వం ప్రస్ఫుటించాలి. హుందాతనాన్ని మరింత పెంచేలా ఉండాలి. ఎవరు ఎంత చెప్పినా సరే.. ఒక మనిషిని చూడగానే ఎదుటివారు మొదట గమనించేది మన **ఆహార్యాన్నే..** కాబట్టి దానిమీద శ్రద్ధపెట్టడం చాలా ముఖ్యం. నువ్వు నీలా ఉంటేనే.. కొందరు నలుగురు




మెప్పు పొందాలని.. లేని అలవాట్లు, పద్ధతులను అనుసరిస్తుంటారను. ఈ ధోరణి సరికాదు. ఎందుకంటే మనం ఎంత దాచిపెట్టినా మన వ్యక్తిత్వం ఎదుటి వారికి 6 నెలల్లోపే తెలిసి పోతుందట. దాన్ని ఎక్కు రోజులు ఎవరి దగ్గరా దాచలేమనేది అందరికీ తెలిసిన సత్యమే. ముందు మనం మనలా, నిజాయి తీగా ఉండాలి. మన నమ్మకాలను, విలువలను, వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ఉండాలి. అప్పుడే మనకు స్నేహితులు, బంధువులు ఎవరి వద్దయినా గౌరవం ఉంటుంది.

**వినటం నేర్చుకుంటే..** ఒక్కోసారి మన ఎదుటివారు చెప్పే విషయాలను శ్రద్ధపెట్టి వినం. అలాంటప్పుడు మనం తిరిగి సమాధానం చెప్పాల్సివస్తే ఏం చెప్పాం? అందుకే ఇతరులు చెప్పే విషయాల్ని శ్రద్ధగా విని, ఆలోచించి స్పందిస్తే వారిని మనం గౌరవించినట్లే. అప్పుడు వాళ్లూ మనల్ని తిరిగి గౌరవిస్తారు. అదే విధంగా మనం రకరకాల వ్యక్తులతో కలిసి పనిచేస్తుంటాం. ఒక్కొక్కరి ఆలోచన, అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. తొందరపడి వాళ్లపైన మీరు ఇది అనే ముద్ర వేయకుండా చెప్పింది వినాలి. అది మన అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచటమే కాకుండా, వారితో మన అనుబంధాన్నీ బలపరుస్తుంది. దాంతో పాటు గౌరవాన్నీ ఇస్తుంది. □

ఆధ్యాత్మికం

# జ్ఞానప్రదాత

దత్తాత్రేయుని రూపంఅపురూపమైంది. అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగుశునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడుగంటిపోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్రయించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శంచుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లిదండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయస్వామి అవతార లీల. □



# మహిళలకు శక్తినిచ్చే బాదం !

**ఇంటి బాధ్యతలన్నీ నెత్తి వేసుకుని అందరి గురించీ ఆలోచించే మహిళల్లో ఎక్కువమంది పోషకాహార లోపంతో** బాధపడుతు న్నారని చెబుతున్నారు పలు అధ్యయనాలు. అందుకే, రోజూ గుప్పెడు బాదం గింజల్ని తినమని సూచిస్తున్నారు. మరి దీని ప్రయోజనా లేంటో తెలుసుకుందామా !

ే.బాదం గింజల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, రైబోఫ్లేవిన్, జింక్ వంటి 15 రకాల పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యం ఉంచేందుకు దోహదపడతాయి. పోషకాల లేమిని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు యాంటీ ఏజింగ్ గుణాలూ బాదంలో ఎక్కువ. వీటిని తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.

ే. ఇందులో ఎక్కువ దొరికే ప్రొటీన్ శక్తి నివ్వడంతో పాటు కండరాల సాంద్రతను పెంచుతుంది. అలానే ఇందులోని విటమిన్ బి2, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్‌లు నరాల పనితీరుని పెంపొందిస్తాయి. అంతేకాకుండా బాదం తినడం వల్ల త్వరగా కడుపునిండినచ భావన కలిగి అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ే బాదం తినడం వల్ల రక్తంలో చక్కెరలు సమన్వయం అవుతాయి. ఇన్సులిన్ ఉత్పత్తి బాగుంటుంది. అలానే, ఇందులో అధిక మోతాదులో లభించే కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరంలో ఎర్రరక్త కణాల శాతాన్ని పెంచి రక్తహీనతను నివారించడంలో ఐరన్ పాత్ర ఎక్కువే. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఇది బాదం గింజల్లో పుష్కలంగా లభిస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తుంది. మెటబాలిజాన్నీ, వ్యాధినిరోధక శక్తినీ పెంచుతుంది. □

ఆట



టి 20 వరల్డ్ కప్‌కు

## కౌంట్‌డౌన్

### జూన్ 2 నుండి ప్రారంభం

### 20 జట్లు 55 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** ప్రపంచంలోని అత్యంత ఖరీదైన టోర్నీలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు ఉర్రూతలూగించిన ఐపీఎల్ చరిత్రలో లేని రికార్డులను నమోదు చేసింది. ఇక మరోసారి ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో మూడు రోజుల్లో జూన్ 2 నుండి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ప్రారంభమవుతోంది. వీటికి అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్య దేశాలుగా ఉన్నాయి. ఈ ఈవెంట్‌లో 20 జట్లు, 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. రోజుకు రెండు చొప్పున ఉదయం 5 గంటలు, 6 గంటలకు, రాత్రి 8 గంటలు, 10.30 గంటలు ఇలా భిన్న సమయాల్లో మ్యాచ్‌లు జంగనున్నాయి. టీమిండియా మ్యాచ్‌లు మాత్రం రాత్రి 8 గంటలకు స్టాట్ అవుతాయి. ఈ టోర్నీలో ఆడే 20 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. ఈ గ్రూపులోని ప్రతీ జట్టు ఇంకో జట్టుతో ఆడాల్సిందే. అలా ఆడి టాప్ 2లో నిలిచిన 4 గ్రూపుల్లోని జట్లన్నీ కలిపి సూపర్ 8గా మారతాయి. మళ్లీ వాటిని 2 గ్రూపులుగా విడగొట్టి మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అక్కడ కూడా టాప్2 సాధించిన ఇరు జట్లలోని 4 టీంలు కిపి సెమీ ఫైనల్స్‌లో పాల్గొంటాయి. ఇక గ్రూప్ ఏలోభారత్, ఐర్లాండ్, కెనడా, పాకిస్థాన్, అమెరికా, గ్రూబ్ బీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్,నమీబియా, ఒమన్, స్కాట్లాండ్, గ్రూప్ సీలోఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్, పవువా న్యూ గినియా, ఉగాండా, వెస్టిండీస్, గ్రూప్ డీలో బంగ్లాదేశ్, నేపాల్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, శ్రీలంక ఉన్నాయి. తొలిసారి ప్రపంచ కప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికా గడ్డపై 16 మ్యాచ్‌లు నిర్వహిస్తారు.గ్రూప్ఏ మ్యాచ్‌లన్నింటినీ అమెరికాలో జరగనుండగా, నాకౌట్ మ్యాచ్‌లు మొత్తం వెస్టిండీస్‌లో జరగుతున్నాయి.

## ఐపిఎల్, డబ్ల్యూపిఎల్

# టైటిల్ టార్గెట్ 113



### రెంటిలోనూ 2 వికెట్ల తేడాయే

### భారత్ కెప్టెన్సీలోని జట్లే విజేతలు

### ఫైనల్ మ్యాచ్‌ల్లో ఇంట్రస్టింగ్ సీన్స్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నేతృత్వంలోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ లీగ్స్‌లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకుంది. అటువంటి ఈ ఐపీఎల్ లీగ్-2024తో 17 సీజన్లను దిగ్విజయంగా కొనసాగించింది. ఇదే సమయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మరో ప్రతిష్టాత్మక మైన మహిళా ఇండియన్ ప్రీమియర్ లీగ్స్ (డబ్ల్యూఐపీఎల్)ను కూడా స్టార్ట్ చేసింది. ఈ మహిళా ప్రీమియర్ లీగ్ టోర్నీని 2023 నుండే బిసిసిఐ ప్రారంభించింది. ఈ డబ్ల్యూఐపీఎల్ లీగ్-2024, సీజను 2 ఇటీవలే విజయవంతంగా ముగిశాయి. అయితే ఈ ఏడాది జరిగిన ఈ రెండు ఐపీఎల్, డబ్ల్యూఐపీఎల్ టోర్నీ ఫైనల్స్‌లో వివిధ ప్రధాన అంశాల్లో ఒకేటే నమోదు కావడంతో ఇదెలా సాధ్యమనేది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఐపీఎల్-2024, డబ్ల్యూఐపీఎల్-2024 టోర్నీల్లో భారతీయులే కెప్టెన్సీగా వ్యవహరించిన జట్లే విజేతలుగా నిలవడం విశేషం. బిసిసిఐ ఐపీఎల్-2024 టోర్నీ మొత్తం అద్భుత ప్రదర్శనతో ఆద్యాంతం ఉర్రూతలూగించిన కోల్‌కతా నైట్ రైడర్స్ టైటిల్ సాధించిన విజేతగా నిలిచింది. అదే బిసిసిఐ మహిళా ఐపీఎల్-2024 టోర్నీలో ఈ సీజన్ చాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఉమెన్స్ జట్టు నిలిచింది. ఈ మహిళా ఐపీఎల్ టోర్నీ ఫైనల్స్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు కొనసాగింది. ఢిల్లీ జట్టుకు ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్ కెప్టెన్సీగా, బెంగుళూరు టీమ్‌కు భారత్ స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన నాయకత్వం వహించింది. అలాగే ఐపీఎల్ ఫైనల్స్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ పాట్ కమిన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌ను భారత్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ నడిపించాడు. ఇక డబ్ల్యూఐపీఎల్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్, ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు మొదట బ్యాటింగ్ చేశాయి. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ జట్టు 18.3 ఓవర్లలో ఆల్ ఔట్‌తో 113 పరుగులుతోను, హైదరాబాద్ జట్టు కూడా 113 పరుగులతో ఒకే విధంగా లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్లు ముందుంచడం గమనార్హం. అలాగే డబ్ల్యూఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్ నిర్దేశించిన లక్ష్యాన్ని రాయల్స్ ఛాలెంజర్స్ బెంగుళూరు కేవలం 2 వికెట్లు కోల్పోయి 113 పరుగుల లక్ష్యాన్ని ఛేదించగా, సరిగ్గా ఇదే తరహాలో ఇప్పుడు ఐపీఎల్‌లోనూ కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా 2 వికెట్లు కోల్పోయి ప్రత్యర్థి సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 113 లక్ష్యాన్ని ఛేదించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇక ఈ 2024 ఉమెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆస్ట్రేలియా ప్లేయర్ సోఫీ ఫెలినెక్స్ దక్కించుకోగా, మెన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌లోనూ ఆస్ట్రేలియా ఆటగాడు మిచె స్టార్క్ ఈ అవార్డును అందుకోవడం ఇవన్నీ అంశాలూ రెండు లీగ్‌ల్లోనూ ఒకే విధంగా ఉంటం యాధ్రాచ్ఛికంగా జరిగిందా లేక కావాలని చేశారనే చర్చ సాగుతోంది.

## టి 20 వరల్డ్ కప్ నుండి విండీస్ స్టార్ ప్లేయర్ ఔట్



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్17వ సీజను ముగిసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ముచ్చటగా మూడోసారి ఛాంపియన్‌గా నిలిచింది. దీంతో క్రికెట్ అభిమానుల అందరి దృష్టి మరో మూడు రోజుల్లో ప్రారంభం కాబోయే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్‌పైనే ఉంది. జూన్ 2 నుండి ఈ మెగా క్రికెట్ టోర్నీ మొదలు కానున్నాయి. ఇందులో మొత్తం 20 జట్లు ప్రపంచ కప్ కోసం పోటీ పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వరల్డ్ కప్ టోర్నీ ఆతిథ్య వెస్టిండీస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. టీ 20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందే భారీ షాక్ తగలడం విండీస్ జట్టును డిఫెన్సులో పడేసింది. విండీస్‌కు చెందిన వెటరన్ ఆల్ రౌండర్ జాసన్ హోల్డర్ గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. జాసన్ హోల్డర స్థానంలో ఒబెడ్ మకోయ్‌ను జట్టులోకి తీసుకుంది. కాగా ప్రపంచ కప్‌లో వెస్టిండీస్ గ్రూప్ సి లో ఉంది. దీంతో పాటు, న్యూజిలాండ్, ఆఫ్గనిస్థాన్, పపువా న్యూ గినియా, ఉగాండా జట్లు కూడా ఈ గ్రూప్‌లోనే ఉన్నాయి. జూన్ 2న పపువా న్యూ గినియాతో విండీస్ తన తొలి మ్యాచ్ ఆడనుంది.



## దక్షిణాఫ్రికాను ఊడ్చేసిన వెస్టిండీస్

### జన్సన్ ఛార్లెస్ ఊచకోత

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టీ 20 సిరీస్‌ను వెస్టిండీస్ క్వీన్ స్వీప్ చేసింది. వెస్టిండీస్‌లో జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో ఆతిధ్య జట్టు 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేయగా, వెస్టిండీస్ జట్టు 13.5 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ జాన్సన్ ఛార్లెస్ 26 బంతు 69 పరుగులు, 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడి విండీస్‌ను విజయ తీరాల వైపు నడిపించాడు. కెప్టెన్ బ్రాండన్ కింగ్ 28 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సులు, కైల్ మేయర్స్ 23 బంతుల్లో 36 పరుగులతో నాటౌట్‌గా 4 సిక్సర్లు చేసి ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా ప్లేయర్లలో కోయెట్జీ, పీటర్‌కు తలో వికెట్ దక్కింది. దీనికి ముందు ఓబెద్ మెక్‌కాయ్ (4-0-39-63), షమార్ జోసఫ్ (4-0-26-2) ధాటికి దక్షిణాఫ్రికా బ్యాటింగ్ లైనప్ అల్లాడిపోయింది. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ డస్సెన్ 51 పరుగులు, వియాన్ ముల్డర్ 36 పరుగులతో మాత్రమే రాణించారు. ఈ సిరీస్‌లో తొలి రెండు టీ 20 మ్యాచ్‌లను వెస్టిండీసే గెలిచింది. తొలి మ్యాచ్‌లో 28 పరుగుల తేడాతోను, రెండో టీ 20లో 16 పరుగులతో వెస్టిండీ జయకేతనం ఎగురవేసింది. చరిత్రలో విండీస్ టీ 20 సిరీస్‌లో దక్షిణాఫ్రికాను క్లీన్ స్వీప్ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## నేటి నుండి సింగపూర్ బ్యాడ్మింటన్ సూపర్ టోర్నీలో సింధు



**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సూపర్ టోర్నీ టైటిల్ కోసం రెండేళ్లుగా ఎదురు చూస్తున్న డబుల్ ఒలింపియన్ పివీ సింధు తనకు అచ్చొచ్చిన సింగపూర్ ఓపెన్‌లో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు సి:ఉకు ఈ టోర్నీ చాలా కీలకం. కొలి రౌండ్‌లో భాగంగా బుధవారం ఆమె డానిష్ షట్లర్ లినెతో పోటీ పడనుంది. మహిళల విభాగంలో సింధుతో పాటు, ఆకర్షి కశ్యప్, డబుల్స్‌లో అశ్విని-తనీషా బరిలో ఉన్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో లక్ష్యసేన్, ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్ సత్తా చాటాలని భావిస్తున్నారు. పురుషుల డబుల్స్‌లో స్టార్ షట్లర్లు సాత్విక్-చిరాగ్ స్వల్ప విరామం తర్వాత మళ్లీ కోర్టులోకి అడుగుపెట్టనున్నారు. ఇటీవలే థాయ్‌లాండ్ ఓపెన్ గెలిచి తిరిగి ప్రపంచ నంబర్ వన్ స్థానం దక్కించుకున్న భారత ద్వయం ఇక్కడా మెరిసేందుకు సిద్ధమయ్యారు. విశ్వ క్రీడలకు సన్నద్ధమవుతున్న భారత్ షట్లర్లకు సింగపూర్ ఓపెన్ మంచి సన్నాహకంగా మారనుంది.

## పాన్, ఆధార్ అనుసంధానం..31 లాస్ట్‌డేట్

**న్యూఢిల్లీ, మే 28:** పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపుపన్ను చట్టం-1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. చేయని వారి పాన్ ఇప్పటికే నిరుపయోగంగా మారి ఉంటుంది. అలాంటి వారు రూ.1000 అపరాధ రుసుముతో అనుసంధానం పూర్తి చేసుకోవచ్చు. దీన్ని 2024 మే 31లోపు పూర్తి చేయాలని తాజాగా ఆదాయ పన్ను విభాగం పన్ను చెల్లింపు దారులను అప్రమత్తం చేసింది. లేనిపక్షంలో 2024 మార్చి 31కి ముందు చేసిన లావాదేవీలపై అధిక రేటు వద్ద పన్ను కోత/పన్ను చెల్లింపులు ఉంటాయని స్పష్టంచేసింది. టిడిఎస్, టిసిఎస్ చెల్లింపులు ఎగవేసినట్లుగా కొంతమంది పన్ను చెల్లింపుదారులు నోటీసులు అందుకున్నారని గుర్తుచేసింది. దీనికి పాన్ నిరుపయోగంగా మారడమే కారణమని తెలిపింది. అధిక రేటు వద్ద పన్ను కోత, చెల్లింపు చేయకపోవడం వల్ల నోటీసులు అందాయని స్పష్టం చేసింది. అలాంటి వారందరికీ మే 31 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఆ లోపు పాన్ యాక్టివేట్ అయినవారిపై ఎలాంటి అదనపు భారం ఉండదని వెల్లడించింది. ఆధారంతో పాన్ అనుసంధానం చేసుకోవాలని సిబిడిటి ఎప్పటి నుంచో చెబుతోంది. దీంతో చాలా మంది ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కొందరికి తాము అనుసంధానం చేసిందీ లేనిదీ గుర్తు లేదు. ఒకవేళ ఆ సందేహం ఉంటే ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి తనిఖీ చేసుకోవచ్చు. ఇన్‌కమ్ టాక్స్ వెబ్‌సైట్‌లో 'లింక్ ఆధార్ స్టేటస్'పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. ఇది వరకు అనుసంధానం చేసి ఉంటే లింక్ అయినట్లు సందేశం కనిపిస్తుంది. లేకుంటే ఫైన్ చెల్లించి ఆధార్-పాన్ అనుసంధానం పూర్తిచేయాలి. ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి ఎంటర్ కావాలి. అందులో 'ఈ-పే టాక్స్'పై క్లిక్ చేయాలి. అక్కడ పాన్ నంబర్‌ను రెండు సార్లు ధ్రువీకరించుకోవాలి. దిగువన ఫోన్‌నంబర్ ఎంటర్‌చేయాలి.




తర్వాతి పేజీలో మీ ఫోన్‌కు వచ్చే ఒటిపిని ఎంటర్ చేయాలి. వెరిఫికేషన్ పూర్తయ్యాక మీకు వేర్వేరు పేమెంట్ ఆప్షన్స్ కనిపిస్తాయి. అందులో ఒకటి ఎంచుకోవాలి. తర్వాతి ప్రక్రియలో అసెస్‌మెంట్ ఇయర్‌ను ఎంచుకోవాలి. తర్వాత అదర్ రిసిప్ట్స్ ఎంచుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక పేమెంట్ గేట్‌వేకు వెళుతుంది. అక్కడ చెల్లింపు పూర్తిచేయాలి. పేమెంట్ పూర్తయ్యాక సంబంధిత వివరాలను డౌన్‌లోడ్ చేసుకుని పెట్టుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తి చేశాక 4-5 రోజుల సమయం పడుతుంది.

## రూ.1,323 కోట్లు కోరుతున్న కళానిధిమారన్

**ముంబై, మే 28:** స్పైస్‌జెట్ సంస్థ నుంచి రూ.1,323 కోట్లు పరిహారం కోరనున్నట్లు ఆ సంస్థ మాజీ ప్రమోటర్ కళానిధి మారన్ తెలిపారు. ఇటీవల మారన్ నుంచి రూ.450 కోట్లు పరిహారం కోరతామని స్పైస్‌జెట్ వెల్లడించిన నేపథ్యంలో మారన్, ఆయన కంపెనీ కెఎఎల్ ఎయిర్‌వేస్ ఈ మేరకు ప్రకటన వెల్లడించారు. స్పైస్‌జెట్‌కు గతంలో ప్రమోటర్‌గా వ్యవహరించిన కళానిధి మారన్ సంస్థలో తన 58.46 శాతం వాటాను ప్రస్తుత ప్రమోటర్ అజయ్‌సింగ్‌కు బదిలీ చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా తనకు రావాల్సిన వారంట్స్, షేర్లు జారీ చేయలేదని మారన్ ఆరోపించారు. ఈ వ్యవహారం కోర్టుకెళ్లింది. దీనిపై మధ్యవర్తిత్వ కోర్టు, ఢిల్లీ సింగిల్ బెంచ్ తీర్పులను అనుసరించిన స్పైస్‌జెట్, మారన్, ఆయనకు చెందిన కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు రూ.580 కోట్లు అసలు, రూ.150 కోట్లు వడ్డీ చొప్పున రూ.730 కోట్లు చెల్లించింది. స్పైస్‌జెట్, కంపెనీ ప్రస్తుత ప్రమోటరు అజయ్‌సింగ్ మారన్‌కు రూ.580 కోట్లను వడ్డీతో పాటు చెల్లించాలని గతంలో జారీ చేసిన ఆదేశాలను సమర్థించిన ఏకసభ్య ధర్మాసనం ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ మే 17న ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం పక్కనపెట్టింది. దాంతో కళానిధి మారన్, ఆయన సంస్థ కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెల్లించిన రూ.730 కోట్ల మొత్తం నుంచి రూ.450 కోట్లు రీఫండ్ ఇవ్వాలని కోరనున్నట్లు స్పైస్‌జెట్ తెలిపింది. దాంతో మారన్ ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేయనున్నట్లు తెలిపారు. ఎఫ్‌టిఐ కన్సల్టింగ్ ఎల్ఎల్‌పి నిర్ణయించిన రూ.1323కోట్ల నష్టాన్ని సైతం స్పైస్‌జెట్ నుంచి కోరనున్నట్లు ఒ ప్రకటనలో తెలిపారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా తమకుఅనుకూలంగా ఉన్నాయని తెలిపారు.



## హెల్త్ ఇన్సూరెన్స్‌లోకి ఎల్ఐసి..

**న్యూఢిల్లీ, మే 28:** జీవిత బీమాలో అగ్రగామి సంస్థగావెలుగొందుతున్న ఎల్ఐసి, ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. ఇందులో భాగంగా కొనుగోళ్లపై దృష్టిసారించింది. ఎల్ఐసి నాలుగవ త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా కంపెనీ చైర్మన్ సిద్ధార్థ్ మొహంతీ ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని పంచుకున్నారు. పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదించిన కాంపోజిట్ లైసెన్స్‌ను అనుసరించి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వంలో కాంపోజిట్ లైసెన్స్ లభించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ రంగం పట్ల ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు. అయితే సాధారణ బీమాలో తమకు పెద్దగా అనుభవం లేదని, అందుకే ఇన్ ఆర్గానిక్‌గా ఎదగాలని భావిస్తున్నామన్నారు. ఇందుకోసం ఈ రంగంలో ఉన్న కంపెనీలను కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జీవిత బీమా కంపెనీలకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందించడానికి వీల్లేదు. అయితే ఈ యేడాది ఫిబ్రవరిలో పార్లమెంటరీ కమిటీ కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. ఇన్సూరెన్స్ ప్రొవైడర్లకు కాంపోజిట్ లైసెన్స్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దీనివల్ల ఆయా సంస్థలకు ఖర్చులు తగ్గడంతో పాటు ఆయా సంస్థలపై నియంత్రణపరమైన భారాలు తగ్గుతాయని సూచించింది. ఇందుకోసం బీమా చట్టానికి సవరణలు చేయాల్సి ఉంటుంది. అదే జరిగితే బీమా రంగంలోకి ఎల్ఐసి ఎంట్రీ సుగమం అవుతుంది. ఒకవేళ ఎల్ఐసి ఈ సెక్టార్‌లోకి ప్రవేశిస్తే బీమా కవరేజీ విస్తృతి పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

## ఐనాక్స్ విండ్ లోయర్ సర్క్యూట్ ..

**ముంబై, మే 28:** ఐనాక్స్ విండ్ లిమిటెడ్ షేర్లు మంగళవారం భారీగా తగ్గాయి. లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. గత రెండు రోజులు పెరిగిన స్టాక్ మంగళవారం పడిపోయింది. కంపెనీలోని 6.03 కోట్ల షేర్లు లేదా 6శాతం వాటా రెండు ట్రేడ్‌లలో సగటు ధర రూ.150 చొప్పున చేతులు మారాయి. దీంతోనే స్టాక్ పై ప్రెషర్ కనిపించింది. ఐనాక్స్ విండ్ ప్రమోటర్ ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా కంపెనీలో 5శాతం వరకు వాటాను అమ్మాలని భావిస్తున్నారు. బిఎస్ఇ డేటా ప్రకారం, ప్రమోటర్ మార్చి 2024 నాటికి హెవీ ఎలక్ట్రికల్ పరికరాల కంపెనీలో 38.43 శాతం వాటాను కలిగి ఉన్నారు. మార్చి 2024 నాటికి అన్ని వాటాదారుల వద్ద ఉన్న కంపెనీ మొత్తం షేర్ల సంఖ్య 32.59 కోట్లు. కానీ కంపెనీ మే 24, 2024న 3:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీ చేసింది. దీంతో మొత్తం షేర్ల సంఖ్య 97.78 కోట్లకు చేరుకుంది. ఐనాక్స్ విండ్ షేర్లు 9.99శాతం పడిపోయి ఎన్ఎస్ఇలో ఒక్కొక్కటి రూ.147.75 దిగువ సర్క్యూట్‌కు చేరాయి. గత 12 నెలల్లో ఈ స్టాక్ 340శాతం పెరగ్గా, జనవరి నుంచి 18శాతం పెరిగింది. కంపెనీని ట్రాక్ చేస్తున్న నలుగురు విశ్లేషకులు స్టాక్‌కు కొనుగోలు రేటింగ్‌ను ఇచ్చారు.




## వాణిజ్యం

## అదానీ కంపెనీల్లో పెరిగిన ఎల్ఐసి పెట్టుబడులు..

**ముంబై, మే 28:** బీమా దిగ్గజం ఎల్ఐసి 2023-24 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ కంపెనీలలో తన పెట్టుబడుల విలువలో 59శాతం పెరుగుదలను చూసింది. స్టాక్ ఎక్ఛేంజ్ డేటా ప్రకారం ఏడు అదానీ గ్రూప్ కంపెనీలలో ఎల్ఐసి పెట్టుబడి విలువ మార్చి 31, 2023 నాటికి రూ.38,471 కోట్లనుంచి మార్చి 31, 2024 నాటికి రూ.61,210 కోట్లకు పెరిగింది. గత సంవత్సరం హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ స్టాక్‌లు భారీగా పడిపోయాయి. అయినప్పటికీ అదానీ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టాలనే బీమా దిగ్గజం నిర్ణయంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, ఎల్ఐసి వ్యూహాత్మకంగా గ్రూప్‌లోని రెండు ఫ్లాగ్‌షిప్ కంపెనీలైన అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లకు ఎక్స్‌పోజర్‌ను తగ్గించుకుంది. ఆ పేర్లు ఒకటి 83శాతం మరొకటి 68.4శాతం పెరిగాయి. పెట్టుబడులు తగ్గించినప్పటికీ, ఎల్ఐసి పెట్టుబడులు 2024లో 59శాతం పెరిగాయి. దేశీయ ఇన్వెస్టర్ ఒత్తిడిని ఎదుర్కొన్న సమయంలో విదేశీ ఇన్వెస్టర్లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోకుండా సమయాన్ని వృథా చేయలేదు. ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అబుదాబికి చెందిన ఐహెచ్‌సి, ఫ్రెంచ్ దిగ్గజం టోటల్ ఎనర్జీస్ యుఎస్ ఆధారిత జిక్యూజి ఇన్వెస్ట్‌మెంట్ వంటి భారీ సంస్థలు అదానీ స్టాక్‌లలోకి దాదాపు రూ.45వేల కోట్లు కుమ్మరించాయి. అదానీ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్‌లో ఎల్ఐసి పెట్టుబడి విలువ మార్చి31, 2023 నాటికి రూ.8,495.31 కోట్ల నుంచి యేడాది తర్వాత రూ.14,305.53 కోట్లకు చేరుకుంది. మార్చి 31, 2024 నాటికి అదానీ పోర్ట్స్, సెజ్‌లలో రూ.12,450.09కోట్లనుంచి రూ.22,776.89 కోట్లకు పెరిగింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్ఐసి పెట్టుబడి ఒక సంవత్సరంలో రెట్టింపు కంటే ఎక్కువగా రూ.3.937.62 కోట్లకు పెరిగింది. బీమా సంస్థ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్, అంబుజాసిమెంట్స్, ఎసిసిలలో పెట్టుబడులు పెట్టింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 220పాయింట్లు క్షీణించి 75,170పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44 పాయింట్లు నష్టపోయి 22,888 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, విప్రో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్‌యూనిలీవర్, బజాజ్ ఫిన్ సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్అండ్‌టి, టైటాన్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బిఐఎన్, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీలో ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐ లైఫ్, దివీస్ ల్యాబ్స్, గ్రాసియం, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్, ఎల్అండ్‌టి లాభాల్లో ముగిసాయి. ఎఫ్ఎంసిజి, హెల్త్ కేర్‌రంగాలు లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం చొప్పున క్షీణించాయి. క్రితం ముగింపుతోపోలిస్తే మంగళవారం డాలరుతోమారకంలో రూపాయి విలువ స్వల్పంగా పెరిగింది. స్టేనరీ కంపెనీ జనవరి-మార్చి త్రైమాసికం పనితీరును ఉల్లాసంగా నివేదించిన తర్వాత మే 28న డిఒఎం ఎస్ ఇండస్ట్రీస్ షేర్లు 10శాతానికిపైగా పెరిగాయి. మే 28న ఒక్కో షేరుకు రూ.2,035 వద్ద ఆల్-టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.